# అభిజ్ఞ

నవల

\- భార్గవ చందు




శ్రీ కౌముది

మీ మునివేళ్ళలో సాహితీ వెన్నెల

www.koumudi.net

ప్రచురణ సంఖ్య: 238

కౌముది మాసపత్రికలో

జనవరి 2020 సంచిక నుంచి ఏప్రిల్ 2021 సంచిక వరకూ వచ్చిన

సీరియల్ నవల

చేతిలో ఉన్న పుస్తకం పేజీ తిరగేస్తుండగా ఫోన్ రింగ్ అయ్యింది.

"హలో ఎవరు" అన్నాడు త్రిలోక్ లిఫ్ట్ చేసి...

"నా పేరు మను" ఓ అమ్మాయి గొంతు వినిపించింది.

"చెప్పండి" అన్నాడు త్రిలోక్.

"కాఫీ తాగడం పూర్తయ్యిందా?" అంది మను.

త్రిలోక్ పైకి లేచి చుట్టూ చూసి...

"ఏంటి నన్ను చూస్తూ మాట్లాడుతున్నారా?" అన్నాడు.

"లేదు... కృతి చెప్పింది, ఇది మీ కాఫీ టైమ్ అంట కదా" అంటూ అటువైపు నుంచి మను అంది.

"ఎవరు నువ్వు? నీకు నా కూతురు ఎలా తెలుసు?"

"ఎలా తెలుసో తర్వాత చెప్తాను గాని, ఒక పని చెప్తా చేయండి"

"అసలేంటా పని? అయినా నేను ఎందుకు చేయాలి?"

"చేయకపోతే కృతి ఆకృతి మారుతుంది గనుక..."

"ఏంటి బెదిరిస్తున్నావా?" అన్నాడు త్రిలోక్.

"ఒక్క నిమిషం మిస్టర్ త్రిలోక్, కృతికి ఫోన్ ఇస్తాను" అంటూ మను కృతిని పిలిచింది.

"కృతి ఇటు రా" అన్న మాటలు మను నోట ఫోన్ లో పెద్దగా, "చెప్పండి మిస్" అంటూ కృతి మాటలు చిన్నగా వినిపించాయి.

డాడీతో మాట్లాడు అంటూ మను ఫోన్ ని కృతి చెవి దగ్గర పెట్టింది.

"హలో నాన్న" అంది కృతి.

"అమ్మూ ఏమైంది? ఎవరు నీ పక్కన?" అడిగాడు త్రిలోక్.

"ఏమీ కాలేదు నాన్న, నేను మా మిస్ ఐస్ క్రీమ్ తింటున్నాం..."

"ఏంటి... తను మీ టీచర్ నా?" అన్నాడు త్రిలోక్.

"అవును త్రిలోక్ నేను తన టీచర్ నే" అప్పటికే ఫోన్ తీసుకున్న మను స్పందించింది.

"ఇప్పటికైనా నా మాట వింటావా? లేక ఐస్ క్రీమ్లో ఏదైనా కలిపి...!?"

"ఏయ్ తననేమీ చేయకు, నీకేం కావాలి చెప్పు?"

"నాకేం కావాలో తర్వాత తెలుసుకుందువు గాని... ముందు ఒక పని చెయ్"

"ఏంటది?"

"ఇప్పుడు కృతికి ఫోన్ ఇస్తా... కొద్ది రోజులు నువ్వు వేరే పని మీద ఊరికి వెళ్తున్నావని, కృతిని నా దగ్గర ఉండమని చెప్పు... చెప్పడం కాదు ఒప్పించు" అంటూ మను మాట్లాడుతుండగానే,

"కానీ ఇవన్నీ ఎందుకు?" అన్నాడు త్రిలోక్.

"ఎందుకో నేను చెప్పనా...? లేక నీ కూతురి చేత నా చేతి దెబ్బల రుచి ఎలా ఉందో చెప్పించనా?" అంది మను.

"ఎక్కువగా మాట్లాడుతున్నావ్ మను, తనని తాకితే నీ తాటతీస్తా" అన్నాడు త్రిలోక్.

"నీకు ఇదే ఆఖరి సారి చెప్తున్నా త్రిలోక్... నువ్వు ఇప్పుడు నేను చెప్పినట్లు కృతికి చెప్తావా? లేక ముందు కాల్ కట్ చేసి... తర్వాత ఇంకేమైనా కట్ చేయనా..?."

మను మాటలు వినగానే త్రిలోక్ కి కోపం కట్టలు తెంచుకుంది. స్కూల్ కి ఇంటికి పెద్దగా దూరం లేకపోవడంతో కాల్ కట్ చేసి పరుగున వెళ్ళి బైక్ తీశాడు.

5 నిమిషాలు... గడవక ముందే స్కూల్ గేట్ ముందు బైక్ పార్క్ చేసి కృతి తరగతి గది వైపు పరిగెత్తాడు. వేగంగా వెళుతున్న త్రిలోక్ ని ఆపడానికి వెంట వచ్చాడు కొత్తగా పనిలోకి చేరిన వాచ్మెన్ రామయ్య.

క్లాస్ రూమ్ తేరిపారా చూసి..."ఎక్స్క్యూస్ మీ టీచర్..." అంటూ క్లాస్ చెప్తున్న టీచర్ని బయటకి పిలిచి కృతి ఆచూకీ అడిగాడు త్రిలోక్.

"అదేంటి సార్ ఈరోజు కృతి స్కూల్ కి రాలేదు కదా!?" అని టీచర్ చెప్పడంతో...

"ఉదయం నేనే కదా వచ్చి డ్రాప్ చేసి వెళ్ళాను, రాకపోవడమేంటి?" అన్నాడు త్రిలోక్ సందేహంగా.

వెనుకనే వచ్చిన వాచ్మెన్ రామయ్య కల్పించుకుని "మీరు వచ్చి వదిలిపెట్టి వెళ్ళారు సర్! కానీ వెంటనే ఎవరో పిలిచినట్లు పాప వెనక్కి వెళ్ళింది. మీరే అనుకుని నేను సైలెంట్ గా ఉండిపోయా. కొద్ది సేపటి తర్వాత కూడా తను రాకపోవడంతో నేను బయటికి వెళ్ళి చూశాను. కానీ తను కనిపించలేదు. బహుశా మీరే తీసుకెళ్ళారేమో అనుకున్నాను. " అన్నాడు.

"అలా ఎలా అనుకుంటావయ్యా... వెంటనే గేట్ దగ్గరకి వచ్చి చూడాలి కదా." గద్దించాడు త్రిలోక్.

"ఇంతకీ ఏమైంది సార్....?" అడిగాడు వాచ్మెన్ కంగారుగా,

"తను కనిపించడం లేదయ్యా... ప్రిన్సిపాల్ కిరణ్ ఉన్నాడా?"

"ఉన్నారు సర్" అని చెప్పి రామయ్య ఫోన్ చేతిలోకి తీసుకున్నాడు.

త్రిలోక్ ప్రిన్సిపాల్ రూమ్లోకి వెళ్ళి, "కిరణ్ మీ స్కూలులో మను అని ఎవరైనా టీచర్ ఉందా?" అని అడిగాడు.

"లేదు త్రిలోక్... ఆ పేరుతో ఎవరూ లేరు. ఏమైంది త్రిలోక్? ఏదైనా సమస్యా? ఎందుకు కంగారుగా ఉన్నావు?" అడిగాడు కిరణ్.

"ముందు ఇంకొసారి చెక్ చేసి చెప్పు... మను అనే పేరుతో ఎవరైనా టీచర్ ఉన్నారా?"

"లేదు. ఆ పేరుతో స్టాఫ్ ఎవ్వరూ లేరు" అన్నాడు కిరణ్...

"ఛా ..." అంటూ టేబుల్ని కొట్టి పైకి లేచాడు త్రిలోక్.

కిరణ్ గ్లాసులో ఉన్న నీళ్ళు అందించి, "ఒక్క నిమిషం కూర్చో త్రిలోక్" అన్నాడు.

త్రిలోక్ ఆలోచిస్తూ కిరణ్ ముందు నుంచున్నాడు.

"స్టేషన్కి దగ్గర్లో ఉన్న స్కూల్ నుంచి పిల్లల్ని ఎవరి తీసుకెళ్తారు రామయ్య?" అంటూ ఇన్స్పెక్టర్ చేతన్ ప్రిన్సిపాల్ రూమ్లోకి వచ్చాడు.

"మీరెంటి సార్ ఇలా వచ్చారు?" ఇన్స్పెక్టర్ ని చూస్తూ అడిగాడు ప్రిన్సిపాల్.

"ఎవరో పాప కనిపించలేదంటగా. మా రామయ్య ఫోన్ చేశాడు" అన్నాడు ఇన్స్పెక్టర్ చేతన్.

త్రిలోక్ వైపు చూసి "ఏంటి త్రిలోక్ కృతి కనిపించలేదా?" అడిగాడు కిరణ్.

త్రిలోక్ అని పేరు వినగానే వెనుకనుంచే పోల్చుకుని 'సార్' అంటూ నిలబడ్డ చోటే సెల్యూట్ చేశాడు చేతన్.

ఇన్స్పెక్టర్ వెనుక ఉన్న రామయ్య వింతగా చూస్తూ "ఎవరయ్యా ఆ సారు?" అని అడిగాడు.

"ACP త్రిలోక్" క్రైమ్ బ్రాంచ్ అన్నాడు కిరణ్.

త్రిలోక్ వెనక్కి తిరిగి చేతన్ని చూసి, "సిసి కెమెరాలన్నీ చెక్ చేయండి. ఎవరో నా మీద కోపంతో కృతిని కిడ్నాప్ చేసి ఉండచ్చు, క్విక్" అన్నాడు.

కిరణ్ కల్పించుకుంటూ "మెయిన్ గేట్ ఫుటేజ్ నా దగ్గరే ఉంది త్రిలోక్." అంటూ సిస్టమ్ ఆన్ చేశాడు.

ఉదయం 9 గంటలకి నేను కృతిని దించి వెళ్ళాను అనుకుంటూ ఆ సమయం ఫుటేజ్ ని ఓపెన్ చేసాడు త్రిలోక్.

మానిటర్ స్క్రీన్ ని చూస్తూ "అదిగో కృతి" అన్నాడు కిరణ్.

త్రిలోక్ ఫుటేజ్ చూస్తూ “కృతి కనిపించింది కిరణ్, కానీ హెల్మెట్ పెట్టుకుని స్కూటీలో కృతిని తీసుకెళ్తున్న ఆ అమ్మాయి ఎవరో తెలియడం లేదు, బైక్ నెంబర్ కూడా స్పష్టంగా కనిపించడం లేదు” అన్నాడు.

కిరణ్ మౌనంగా నిలబడ్డాడు.

“నెక్స్ట్ సిగ్నల్ కెమెరా ఎక్కడుంది?” అడిగాడు త్రిలోక్.

చేతన్ స్పందిస్తూ “కిలోమీటర్ తర్వాత చౌరస్తా దగ్గర ఉంది సార్” అన్నాడు.

త్రిలోక్ ఫోన్ తీసుకుని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఉదయ్ నెంబర్ డైల్ చేయబోతుండగా, మళ్ళీ అదే నెంబర్ నుంచి ఫోన్ వచ్చింది.

“చేతన్, కంట్రోల్ రూముకి ఫోన్ చెయ్. నా నెంబర్ కి వస్తున్న ఫోన్ కాల్స్ అన్నీ ట్రేస్ చేయమని చెప్పు, ఎట్టి పరిస్థితుల్లో మిస్ అవకూడదు” అని చేతన్ కి చెప్పి, “హలో” అంటూ ఫోన్ లిఫ్ట్ చేశాడు త్రిలోక్.

“త్రిలోక్ ఇక్కడ కృతి ఏడుస్తుంది. నువ్వు నేను చెప్పినట్లు చేస్తే బెటర్, లేదంటే నేను నా స్టైల్ లో ఏడుపు ఆపించాల్సి ఉంటుంది”

“అసలు ఎవరు నువ్వు, ఎంత ధైర్యం ఉంటే ఒక పోలీసు కూతుర్ని కిడ్నాప్ చేస్తావ్?”

“ధైర్యం ఉంది కానీ బలం లేదు. అందుకే కృతి రూపంలో బలం చేకూర్చుకుంటున్నా”

“ఇక మాటలు అనవసరం, మర్యాదగా కృతిని అప్పగించు లేదంటే..!!??.”

“హా లేదంటే?”

“లేదంటే....” అని త్రిలోక్ పూర్తిగా స్పందించే లోపు మను ఉన్న చోటుకి సంబంధించిన వివరాలు(లొకేషన్ డేటా) కంట్రోల్ రూమ్ నుంచి మెసేజ్ లో వచ్చాయి. త్రిలోక్ మను లొకేషన్ చెక్ చేశాడు, సరిగ్గా తన దగ్గర నుండి 25 కిలోమీటర్ల దూరంలో తను ఉంది. త్రిలోక్ ఫోన్ మాట్లాడుతూనే చేతన్ ని తనతో రమ్మని సైగ చేశాడు.  ఫోన్ కాల్ కట్ చేయకుండానే బైక్ ఎక్కాడు.

“చెప్పు ఏసిపి, లేదంటే ఏం చేస్తావ్?” అంది మను.

“చెప్పడం లేదు ఇక చేయడమే” అంటూ బైక్ స్టార్ట్ చేశాడు.

ఫోనులో బైక్ శబ్ధం వినగానే “ఓహ్, లొకేషన్ ట్రేస్ చేశారా? గ్రేట్!” అంది మను.

“బైక్ స్టార్ట్ చేయడం కాదు. ఇంకొద్ది నిమిషాల్లో పోలీసులు నీ ముందుకొస్తారు. కటకటాలు లెక్క బెట్టటానికి సిద్ధంగా ఉండు” అన్నాడు త్రిలోక్.

“అవునా?  నన్ను అరెస్ట్ చేస్తావా?” కొంచం బెరుకుగా అంది మను.

“ఏంటి భయంగా ఉందా? మరి నా కూతుర్ని కిడ్నాప్ చేసే ముందు ఏమైంది ఈ భయం?”

“భయం....!  అవును త్రిలోక్ భయం... నిజంగా భయంగా ఉంది!”

“అలా రా దారికి నా కూతుర్ని నాకు అప్పగించు, తప్పు ఒప్పుకుని నా దగ్గరకి పంపించు. నీకు తన్నులు తప్పుతాయి. “

“అప్పగిస్తా... ఇప్పుడే అప్పగిస్తా... ఎక్కడికి తీసుకురావాలి?”

“గుంటుపల్లి దగ్గరకి తీసుకురా!. అక్కడకి కానిస్టేబుల్స్ వస్తారు. కానీ ఒక్క విషయం గుర్తుంచుకో తన ఒంటి మీద గీత కూడా పడకూడదు. అర్ధమయ్యిందా?”  అన్నాడు త్రిలోక్.

“అలాగే త్రిలోక్, ఇప్పుడే తీసుకొస్తా. నేను స్టేషన్ విజయవాడ నార్త్ కేబిన్ స్టేషన్ కి వెళ్తున్నా కృతిని గుంటుపల్లి దగ్గర వదిలేసి వెళ్తా” అంది మను.

“సరే” అంటూ కాల్ కట్ చేశాడు త్రిలోక్.

5 నిమిషాల తర్వాత...

"మేము ఇక్కడే ఉన్నాం సార్, పాపని తీసుకుని ఇంకా ఎవరూ రాలేదు" అంటూ ఫోన్ చేశాడు త్రిలోక్ పంపిన కానిస్టేబుల్ వినయ్.

త్రిలోక్ ఫోన్ కట్ చేసి మను కి కాల్ చేశాడు.

ఫోన్ లిఫ్ట్ చేస్తూనే "ఊరుకో ఏడవకు" అంది మను.

పక్కన కృతి చిన్నగా "హ్మా.... " అంది ఏడుపు ఆపుకుంటూ.

"ఏం చేశావ్ నా కూతుర్ని" అరిచాడు త్రిలోక్.

"నేనేం చేశాను... ఇంకా ఏమీ చేయలేదు"

"గుంటుపల్లి దగ్గర వదిలి వెళ్తా అన్నావ్?"

"అవును ఇంకో 5 నిమిషాల్లో అక్కడికి వెళ్తా" అంది మను.

"నేను దగ్గర్లోనే ఉన్నా మను, నువ్వు గనుక 5 నిమిషాల్లో రాకపోతే, నిన్ను వదిలే ప్రసక్తే లేదు"

"వస్తున్నా ఎసిపి వస్తున్నా..." కాల్ కట్ అయ్యింది.

★★★

"సర్" అంటూ సెల్యూట్ చేశాడు వినయ్.

చేతన్ ని పిలిచి "ఏదో జరుగుతుందని సందేహంగా అనిపిస్తుంది, మను ని కూడా పట్టుకుంటే గాని అసలు విషయం తెలియదు" అన్నాడు త్రిలోక్.

"బ్లాక్ ఆర్ వైట్ సర్" అడిగాడు చేతన్.

"వైట్ కష్టం... కృతి తన దగ్గరే ఉంది, బ్లాక్ కి మనవాళ్ళు ఉన్నారా?"

"నేను... ఇంకా ఇద్దరు కానిస్టేబుల్స్ ఉన్నాం సార్...సరిపోతాం. అమ్మాయే కదా..!"

"సరే... కృతిని ఇక్కడ వదిలేయగానే మీరు ఆ టర్నింగ్ దగ్గర ఓకేనా?"

"వినయ్ బ్లాక్ కి రెడీ గా ఉండు." అన్నాడు చేతన్.

"బ్లాక్ ఏంటి రా?" పక్కన ఉన్న మరొక కానిస్టేబుల్ వెంకట్ ని అడిగాడు వినయ్.

"వైట్ అంటే ఎదురుగా దాడి చేసి పట్టుకోవడం. బ్లాక్ అంటే వాళ్ళకి తెలియకుండా దాడి చేయడం అంతేరా... రెడీగా ఉండు. " చెప్పాడు వెంకట్.

సమయం త్రిలోక్ ఆలోచనలకన్నా వేగంగా పరుగుతీస్తోంది. ఇంతలో ఒక క్యాబ్ వచ్చింది. అందులో కృతి మాత్రమే ఉంది.

కృతిని ఆత్రంగా చేతులోక్కి తీసుకుని... తల నేమురుతూ

"నిన్ను కొట్టిందా తను, ఏడిపించిందా?" అని కృతిని అడిగాడు.

"లేదు నాన్న, నన్నేమి చేయలేదు" అని కృతి తండ్రి భుజాలమీద వాలిపోయింది.

"క్యాబ్ బుక్ చేసింది ఎవరు?"డ్రైవరు ని అడిగాడు త్రిలోక్.

"త్రిలోక్ అని పేరు ఉంది సార్.. డబ్బులు మీరు ఇస్తారు అని చెప్పారు మీరేనా సార్ త్రిలోక్. ఫోన్ పే చేస్తారా? లేక, డబ్బులు ఉన్నాయా?" అడిగాడు డ్రైవరు.

త్రిలోక్ డ్రైవరు చేతికి డబ్బులిచ్చి పంపించేశాక,

"అమ్మూ, ఇందాక నేను ఫోన్ చేసినప్పుడు మీ టీచర్ నిన్ను ఏడవకు అంది కదా.. అసలు ఎందుకు ఏడ్చావ్?" అని తన కూతుర్ని దగ్గరకు తీసుకుంటూ అడిగాడు త్రిలోక్.

"నేను వద్దన్నా వినకుండా మా మిస్ ఇంజెక్షన్ చేసింది" అంటూ ఇంజెక్షన్ చేసిన చోటుని చూయించింది కృతి.

“అసలు తను మీ మిస్ కాదు కదా… స్కూలులో తన పేరే లేదు కదా!?”

“తను సంగీతం టీచర్ నాన్న… అమ్మ జాయిన్ చేసింది కదా, అందుకే నీకు తెలియదు” అంది కృతి.

ఇంజెక్షన్ గురించి త్రిలోక్ కి భయం మొదలైంది, వెంటనే మనుకి ఫోన్ చేశాడు.

“హలో ఎసిపి, నీ కూతురు నీ దగ్గరకి వచ్చిందిగా మళ్ళీ ఎందుకు ఫోన్?” అంది మను.

“ఏంటి ప్రతీకారమా?… నా కూతురికి ఏం ఇంజెక్షన్ ఇచ్చావ్..?” అడిగాడు త్రిలోక్.

“ప్రతీకారం ఏమీ లేదు త్రిలోక్, చెప్పాగా నీతో ఒక పని చేయించుకుంటా అని, నువ్వే వినకుండా ట్రాకింగ్ అదీ ఇదీ అన్నావ్. ఇప్పుడు నీ బిడ్డని కోల్పోబోతున్నావ్. ఇందులో నా తప్పేమీ లేదు”

“ఏంటి వేషాలు వేస్తున్నావా, ఇప్పుడు నీ లొకేషన్ పట్టుకుని రావడం నాకు పెద్ద పని కాదు, వచ్చానంటే ముక్కలు ముక్కలుగా నరికి పడేస్తా… నా కూతురికి ఏం ఇంజెక్షన్ చేసావో మర్యాదగా చెప్పు?”

“ఏంటి మళ్ళీ నా లొకేషన్ పట్టుకుంటావా!?. ఇక ట్రాకింగ్లు, అవసరం లేదు త్రిలోక్. నేను ఇక్కడే స్టేషన్ దగ్గర ఉన్నా. లోపలికి వెళ్ళగానే అనౌన్స్మెంట్ సౌండ్ కూడా వస్తుంది కావాలంటే వినచ్చు, కానీ ఒక్క విషయం నన్ను నరుకుతాను అన్నావు చూడు అది చేయాలంటే నువ్వు నీ బిడ్డని వదులుకోవాలి, వదులుకుంటావా మరి!?” అంది మను..

“ఏంటి బెదిరిస్తున్నావా?”

“బెదిరింపు కాదు త్రిలోక్, నువు స్పీడ్ బాల్ గురించి వినే ఉంటావుగా!?”

“ఏం మాట్లాడుతున్నావ్ మను, తను చిన్న పిల్ల… నీ నోటికొచ్చినట్లు మాట్లాడకు” అన్నాడు త్రిలోక్.

“కోపం వస్తుందంటే స్పీడ్ బాల్ గురించి విన్నావన్నమాట. అయినా ఫీల్ అవ్వకు అది ఎక్కువ ఇవ్వలేదు మహా అయితే ఒక పది శాతం అది ఉంటుంది, మిగతాది ఎస్.ఎస్.వి కలిపాను… ఇప్పుడు నువ్వు నా దారికి రాకపోతే ఏమవుతుందో చెప్పాలా!? అయినా నీ కూతురి జీవితంతో నువ్వే ఆడుకోకు త్రిలోక్ తన భవిష్యత్తుకి అది అంత మంచిది కాదు” అంది మను.

“స్పీడ్ బాల్ అంటే కొకైన్ ఇంకా హెరాయిన్ కలిపిన డ్రగ్ అని నాకు తెలుసు కానీ ఈ ఎస్.ఎస్.వి అంటే ఏంటి?” వణుకుతున్న గొంతుకతో అడిగాడు త్రిలోక్.

“చెప్తా ACP చెప్తా… కానీ ఒక చిన్న సలహా, నన్ను లేడి పిల్ల అనుకుని వలలు వేయడం మానేస్తే బాగుంటుంది” అంది మను.

“నిజమే నువు లేడి పిల్లవి కాదని తెలుస్తోంది, కానీ నీక్కూడా తెలుసు కదా నేను లేడి పిల్లని వేటాడే రకం కాదని. పిరికి పంద మీద పంజా విసిరే రకం కాదు నేను” అన్నాడు త్రిలోక్.

“మను” నవ్వింది.

“ఏంటా నవ్వు?” అడిగాడు త్రిలోక్.

“నేను పిరికిదాన్నా…!?”

“పిరికిదానివే కాదు మూర్ఖురాలివి కూడా, లేకపోతే చిన్న పిల్లని కిడ్నాప్ చేస్తావా? ఇలా తన జీవితంతో ఆటలాడుతావా!?” అంటూ కోపం ధ్వనించింది త్రిలోక్ గొంతులో.

“ఆట….! ఆట లా ఉందా…!? గుర్తుపెట్టుకో త్రిలోక్ నేను చంపగలను. చంపించగలను. ఇంకా మాట్లాడితే భయపెట్టి రోడ్డు మీద ఒక్కొక్కడ్ని కుక్కల్లా పరిగెట్టించగలను. ఇవన్నీ ఎందుకు అని అడిగి సమయం వృధా చేసుకుంటావో, లేక మాటల్తో రెచ్చగొట్టి నా చేత మరిన్ని విషయాలు చెప్పించాలనే మూర్ఖపు ప్రయత్నాలు చేస్తావో నీ ఇష్టం. కానీ నీ కృతికి నేను ఇచ్చిన సమయం 20 గంటలు మాత్రమే. ఈలోపు ఏం చేసుకుంటావో ఎలా కాపాడుకుంటావో కాపాడుకో!” అని చెప్పి కాల్ కట్ చేసింది.

త్రిలోక్ తనకి తెలిసిన డాక్టర్ కి ఫోన్ చేశాడు. జరిగింది చెప్పి ” ఎస్. ఎస్.వి అంటే ఏంటి డాక్టర్?” అని అడిగాడు.

“అలా కోడ్ ఫార్మాట్లో చాలా డ్రగ్స్ ఉంటాయి. కిడ్నీ సంభంధిత వ్యాధులకి వాడే మెడిసిన్లు, మైగ్రైన్ కి వాడే మెడిసిన్లలో కూడా ఈ పేరుతో చాలా డ్రగ్స్ ఉన్నాయి. కాల్సిఫెరాల్ కూడా ఎస్ఎస్వి పేరుతో ప్రస్తుతం దొరుకుతుంది. నువ్వు పూర్తి పేరు తెలుసుకుంటే కానీ అదేంటో చెప్పలేం, లేదంటే కృతిని తీసుకురా డయాగ్నోసిస్ చేద్దాం తెలుస్తుంది” అని సమాధానం చెప్పాడు డాక్టర్.

పక్కనే ఉన్న కృతి “మా మిస్ మంచిది నాన్న, తను నన్నేమి చేయదు తనకి నేనంటే చాలా ఇష్టం” అంది.

త్రిలోక్ ఆలోచిస్తూ మను దగ్గరే విషయం రాబట్టాలని మనుకి ఫోన్ చేశాడు.

“చెప్పు త్రిలోక్ డాక్టర్లతో సంప్రదింపులు అయ్యాయా?” అంది మను

“నీకెలా తెలుసు?”

“తెలుస్తుంది ఎస్.ఎస్.వి ఫుల్ ఫామ్ లేకుండా కనుక్కోలేము అని డాక్టర్ చెప్పి ఉంటాడే”

“లేదు డయాగ్నోసిస్ చేసి కనిపెట్టచ్చు అన్నాడు”

“పిచ్చి త్రిలోక్, అది మామూలు డ్రగ్ కాదు ఎస్.ఎస్.వి అంటే ఆర్టిఫిషియల్ స్నేక్ వీనమ్. మనిషి తయారు చేసిన పాము విషం అది, నేను తలచుకుంటే తను క్షణాల్లో చనిపోయేలా చేయచ్చు. లేదా చంపి నీకు ఫోన్ చేయచ్చు కానీ నాకు కావాల్సింది అది కాదు. ఐనా డయాగ్నోసిస్ చేసి అది ఎంత మోతాదులో ఉందో కనిపెట్టలేరు. పైగా నేను ఇచ్చింది ఒక డెరివేటివ్ కాదు. మీరు కనుక్కోడానికి కనీసం రెండు రోజులు పడుతుంది. కానీ నేను ఇచ్చిన టైమ్ 20 గంటలు గుర్తుందిగా! కేవలం 20 గంటలు”

“ఎందుకు ఇదంతా? నీకు కావాల్సింది నేనైతే నాతో ఆడుకో చిన్న పిల్లతో ఎందుకు?”

“ఇక ఇది ఆట కాదు ఏసిపి, వేట.... ! వేటగాడి గురించి నీకొక విషయం చెప్తా గుర్తుపెట్టుకో. వేటగాడు వదిలిన ప్రతి బాణం ప్రాణం తీయడానికి కాదు, కొన్ని బంధిస్తాయి, కొన్ని బాధిస్తాయి. ఇంకొన్ని భయం నేర్పి బాణం విసిరిన వాని స్థాయిని, సత్తాని తెలియజేస్తాయి. ఇప్పుడు నేను విసిరింది ఎలాంటి బాణమో చెప్పాల్సిన పని లేదనుకుంటా” అంది మను.

“అర్థమైంది నువ్వు ఏదైనా చేయగలవు, ఒప్పుకుంటా.. ప్లీజ్ కృతిని ఎలా కాపాడుకోవాలో చెప్పు?”

“చెప్పడానికి ఏముంది ACP ఆల్రెడీ చెప్పా. నీకు పని ఉంది అని తనని నా దగ్గరకి పంపు. ఎలాగూ నీ భార్య రూప పుట్టింటికి వెళ్ళింది కదా, కాన్పు అయి కృతికి తమ్ముడో,చెల్లెలో పుట్టే సరికి నా పని ముగించి కృతిని తీసుకెళ్ళు”

త్రిలోక్ ఆలోచనలో పడ్డాడు. చట్టానికి, ప్రజలకి సేవ చేయాల్సిన నేను, ఇలా స్వార్థానికి పని చేయడమా అనుకుంటుంటే గుండె గదులు బరువెక్కుతున్నాయి. మనసు మాత్రం బిడ్డ బాగు గురించే కోరుతుంది. మనుని పట్టుకుని ఏం చేసినా తన బిడ్డని కాపాడలేని స్థితిలో పరిస్థితులు విసిరేశాయి. పేరుకి ఏసిపి, చుట్టూ కావల్సినంత పోలీసు బలం, కానీ మను కృతిని కవచం చేసుకుంది. సరే ఎలాగైనా ముందు మనుని కాపాడాలి అని నిశ్చయించుకుని...

“సరే చెప్తా, నీ దగ్గరకి పంపిస్తా, మరి తన ఆరోగ్యం?”

“దానికి యాంటీ వీనమ్ నా దగ్గరే ఉంది ఏసిపి” అంది మను.

“సరే ఎక్కడికి తీసుకురావాలి....?”

”నేను ఎక్కాల్సిన ట్రైన్ వచ్చేస్తుంది. ఇంకో నిమిషాల్లో15 ఇక్కడ్నుంచి కదుల్తుంది. నేను స్టేషన్లో ఉంటా. వచ్చి నీ కూతుర్ని అప్పజెప్పి వెళ్ళు”

త్రిలోక్ టైమ్ చూసుకున్నాడు... 2:10 అయ్యింది నిజాముద్దీన్ వెళ్ళే ట్రైన్ అని మనసులో అనుకుని.

“చేతన్ కృతిని తీసుకుని బైక్ ఎక్కు” అన్నాడు.

“ఒక్కసారి ఆలోచించండి సర్” అన్నాడు చేతన్.

"ఆలోచించే సమయం కానీ, ఆగి మాట్లాడే అవకాశం కానీ లేదు చేతన్, కుటుంబం జోలికి వచ్చింది, ఏదేమైనా దానిని మాత్రం వదలను" అని బైక్ స్టార్ట్ చేశాడు.

13 నిమిషాల తర్వాత
స్టేషన్ లోకి చేరుకుని మనుకి ఫోన్ చేశాడు.
"ప్లాట్ఫాం నెంబర్ 9... బి3" అంది.
త్రిలోక్ కృతిని తీసుకుని ప్లాట్ఫాం 9 కి చేరుకుని పరుగున బి3 ఎక్కించి...
"కొద్ది రోజులు మీ టీచర్ దగ్గర ఉండు కృతి ఏడవకు. ఏం జరిగినా నాన్న చూసుకుంటాడు" అని చెప్తుండగా ట్రైన్ స్టార్ట్ అయ్యింది..
త్రిలోక్ ట్రైన్ ఎక్కబోతుంటే ఫోన్ రింగ్ అయ్యింది.
"క్రెడిట్ కార్డ్ తనకి ఇచ్చి నువ్వు ట్రైన్ దిగు" అంది మను.
చెప్పినట్లే చేసి... వెళుతున్న ట్రైన్ ని చూస్తూ నుంచుండిపోయాడు త్రిలోక్.

తర్వాత రోజు ఉదయం ఫోన్ చేసింది మను,

"హలో త్రిలోక్" అంటూ మను మాటలు వినిపించాయి.

"చెప్పు మనూ చెప్పు, ఏం చేయాలి?" అన్నాడు త్రిలోక్ తన కూతుర్ని కిడ్నాప్ చేసిన మనుపై ఉన్న కోపాన్ని అణుచుకుంటూ.

"ముందు కాల్ ట్రేస్ చేయడం ఆపితే చెబుతా" అంది మను.

"ఎందుకు ఆపడం?? ఒకవేళ ట్రేస్ చేసినా తెలిసేది లొకేషన్ డేటానే కదా, అది తెలిసినా నేను అక్కడికి రాకుండా నా కూతుర్ని అడ్డుపెట్టుకున్నావుగా, ఇక భయం దేనికి?"అన్నాడు త్రిలోక్.

"నేను చెప్తుంది భయపడి కాదు త్రిలోక్, నీ మీద జాలిపడి! లొకేషన్ డేటాతో పాటు నా మాటలు కూడా తెలుస్తాయి కదా, ఆ మాటలు ఎవరన్నా వింటే?"

"తెలిస్తే ఏమైంది?" అడిగాడు త్రిలోక్.

"చెప్పాను కదా ACP, నీ మీద జాలి...!! నేను నీకు చెప్పబోయే పని అలాంటిది, అర్థం చేసుకో"

"అంత జాలి పడటం దేనికి, నాకు తెలిసి నేను ఏ తప్పు చేయలేదు, లంచాలు తీసుకోనూలేదు. కాబట్టి, నేను భయపడాల్సిన పని లేదు.. నువు జాలి పడాల్సిన అవసరం అంతకంటే లేదు" అన్నాడు త్రిలోక్.

"సరే త్రిలోక్, ఇక నిన్ను బ్రతిమాలలేను. ఎందుకంటే నీ బాగోగులకంటే నా పని నాకు ముఖ్యం. చెప్పేది జాగ్రత్తగా విను!! మధుకర్ చనిపోలేదు.., చంపేశారు!!!" అని చెప్పింది మను

"ఏ మధుకర్?" అన్నాడు త్రిలోక్

"నాన్న మాటనీ, రాజకీయాలనీ కాదని దేశసేవ కోసం ఇన్స్పెక్టర్ బాధ్యతలు చేపట్టిన మినిస్టర్ కొడుకు మధుకర్ ఉన్నాడు కదా! అతనే" అని చెప్పింది మను

"ఏంటీ... మినిస్టర్ కొడుకా?" అంటూ తల పట్టుకున్నాడు త్రిలోక్.

"అవును" అంది మను

“ఐనా!! మధుకర్ చావుకి, నా కూతుర్ని నువు కిడ్నాప్ చేయడానికి ఏంటి సంబంధం!?” అంటూ త్రిలోక్ ఫోన్లో అడుగుతుండగానే,

అప్పటికే ఆ ఫోన్ కాల్ ని ట్రేస్ చేస్తూ కంట్రోల్ రూమ్ లో మను మాటలు విన్న ఉదయ్ నుంచి త్రిలోక్ ఫోన్ కి మెసేజ్ వచ్చింది, 'మధుకర్ ని చంపడమేంటి? ఎవరు చంపారో కనుక్కో త్రిలోక్?' అని,

ఉదయ్ మాటల్ని అనుసరిస్తూ “ఇంతకీ మధుకర్ని ఎవరు చంపారు!?” అంటూ మనుని అడిగాడు.

“తెలియదు” అంది మను చాలా తేలిగ్గా,

“ఏంటి వేషాలు వేస్తున్నావా? తెలియకుండా చంపారు అని ఎలా చెప్తున్నావ్?”

“చంపారు అది మాత్రం తెలుసు, కావాలంటే ఋజువు కూడా చేయగలను. కానీ ఎవరు చంపారో తెలియదు, అది తెలుసుకోడానికే నేను కృతిని తీసుకొచ్చింది” అంది మను.

"మళ్ళీ అడుగుతున్నా మనూ!! మధుకర్ చావుకి, నా కూతుర్ని నువు కిడ్నాప్ చేయడానికి సంబంధం ఏంటి?”

"అవన్నీ నీకు అనవసరం, మధుకర్ ని చంపింది ఎవరో కనుక్కుని వాళ్ళని నాకు అప్పగిస్తే, నీ కూతుర్ని వదిలేస్తా, లేదంటే..." అంటూ ఫోన్ పెట్టేసింది మను.

కొంత సమయం తర్వాత, కంట్రోల్ రూమ్ నుంచి ఉదయ్ ఫోన్ చేసి,

"త్రిలోక్!! మా మధుకర్ చనిపోయింది అనారోగ్యం వలన., కానీ, ఇప్పుడు మను తనది హత్య అంటుంది. తన మాట కొట్టిపడేద్దామంటే తన దగ్గర ఆధారాలు ఉన్నాయి అంటుంది. అసలు ముందు మా బావది హత్యో కాదో నిర్ధారించబడాలి. ఒకవేళ హత్యే అయితే చంపింది ఎవరో తెలుసుకొని వాళ్ళ అంతుచూడాలి" అన్నాడు ఉదయ్.

"తెలుసుకుంటాను ఉదయ్ తెలుసుకుంటాను, కానీ ఈ విషయం మినిస్టర్ గారికి తెలిస్తే కేస్ చాలా దూరం వెళుతుంది ప్లీజ్ తెలియనివ్వద్దు. తన దగ్గర నా కూతురు ఉంది అర్థం చేసుకో" బ్రతిమాలినట్లు చెప్పాడు త్రిలోక్.

"సారీ త్రిలోక్, మా మామయ్యకి చెప్పిన తర్వాతే నీకు ఫోన్ చేశా, ఆయన SP గారితో మాట్లాడుతా అన్నారు, ఇంకాసేపట్లో SP గారు నీకు ఫోన్ చేయచ్చు" అన్నాడు ఉదయ్.

"ఏంటీ...?" అన్నాడు త్రిలోక్ కంగారు నిండిన స్వరంతో.

"నేనేం చేయలేను త్రిలోక్, నీకు నీ బిడ్డ ఎంత ముఖ్యమో మాకు మా మధుకర్ గురించి తెలుసుకోవడం అంతే ముఖ్యం, ఏం చేసైనా సరే తెలుసుకుంటాం" అని చెప్పి త్రిలోక్ స్పందన వినకుండానే కాల్ కట్ చేశాడు ఉదయ్.

త్రిలోక్ మౌనంగా ఉండిపోయాడు కానీ ఊపిరి వేగం మాత్రం కంగారుని వ్యక్తపరుస్తూ పెరగసాగింది.

పక్కనే ఉన్న చేతన్ "ఎందుకు సార్ అంత కంగారు? మినిస్టర్ గారికి తెలిస్తే ఏమైంది, వాళ్ళ కొడుకు గురించి కూడా ఎంక్వయిరీ చేస్తే రెండు విషయాలూ ఒకేసారి తెలుస్తాయి కదా" అన్నాడు.

త్రిలోక్ పైకి లేస్తూ...

"నిజమే చేతన్!! రెండు విషయాలు తెలుస్తాయి... కానీ, మధుకర్ గురించి తెలుసుకునే దిశగా వేరెవరినైనా నియమిస్తే కేస్ పక్క దారిపడుతుంది. ఆ క్రమంలో కృతికి ఏం జరిగినా వాళ్ళ నిర్ణయాలు వెనక్కి తీసుకోరు. కాబట్టి SP ఇంకా మినిస్టర్ ఈ కేస్ లో జోక్యం చేసుకుంటే కృతికి ఏదైనా జరిగే ప్రమాదం ఉంది" అన్నాడు త్రిలోక్.

"మరి ఇప్పుడు ఏం చేయగలం సర్?" అన్నాడు చేతన్.

"ఒక్కోసారి పరిస్థితులు మనకి అనుకూలించవు చేతన్, మనసు ఒకటి చెప్తుంది. మెదడు ఇంకొకటి చెప్తుంది, రెండిటి మాట వినాలి., కానీ, మనకి నచ్చింది మనసు మెచ్చింది చేయాలి" అన్నాడు.

"అర్థం కాలేదు సార్" అన్నాడు చేతన్.

"ఇప్పటిదాకా పోలీసు నియమాలు, నిబంధనలు పాటించిన త్రిలోక్ ని చూశావ్, ఇప్పుడు విధులకి, విధుల పేరిట వీధులలో తిప్పేవారికి విస్మయాన్ని కలిగించే త్రిలోక్ ని చూస్తావ్, లెట్స్ బిగిన్ ది కేస్, పద మనమే SP గారి ఇంటికి వెళ్దాం" అన్నాడు త్రిలోక్.

"సర్" అంటూ త్రిలోక్ వెంట నడిచాడు చేతన్.

త్రిలోక్ బైక్ తీసుకుని నేరుగా ఎస్పి బంగ్లా వైపు ప్రయాణమయ్యాడు, ఇంతలో ఫోన్ రింగ్ అయ్యింది. అనుకున్నట్లుగానే అది ఎస్పి ఫోన్.

"హలో సర్"

"త్రిలోక్ నీ కూతురు కృతి కిడ్నాప్ గురించి ఇప్పుడే తెలిసింది, తనని జాగ్రత్తగా పట్టుకోవడం నీకు ఎంత ముఖ్యమో నాకు తెలుసు కానీ" అంటూ గ్యాప్ ఇచ్చాడు SP అభినవ్.

"నా కూతురికి ఏమీ కాదు సర్, తను నా కూతుర్ని ఏదైనా చేయాలి అనుకుంటే ఈపాటికే చేసి ఉండేది. కాబట్టి నేను ముందు మినిస్టర్ కొడుకు మధుకర్ చావు గురించి ఇన్వెస్టిగేట్ చేయడానికి నాకు పర్మిషన్ కావాలి సర్" అడిగాడు త్రిలోక్.

"ఇన్వెస్టిగేషన్ ఎందుకు త్రిలోక్, ఆ మను అనే అమ్మాయిని పట్టుకుని రెండు రౌండ్లు వేస్తే వివరాలు తెలుస్తాయి కదా"

"తెలియవు సర్, తన దగ్గర పూర్తి ఇన్ఫర్మేషన్ లేదు, తను మధుకర్ హత్య చేయబడ్డాడు అని మాత్రమే చెప్తుంది తప్ప ఎవరు చంపారో తనకి తెలియదు. సో, ప్లీజ్ సర్, నన్ను ఇన్వెస్టిగేట్ చేయనివ్వండి, తప్పకుండా మధుకర్ చావుకి గల కారణాలను తెలుసుకుంటా. నా కుటుంబం కంటే నాకు ఉద్యోగమే ముఖ్యం సార్, ముందు మధుకర్ని ఎవరు చంపారో కనుక్కుంటా సర్" అన్నాడు త్రిలోక్.

"వెరీ గుడ్ త్రిలోక్, నేను మినిస్టర్ గారికి మాట ఇచ్చాను 10 రోజులలో మధుకర్ ని ఎవరు చంపారో, ఎందుకు చంపారో తెలుసుకుని ఫుల్ డీటైల్స్ ఇస్తా అని... ఈరోజు ఫిబ్రవరి 1, పది రోజులలోపు అంటే ఫిబ్రవరి 10 నాటికి నాకు ఈ కేస్ గురించి పూర్తి వివరాలు కావాలి" అన్నాడు ఎస్పి.

"తప్పకుండా సర్!! మీ మాట నిలబెడతా, కాకపోతే ఒక్క చిన్న హెల్ప్ సర్, మినిస్టర్ గారికి మీరే చెప్పండి ఈ ఇన్వెస్టిగేషన్లో ఇంకెవరి జోక్యం ఉండకపోతే నేను పని త్వరగా పూర్తి చేయగలను. ఇంకా ఈ కేస్ ఇన్వెస్టిగేషన్ లో ఇన్స్పెక్టర్ చేతన్ హెల్ప్ తీసుకుంటా సర్"

"ఓకే త్రిలోక్, అవన్నీ నేను చూసుకుంటా, గో యెహెడ్"

త్రిలోక్ మాటలు విన్న చేతన్, "ఏం తెలివి సర్ మీది, మనుని ఆ మినిస్టర్ మనుషులు ఎలాగైనా పట్టుకుంటారని మీకు ముందే తెలుసు కదా?అందుకే తన దగ్గర ఆధారాలు పూర్తిగా లేవని, కృతిని తను ఏమీ చేయదని చెప్పి ముందు మధుకర్ చావు గురించి ఇన్వెస్టిగేషన్ మొదలు పెడుతున్నారు. అంటే పరోక్షంగా కృతిని మీ దగ్గరకి చేర్చుకోవడానికి ఇన్వెస్టిగేషన్ చేస్తారు అంతేనా?"

"అంతే చేతన్ అంతే, ముందు నీ ఫోన్ ఇవ్వు మను కి కాల్ చేయాలి" అని చేతన్ కి చెప్పి మనుకి కాల్ చేశాడు త్రిలోక్.

"హలో" అంది మను.

"హలో మనూ!! నేను త్రిలోక్, నువ్వు అడిగినట్లే మధుకర్ మరణం గురించి ఇన్వెస్టిగేట్ చేస్తా, కానీ నా బిడ్డకి ఏదైనా జరిగితే మాత్రం ఊరుకోను"

"నీ బిడ్డకి ఏమీ కాదు ACP, నన్ను నమ్ము"

"నేను కృతితో మాట్లాడాలి" అడిగాడు త్రిలోక్,

మను కృతికి ఫోన్ ఇచ్చింది, కూతురితో మాట్లాడాక,

"మనుకి ఫోన్ ఇవ్వు అమ్మా" అన్నాడు త్రిలోక్.

"చెప్పు త్రిలోక్"

"చెప్పడానికి ఏముంది, నా బిడ్డని నీ దగ్గర పెట్టుకుని నా చేత నీ పనులు చేయించుకుంటున్నావ్, నాకు సంబంధం లేని కేస్ లో ఇరికించావ్, కానీ ఇది కూడా నా ఉద్యోగంలో భాగమే కాబట్టి ఒప్పుకుంటున్నా, నీ పనే కాబట్టి నీ దగ్గర ఉన్న ఆధారాలు నాకు పంపించు"

"నేటి నుంచి నువ్వు చేయబోయే ఇన్వెస్టిగేషన్ చదరంగం లాంటిది ACP, నువ్వు గెలవాలన్నా నీకు నా దగ్గర ఉన్న ఆధారాలు కావాలన్నా ముందు నీ ఆలోచనల సిపాయిలు యుద్ధానికి వెళ్ళాలి, కేస్ లో ఉన్న మిస్టరీలతో పోరాడాలి. నీ ఆలోచనల సైన్యం ఎంత గొప్పదైతే నా ఆధారాలు నీకు అన్ని అందుతాయి, లేదంటే నీ బిడ్డ ఇక్కడ్నుంచి కదలదు, గుర్తుంచుకో ACP..." అంటూ మను కాల్ కట్ చేసింది.

"ఏమంటుంది సార్?" అడిగాడు చేతన్.

"ముందు నేను మధుకర్ హత్య గురించి ఎంక్వయిరీ చేయాలంట, నా ఆలోచనలు ఆవిరి ఐతే గాని అమ్మ గారు ఆధారాల వర్షం కురిపించరట, నా పాలిట చిన్న స్థాయి సైకో లా తయారయ్యింది " అన్నాడు త్రిలోక్.

"అది సరే సర్, ముందు ఎంక్వయిరీ ఎక్కడ్నుంచి మొదలు పెడదాం?"

"పోస్టుమార్టం రిపోర్ట్ ఉంటే మన పని చాలా సులువవుతుంది, కానీ తనది సహజ మరణం అని స్కిప్ చేసి ఉండచ్చు, లేదా మినిస్టర్ కొడుకు కాబట్టి అనుమానంతో నిర్ధారణ కోసం పోస్ట్మార్టం చేయబడి ఉండచ్చు, అసలు చేశారా లేదా తెలుసుకోవాలి. ఎందుకో చేయలేదు అని అనుమానంగా ఉంది" అన్నాడు త్రిలోక్.

"అనుమానం ఎందుకు సర్, నివృత్తి చేసుకుందాం వెంటనే కనుక్కోవచ్చు" అంటూ తనకి తెలిసిన ఆఫీసర్కి ఫోన్ చేశాడు చేతన్.

5 నిమిషాలు మాట్లాడాక,

నిట్టూర్పు విడుస్తూ "లేదు సర్!! అతనిది సహజ మరణం అని పోస్ట్మార్టం చేయలేదట"

"అనుకున్నా ఇదే జరిగి ఉంటుందని" నవ్వాడు త్రిలోక్.

"నేను అవకాశం లేదనుకుంటుంటే మీరు నవ్వుతారే" అన్నాడు చేతన్.

"సహజ మరణం అంటే అనారోగ్య కారణాల వలనే కదా, అంటే కచ్చితంగా చనిపోవడానికి ముందు రోజుల్లో బ్లడ్ టెస్ట్ లాంటివి గానీ లేదా ఇంకేమైనా డయాగ్నోసిస్ టెస్ట్ లాంటివి చేసి ఉంటారు వాటిని సేకరించడమే మన మొదటి పని. మనకి కేవలం 10 రోజులు సమయం మాత్రమే ఉంది చేతన్ మనం ఇంకొంచం కష్టపడాలి" అంటూ త్రిలోక్ చేతన్ ని చూస్తూ నిలుచున్నాడు.

"మీరు నాకు ఎన్నో కేసుల్లో సహాయపడ్డారు సర్, అలాంటిది ఇది కృతి కేస్., నేను తప్పకుండా నా శక్తికి మించి మీకు సహకరిస్తాను, రేపు ఉదయమే మినిస్టర్ ఇంటికి వెళ్దాం" అన్నాడు చేతన్.

"సరే చేతన్!! నేను మధుకర్ పని చేసిన స్టేషన్ కి వెళ్ళి, మధుకర్ గురించి వివరాలు స్టడీ చేస్తా, రేపు ఉదయం కలుద్దాం" అన్నాడు త్రిలోక్.

తన గదిలో ఒక టేబుల్ మీద ఎప్పటివో పాత న్యూస్ పేపర్లన్నీ పేర్చుకుని వాటిని పరిశీలిస్తున్నాడు త్రిలోక్.

ఇంతలో వాకిట్లో నుంచుని "సర్!!" అన్నాడు చేతన్ లోపలికి రావడానికి అనుమతి కోరుతూ...

"రా చేతన్!! కూర్చో.." అన్నాడు త్రిలోక్.

"ఈ పాత పేపర్లన్నీ ఏంటి సర్??" త్రిలోక్ ఎదురుగా కూర్చుంటూ అడిగాడు చేతన్.

"నిన్న మధుకర్ గురించి తెలుసుకోవడానికి తను క్రితం పని చేసిన స్టేషన్ కి వెళ్ళినప్పుడు అక్కడ నాకు కొన్ని అర్థంకాని విషయాలు తెలిసాయి... వాటిని అర్థం చేసుకోడానికే ఈ పేపర్లు.." అన్నాడు త్రిలోక్.

"అర్థం కాలేదు సర్!" అన్నాడు చేతన్ అరనిమిషం కూడా వ్యవధి లేకుండా.

"ఇదుగో ఇవి చూడు... మధుకర్ అనారోగ్యంతో చనిపోయినట్లు జిల్లా ఎడిషన్ లో మూడవ పేపర్లో, బోటం రైట్ కార్నర్ లో వేశారు. మధుకర్ హార్ట్ ఎటాక్ వలన చనిపోయినట్లుగా ఇక్కడ పేర్కొన్నారు., కానీ, అంత చిన్న వయసులో హార్ట్ ఎటాక్ అంటే ఏదో సందేహంగా ఉంది?" అన్నాడు త్రిలోక్.

"ఏమో సర్!! ఆరోగ్యం ఎప్పుడు ఎలాగైనా మారచ్చు కదా?"

"సరే, అది పక్కన పెడదాం" అంటూ త్రిలోక్ తన పక్కన ఉన్న ఫైల్ ఓపెన్ చేసి, "ఇది చూడు చేతన్!! చనిపోవడానికి 15 రోజులు ముందు నుంచి అతను డ్యూటీకి అటెండ్ అవలేదు, ఆరోగ్యం సరిగా లేదని లీవ్ పెట్టాడు" అన్నాడు త్రిలోక్.

"అయితే మను అబద్ధం చెబుతుందంటారా?" అన్నాడు చేతన్.

"నాకు అలానే అనిపించింది, కానీ ఎక్కడో లాజిక్ మిస్ అవుతున్నాం. ఒకవేళ అతనిది సహజ మరణం అయితే, నా కూతుర్ని కిడ్నాప్ చేసి మరీ మను ఎందుకు నా చేత ఇన్వెస్టిగేట్ చేయించడం?!" అన్నాడు త్రిలోక్.

"మరి ఇప్పుడు ఏం చేద్దాం సర్?"

"నిన్న కేస్ ఫైల్ స్టడీ చేశాక ఇంకొక విషయం తెలిసింది, మధుకర్ కి తండ్రి మాత్రమే ఉన్నాడు, తన తల్లి అతను పుట్టినప్పుడే చనిపోయింది..."

"కానీ మధుకర్ చావుకి, ఆ విషయానికి ఏంటి సర్ సంబంధం?!" అన్నాడు చేతన్.

"మన దగ్గరికి వచ్చే ఎక్కువ కేసులలో మనకి తరచుగా తారసపడే విషయం ఏంటి?"

" అర్థమయ్యింది సార్! 'బహుశా తనని తన వారే చంపేశారేమో, ఇంటి దొంగల పని అయ్యుండచ్చు కదా!!' అంటారు అంతేనా?"

"అవును చేతన్!"

"మరి ఇప్పుడు ఎక్కడ నుంచి మొదలు పెడదాం సర్ ఎంక్వయిరీ?"

"మధుకర్ చనిపోయేనాటికి అతనికి పెళ్ళి కాలేదు., ప్రేమ, ప్రేయసి లాంటి పదాలు అతని జీవితంలో  లేవని ఉదయ్ ద్వారా తెల్సింది. ముందు నువ్వు ఉదయ్ కి ఫోన్ చేసి, తల్లి లేదు గనుక మధుకర్ ని ఎవరైనా పెంచారేమో కనుక్కో,  మధుకర్ చనిపోవడం వలన ఎక్కువ కృంగిపోయేది వాళ్ళే కనుక మనం వాళ్ళని కలిస్తే ఎక్కువ నిజాలు తెలుసుకోవచ్చు" అన్నాడు త్రిలోక్.

★★★

చేతన్ ఫోన్ తీసి ఉదయ్ కి కాల్ చేసి మాట్లాడిన తర్వాత,

"మధుకర్ తల్లి లేక పోవడం వలన చిన్నప్పటి నుంచే తన మేనత్త, ఉదయ్ సర్ తల్లి సుమిత్ర గారి దగ్గర పెరిగాడట, ఆవిడ గుంటూరులో ఉంటారట సర్" చెప్పాడు చేతన్.

"బైక్ మీద వెళ్దాం, వేగంగా వెళ్ళచ్చు" అన్నాడు త్రిలోక్.

"అలాగే సర్!"

"ఉదయ్ కి మెసేజ్ చేసి మధుకర్ మేనత్తది, అదే ఉదయ్ వాళ్ళ అమ్మగారి లొకేషన్ షేర్ చేయమని చెప్పు" అంటూ తను ఒక హెల్మెట్ తీసుకుంటూ, చేతన్ కి ఒక హెల్మెట్ అందించాడు త్రిలోక్.

"సర్" అంటూనే ఉదయ్ కి మెసేజ్ చేస్తూ వెంట నడిచాడు చేతన్.

గుంటూరు లోని మధుకర్ మేనత్త ఇంటికి చేరుకున్నాక,

"మధుకర్ గురించి కొన్ని విషయాలు తెలుసుకోవడానికి వచ్చాం" అన్నాడు చేతన్.

"ఉదయ్ ఫోన్ చేశాడు బాబు!! చెప్పండి ఏం వివరాలు కావాలి?" అందావిడ.

"మధుకర్ కి చిన్నప్పటి నుంచి ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా?" అడిగాడు త్రిలోక్.

"లేవు బాబు!... వాడికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు!!"

"అతను చనిపోడానికి ముందు ఎందుకు లీవ్ పెట్టాడో మీకు తెలుసా?"

"తెలియదు, మధుకర్ ఉద్యోగం లో చేరిన తర్వాత నా దగ్గరకి ఎక్కువ వచ్చేవాడు కాదు"

"అవునా, మరి మధుకర్ ఇంటికి వెళ్ళే దారిలో ఉన్న సిసి టివి ఫుటేజ్ లో నేను చెక్ చేసినప్పుడు మీ కార్ అటుగా వెళ్ళినట్లు ఉంది?" అడిగాడు త్రిలోక్.

"అదా!! మా అల్లుడు చనిపోవడానికి 15 రోజుల ముందు, వాడిని కలుద్దాం అని ఇంటికి వెళ్ళా, కానీ అక్కడికి వెళ్ళే సరికే మధు బిజీగా ఉన్నాడు, ఏదో కేస్ గురించి ఒక అమ్మాయితో మాట్లాడుతూ, నన్ను పట్టించుకోలేదు కూడా... ఇక నాకు ఏమీ తోచక వెంటనే అక్కడ నుంచి బయలుదేరాను" అందావిడ.

"మధుకర్ చనిపోయినరోజు మీరు ఎక్కడ ఉన్నారు"

"ఎక్కడ ఉంటాను ఇంట్లోనే"

"బిడ్డ చనిపోతే కనీసం చూడటానికి కూడా వెళ్ళలేదు? ఎందుకు?" అడిగాడు త్రిలోక్.

ఆవిడ ఒక్క క్షణం ఆలోచించి, "తనని ఆ స్థితిలో చూసి తట్టుకోలేను గనుక!"

"తన స్థితిని, పరిస్థితిని బిడ్డ విషయంలో తల్లి ఎప్పుడూ ఆలోచించదు, నిజం చెప్పండి" అన్నాడు త్రిలోక్,

"నిజం! అందుకే వెళ్ళలేదు"

"మధుకర్ చనిపోయి నేటికి సరిగ్గా ఎన్నిరోజులైంది చేతన్?" అడిగాడు త్రిలోక్.

"రెండు నెలలు దాటింది!" అందావిడ

"64 రోజులు సర్!" స్పందించాడు చేతన్.

"చెప్పండి సుమిత్ర గారు!! 64 రోజుల క్రితం మీరు ఎక్కడున్నారు?" పైకి లేస్తూ ఇంటిని పరికించి చూస్తూ అడిగాడు త్రిలోక్.

"ఇక్కడే ఇంట్లోనే ఉన్నాను"

"మీరు ఇక్కడ ఉంటే కచ్చితంగా మధుకర్ ని ఆఖరి చూపు చూడకుండా ఉండరు, మీరు చెప్పే అబద్దం ఆధారం ముందు నిలబడలేదని మీకూ తెలుసు కదా! కాబట్టి ఆలోచించి నిజం చెప్పండి.. నాకు నిజం కావాలి, నిజం మాత్రమే.." అన్న త్రిలోక్ మాటలు ఈసారి కొంచెం గంభీరంగా వినిపించాయి.

"నిజమే చెప్తున్నా!!" అందావిడ.

"సరే, ఇక మనకి తప్పదు చేతన్! ఈవిడ బ్యాంక్ డీటైల్స్ చెక్ చేయండి, ఆరోజు ఈవిడ ఎక్కడుందో? ఏం చేస్తుందో కూడా తెలియాలి? అర్థమయ్యిందా!!"

"అర్థమయ్యింది సర్! ఆరోజు చేసిన ఫోన్ కాల్స్, ఫోన్ ట్రావెల్ అయిన లొకేషన్ ఇంకా బ్యాంక్ డీటైల్స్ అంతేనా సర్" సుమిత్రకి వినిపించేలా అడిగాడు చేతన్.

సుమిత్రకి భయం మొదలైంది,

"అవన్నీ ఎందుకు? నేను ఉదయ్ కి ఫోన్ చేస్తా ఒక్క నిమిషం" అంటూ ఉదయ్ కి ఫోన్ చేయబోయింది.

"మీరెందుకు చేయడం, నేనే చేస్తా... కానీ, జరిగింది మొత్తం తెలుసుకొన్నాక" అన్నాడు త్రిలోక్.

సుమిత్ర ఆలోచనలకి ఆయువు అందట్లేదు. త్రిలోక్ మౌనంలో ప్రశ్నలు సందేహాలు దాగట్లేదు దాదాపు 15 నిమిషాల పాటు వాళ్ళున్న చోటలో నిశ్శబ్దం వర్షించింది.

"అవన్నీ అక్కర్లేదు, నేనే చెప్తా... నేను వేరే ఊరు వెళ్ళాను కానీ, అది మీ కేస్ కి సంబంధించిన విషయం కాదు బాబు!! వదిలేయండి" అంటూ కళ్ళల్లో నీళ్ళని కొంగుతో అదుముకుందావిడ.

"ముందు మీరు చెప్పండి!! అది మాకు సంబంధించిందో కాదో మేము చెప్తామ్!!" అన్నాడు చేతన్.

"చెప్తున్నా కదా వినరే, అయినా హార్ట్ ఎటాక్ వలన చనిపోయిన వాడి గురించి ఎందుకు ఇన్ని వివరాలు?" ఆవిడ కనులలో ఇంకా నీటి జాడ ఉంది.

"హార్ట్ ఎటాక్ అని మీరు అంటున్నారు కానీ, అతనిది హత్య అని మాకు సమాచారం వచ్చింది, అందుకే అడుగుతున్నాం చెప్తారా లేదా?"

సుమిత్ర నుంచి సమాధానం లేదు.

"ఒక నిజాయితీ గల పోలీసు, ఎందుకు ఎలా చనిపోయాడో తెలుసుకోవడం, ఒక వేళ అతని చావుకు ఎవరైనా కారణం అయితే వారిని శిక్షించడం మా విధి, కనుక తప్పదు మీరు చెప్పాల్సిందే.."

జవాబు ఇవ్వకుండా మౌనంగానే ఉంది సుమిత్ర,

"సరే ఆరోజు మీరు ఎక్కడికి వెళ్ళారు?"

"వేరే ఊరు"

"ఊరి పేరు చెప్పండి మేడమ్, ఇక ఓపికగా అడగలేను" గద్దించాడు త్రిలోక్.

"నెల్లూరు"

"ఎందుకు?"

"అది నా వ్యక్తిగత విషయం, చెప్తున్నా కదా చాలా దూరంలో ఉన్నాను, అందుకే మధుకర్ చనిపోయినప్పుడు రాలేకపోయా, అర్థం చేసుకోండి! వెళ్ళిరండి" అందావిడ.

"పూర్తి వివరాలు తెలిసే వరకూ, మీరు చెప్పేవరకు ఇక్కడ్నుంచి అడుగు కూడా కదలం,మా డ్యూటీ చేసుకోనివ్వండి"

"ఏంటి డ్యూటీ డ్యూటీ అంటారు? నా కుటుంబంలో లేరా పోలీసులు, వెళ్ళండి... మినిస్టర్ కొడుకు అనే కదా ఈ శ్రద్ధ, ఎందుకు ఈ మాటలన్నీ, ఈ నాటకాలన్నీ ప్రమోషన్ల కోసమా?" అందావిడ.

"చూడండి, ఎవరైనా అనుమానాస్పద స్థితిలో మరణిస్తే మేము వాళ్ళ గురించి, వాళ్ళ చావు గురించి పూర్తి వివరాలు, ఆధారాలతో సహా పట్టుకుని నిర్ధారించుకుని గానీ, కేస్ క్లోజ్ చేయం., అది మినిస్టర్ కొడుకు అయినా, మామూలు మనిషి అయినా, పోలీసు అయినా, పేదవాడు అయినా, ధనికుడు అయినా, ఎవరైనా సరే,. మా పని తీరు మారదు" అరిచినట్లుగా చెప్పాడు త్రిలోక్.

"అవునా!! నిజమా? నేను పెంచిన బిడ్డ గురించి ఇన్ని అడుగుతున్నారే, మరి నేను కన్న బిడ్డ, నా పెద్ద కొడుకు రఘురాం చనిపోయినప్పుడు ఏమయ్యారు మీ పోలీసులు?"

"ఏంటి!!!" అన్నాడు త్రిలోక్.

అడగక పోయినా చేతన్ ది కూడా ఇదే ప్రశ్న.

"అవును.. నా కొడుకు రఘురాం చనిపోయాడు. వాడు కూడా ఇన్స్పెక్టర్ నే.. నెల్లూరు లో, వాడు చనిపోయి నేటికి నాలుగు నెలలు అయ్యింది, వాడిది హత్య అని నేను అన్నప్పుడు, కాదు యాక్సిడెంటల్ డెత్ అని మీ పోలీసులు నాతో వాదించారు, అంతెందుకు నా బిడ్డ ఉదయ్ కూడా నా మాట పట్టించుకోలేదు. ఈ మధుకర్ సిన్సియర్ పోలీసు కదా వాడిని ఎన్ని సార్లు అడిగానో తెలుసా వాడు కూడా పట్టించుకోలేదు.. మరి వాడి మరణం గురించి నాకు సందేహం ఉంది మీరు చేస్తారా ఎంక్వయిరీ, చెప్పండి" రోదిస్తూ స్పందించిందావిడ.

"అందుకేనా మీరు నెల్లూరు వెళ్ళింది!?"

"అవును అందుకే!"

"అతను ఎలా చనిపోయాడు?"

"ట్రైన్ లో నుంచి పడి!!"

"మరి అది హత్య ఎలా అవుతుంది??"

"ఎందుకు కాకూడదు?!"

"సరే సుమిత్ర గారు, మీరే చెప్పండి ట్రైన్లో నుంచి పొరపాటున పడి ఉండచ్చు కదా?"

"మీరు ఇలా అంటారని నాకు తెలుసు ఆఫీసర్, ACP కదా మీరు, పైగా క్రైమ్ బ్రాంచ్.. నేను నా కొడుకు పని చేసిన స్టేషన్ లో ఒక కానిస్టేబుల్ కి డబ్బు ఇచ్చి కనుక్కున్నాను, ఆరోజు వాడిని రైల్వే స్టేషన్లో దింపింది ఆ కానిస్టేబులే, కారులో వెళ్తున్నప్పుడు రఘురాం, ఎవరితోనో నువ్వు B1 లోనే ఉండు వస్తున్నా అన్నాడట... అంటే ఏంటి అర్థం? అక్కడ ఎవరో ఉన్నారనే కదా?"

"అంటే అక్కడ ఉన్న వాళ్ళే మీ కొడుకుని చంపారనా.. మీ అనుమానం?!"

"అవును!" అంది సుమిత్ర

"ఒకవేళ అతనే పడిపోయి ఉండచ్చు కదా?"

"లేదు, వాడికి రైలు ప్రయాణాలు నచ్చవు, జీవితం మొత్తంలో ఒకటి రెండు సార్లు మాత్రమే రైలు ఎక్కాడు., ప్రైవసీ లేకుండా ఉండలేడు... కార్ లో తప్ప ప్రయాణించడు" అందావిడ.

"ఈ విషయం ఉదయ్ కి చెప్పచ్చు కదా?"

"ఎలా చెప్పను?, నా అంతట నేను వెళ్ళి రెండు నెలలు తిప్పలు పడితే ఈ వివరాలు తెలిసాయి... తీరా తెలుసుకుని తిరిగి వచ్చే లోపు మధుకర్ చనిపోయాడు, మధుకర్ ఉదయ్ కి చాలా మంచి మిత్రుడు ఇద్దరూ కలిసే చదువుకున్నారు, ఒకేచోట పెరిగారు అందుకే రఘురాం కంటే మధుకర్ నే వాడు ఎక్కువ ఇష్టపడే వాడు, వాడు చనిపోయాక చాలా రోజులు మామూలు మనిషి కాలేదు. ఇప్పుడిప్పుడే కోలుకున్నాడు. అందుకే ఇంకా అడగలేదు"

"సరే సుమిత్ర గారు, మీ దగ్గర డబ్బు తీసుకుని సాయం చేసిన కానిస్టేబుల్ నెంబర్ ఇంకా, రఘురాం నెంబర్ ఇవ్వండి.. నేను వివరాలు కనుక్కుంటా" అన్నాడు త్రిలోక్.

"సరే!!" అంటూ ఆవిడ వివరాలు త్రిలోక్ కి ఇచ్చింది.

"మీరు ఇప్పుడే ఉదయ్ తో చెప్పకండి! నాకు ఒక 15 రోజులు టైమ్ ఇవ్వండి, నేను ఇన్వెస్టిగేట్ చేసి చెబుతా!" అని చెప్పి బయటకి నడిచాడు త్రిలోక్.

★★★

సుమిత్ర ఇంటికి దగ్గర్లో ఉన్న హోటల్ గీతా రీజన్సీ లో ఫుడ్ ఆర్డర్ చేసిన 15 నిమిషాలు తర్వాత,

"సర్!! మీరు మధుకర్ ఇంటికి వెళ్ళే దారిలో సిసి కెమెరాలు చెక్ చేశారా?..."

"లేదు చేతన్!! క్లూ ఏదైనా దొరుకుతుందని, ఒక అబద్దపు సిపాయిని ఆలోచనగా కదిల్చా అంతే"

"అనుకున్నాను సర్, కానీ మనం మన పని పక్కన పెట్టేస్తే ఎలా... కృతి ఆ మను దగ్గర ఉంది సర్, మనం ఇవన్నీ డీల్ చేసుకుంటూ పోతే ఎలా?" అన్నాడు చేతన్.

"లేదు చేతన్, ఇప్పుడు మనం ఆ కేస్ డీల్ చేయడం లేదు, దొరికిన వివరాలు కలెక్ట్ చేసి మన దగ్గర ఉంచుకుంటే తర్వాత ఆ కేస్ సంగతి చూడచ్చు, ఉదయ్ వరకు ఈ ఇన్ఫర్మేషన్ వెళ్ళకుండా ఆపాను అంతే" అన్నాడు త్రిలోక్.

"ఓహ్!! అలా ఐతే ఓకే సార్! కానీ, మనం ఇక్కడికి ఒకటి తెలుసుకోవడానికి వస్తే ఇంకొకటి తెలిసింది, మధుకర్ గురించి కదా మనకి తెలియాలి" అని చేతన్ అడుగుతుండగా ఆర్డర్ చేసిన ఫుడ్ తీసుకొచ్చాడు వెయిటర్...

"నాకు ఆకలిగా లేదు, నువు తినేయ్ చేతన్" అని చెప్పాడు త్రిలోక్.

చేతన్ త్రిలోక్ స్థితిని అర్థం చేసుకుంటూ, "సర్!! కొంచమైనా తినండి" అన్నాడు. వద్దన్నట్లు సైగ చేశాడు త్రిలోక్.

వెయిటర్ సర్వ్ చేసి వెళ్ళిన ఐదు నిమిషాల తర్వాత త్రిలోక్ మాట్లాడుతూ,

"ఇక్కడికి రావడం వలన మనకి రెండు విషయాలు తెలిసాయి చేతన్!! ఒకటి ఈవిడకి మధుకర్ చావుకి ఎటువంటి సంబంధం లేదు, పైగా ఈవిడకు ఆ కేస్ వివరాలు కూడా తెలియవు, బహుశా రఘురాం గురించి మధుకర్ పట్టించుకోకపోవడం వలన ఈవిడకి మధుకర్ కి మధ్య మాటా మాటా పెరిగి ఉంటాయి... ఎంతైనా కన్న బిడ్డ కదా!!"

"మరి రెండో విషయం సర్!!" అడిగాడు చేతన్,

"రెండవది మధుకర్ చనిపోక ముందు ఒక అమ్మాయి ఏదో కేస్ గురించి మాట్లాడటానికి మధుకర్ ఇంటికి వచ్చింది. మధుకర్ బిజీ! సుమిత్ర గారితో కూడా మాట్లాడలేనంత బిజీ!!... అంత బిజీ అయ్యేంత కేస్ గురించి మాట్లాడటానికి ఓ అమ్మాయి వచ్చింది!!!"

"అంటే, ఆ అమ్మాయి ఏదైనా చేసి ఉండచ్చా!?"

"ఆ అమ్మాయి చేసి ఉండచ్చు లేదా ఆ అమ్మాయికి అప్పుడు మధుకర్ లాంటి నిజాయితీగల పోలీసు సాయం అవసరం అయ్యుండచ్చు!!" అని చేతన్ కి చెప్పి... వెయిటర్ ని పిలిచి, "ఒక స్ట్రాంగ్ కాఫీ పట్టుకురా బాబు!" అని చెప్పాడు త్రిలోక్.

చేతన్ నవ్వాడు...

"ఏమైంది చేతన్ నవ్వుతున్నావ్..."

"ఉదయం నుంచి మంచి నీళ్ళు కూడా ముట్టని మా సర్!! కాఫీ తాగుతూ ఆలోచించడానికి రెడీ అయ్యారంటే ఏదో తీగ దొరికినట్లుంది..." అన్నాడు..

త్రిలోక్ చేతన్ ని చూసి సన్నగా నవ్వాడు...

కాఫీ కవాతు చేసుకుంటూ వచ్చింది., కొద్ది సేపటికి కప్పు ఖాళీ అయ్యింది.

త్రిలోక్ మళ్ళీ మాట్లాడుతూ... "ఆ అమ్మాయికి అప్పుడు మధుకర్ లాంటి నిజాయితీగల పోలీసు సాయం అవసరం అయ్యుండచ్చు.." అని మళ్ళీ అన్నాడు.

"సర్ !! అంటే...?"

"అర్థమయ్యిందా!!"

"యెస్ సర్!! ఇప్పుడే బల్బ్ వెలిగింది... బహుశా ఆ అమ్మాయి మను అనా?!!..."

"అవును చేతన్! అవును!! మధుకర్ దగ్గర మనుకి కావలసిన ఇన్ఫర్మేషన్ గానీ, లేదా ఇంకేదైనా వస్తువు లాంటివి ఉండి ఉండచ్చు, కాబట్టే అతని చావు గురించి తెలుసుకోవాలనుకుంటూ ఉండచ్చు, అందుకే ఆ మను కి పోలీసు సాయం అవసరం అయ్యింది, అదీ మధుకర్ లాంటి సిన్సియర్ పోలీసు అవసరం.." అని చేతన్ కి చెప్పి బిల్ తో పాటు బిల్లంత టిప్ ఇచ్చి బయటకి కదిలి,

"దొరికిన తీగతో డొంక లాగుదాం పదా!!" అంటూ బైక్ స్టార్ట్ చేశాడు త్రిలోక్.

అలా బయలు దేరిన ఇద్దరూ మార్గ మధ్యంలో ఒక కొత్త ఫోన్, ఇంకా సిమ్ కార్డ్ తీసుకుని త్రిలోక్ ఇంటికి చేరుకున్నారు.

తీసుకున్న కొత్త సిమ్ కార్డ్ ని కొత్త ఫోన్ లో వేసి మనుకి కాల్ చేశాడు త్రిలోక్.

"చెప్పు త్రిలోక్?" అంది మను ఫోన్ లిఫ్ట్ చేయగానే,

"నేను కాల్ చేస్తాను అని ఊహించావా?" అడిగాడు త్రిలోక్.

"ఇంకెవరికీ ఈ నెంబర్ తెలియదు, చెప్పు ఏంటి విషయం" అంటూ మను మాటలు వినిపించాయి.

"మధుకర్ దగ్గర నీకు సంబంధించిన ఎటువంటి ఇన్ఫర్మేషన్ లేదు" మను అడగకుండానే చెప్పాడు త్రిలోక్.

మను ఒక నవ్వు నవ్వి... "ఉండేది కానీ ఇప్పుడు లేదు... ఎందుకంటే మధుకర్ చనిపోయాడు కాబట్టి"

“అంటే!!?” అన్నాడు త్రిలోక్.

“అంటే నాకు కావల్సిన ఇన్ఫర్మేషన్ మధుకర్ మైండ్లో ఉందని అర్థం, అతని దగ్గర ఉన్న వస్తువుల్లో కానీ, కాగితాల్లో గాని దాచిన ఇన్ఫర్మేషన్ కాదు అది...”

“మధుకర్ కి తెలుసు అని అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నావ్? మను”

మను స్పందించలేదు.

“చెప్పు మను?, జరిగింది వివరంగా చెప్తే కదా తెలిసేది”

“కృతి బాగానే ఉంది త్రిలోక్, నేను చెప్పిన పని ఎంతవరకు వచ్చింది”

“నేను అడుగుతున్నది ఏంటి? నువ్వు మాట్లాడుతున్నది ఏంటి? మధుకర్ దగ్గర నీకు కావల్సిన ఇన్ఫర్మేషన్ ఉంది అని నువ్వు అంత గట్టిగా ఎలా చెప్తున్నావ్, అసలు మధుకర్ చనిపోవడానికి ముందు నువ్వు ఎందుకు అతనిని కలిశావ్?”

“నువ్వు అడిగింది అర్థమైంది, అర్థమైనా స్పందించలేదు అంటే సమాధానం చెప్పను అని అర్థం. మధుకర్ ని కలిసింది నేనా కాదా అనే సందేహం నీకు కలిగింది అంటే ఆరోజు అక్కడ నేను ఉన్నప్పుడు మధుకర్ ఇంటికి వచ్చిన పెద్దావిడని మీరు కలిసి ఉండాలి, గుడ్ వర్క్ ఏసిపి వెరీ గుడ్ బాగానే గెస్ చేశావ్”

“ఒప్పుకున్నావ్ కదా అలా రా దారికి, మధుకర్ ని ఎందుకు కలిశావ్?”

“అది నీకు అనవసరం”

“అవునా సరే కానివ్వు, కృతిని అడ్డుపెట్టుకుని ఇదంతా చేయాలని నువ్వు అనుకుంటున్నావ్, నిన్ను ఎలాగైనా పట్టుకుని మధుకర్ చావుకి కారణం తెలుసుకోవాలని అతని బంధువులు అనుకుంటున్నారు.. నేను పై అధికారుల నిర్ణయాలకి లోబడే పనిచేయాల్సి ఉంటుంది”

“అయితే ఇప్పుడేమంటావ్, నీ కూతుర్ని వదులుకుంటావా?”

“లేదు కానీ ఇప్పుడు నాకు రెండే మార్గాలు ఉన్నాయి. ఒకటి నా వృతి రీత్యా నా కూతురికన్నా ముందు నిన్ను పట్టుకోవడమే ముఖ్యం అని నిర్ణయించుకుని నేను పని చేయడం, లేదంటే రెండవది నేనే నిన్ను పట్టుకుంటా అని వారికి అబద్దం చెప్తూ నీకు సహాయపడటం”

"రెండిట్లో ఏది ఎంచుకుంటున్నావ్?" అంది మను.

"నువ్వు నాకు జరిగింది జరిగినట్లుగా చెపితే రెండవది ఎంచుకోవడానికి ఆస్కారం ఉంటుంది, లేదంటే"

"ఇప్పుడు నీ కూతురు నా దగ్గర ఉంది, నేను చెప్పింది చేస్తేనే తను ప్రాణాలతో బయటపడుతుంది"

"మనూ..., ఒక చిన్న విషయం ఆలోచించు, మందు కనుక్కోవాలంటే రోగం తెలియాలి, అలాగే నీకు కావల్సిన సమాచారం తెలియాలన్నా లేక మధుకర్ చావుకి కారణం తెలియాలన్నా ముందు దానికి సంబంధించిన ప్రతి విషయం నాకు తెలియాలి" అని చెప్పాడు త్రిలోక్.

"నేను మళ్ళీ ఫోన్ చేస్తా ఏసిపి" అని చెప్పి ఫోన్ కట్ చేసింది మను.

పక్కనే ఉన్న ఇన్స్పెక్టర్ చేతన్ ని చూస్తూ...

"ఇంకాసేపట్లో మను ఫోన్ చేస్తుంది చేతన్, ఈలోపు మనం మధుకర్ కేస్ ఫైల్ మరొక్క సారి చూద్దాం" అని త్రిలోక్ చెప్పడంతో, చేతన్ ఇంకా త్రిలోక్ కేస్ ఫైల్ స్టడీ చేస్తూ కూర్చొన్నారు.

★★★

15 నిమిషాల తర్వాత ఫోన్ చేసింది మను.

"ఏసిపి, నేను నీకు జరిగింది చెప్తా... కానీ పూర్తి వివరాలు కాదు" అంది మను.

"నువ్వు నాకు జరిగింది పూర్తిగా చెప్పకుంటే నేను నీకు సహాయం చేయలేను మను" అన్నాడు త్రిలోక్.

"పూర్తిగా చెప్పాల్సిన అవసరం ఏముంది త్రిలోక్, ఒక్కసారి ఆలోచించు నీతి చెప్పడం కోసం కథ మొత్తం చెప్పడం కంటే సమయం లేనప్పుడు నీతి మాత్రం ఓ సూక్తిగా చెప్తే సరిపోతుంది"

"అయితే ఇప్పుడు ఏమంటావ్, పూర్తిగా ఏం జరిగిందో మాత్రం చెప్పను అంటావ్ అంతేనా?"

"కేస్ సాల్వ్ చేయడానికి నీకు అవసరమయ్యేవి మాత్రమే చెప్తా అంటున్నా, అయినా నీ కుతూరు నా దగ్గర ఉన్నా నీ గొంతు పెరగడం నీకు శుభసంకేతం కాదనుకుంటా ఏసిపి"

"సరే మను, చెప్పు... మధుకర్ హత్య చేయబడ్డాడు అని ఎలా చెప్తున్నావ్?"

"ప్రతి మనిషి శరీరంలో సోడియం, పొటాషియం, కాల్షియం, ఐరన్ లాంటి లవణాలు అన్నీ ఉంటాయి... నిజానికి అవన్నీ మనకి మేలు చేశావే మితంగా ఉన్నాడు. కానీ వాటిలో కొన్నిటి శాతం పెరిగితే మాత్రం..." అని చెప్పి ఆపింది మను.

"పెరిగితే మాత్రం... ఏంటి? పెరిగితే ఏంటి?" అడిగాడు త్రిలోక్.

"మధుకర్ చనిపోయే ముందు బ్లడ్ టెస్ట్ చేశారు, దాని ఆధారంగానే మధుకర్ ది సహజ మరణం అని కూడా నిర్ధారించారు... ఇంతకీ ఆ రిపోర్ట్స్ మీకు దొరికాయా?"

"దొరికాయి" అన్నాడు త్రిలోక్ చేతిలోకి బ్లడ్ రిపోర్ట్స్ తీసుకుంటూ.

"కానీ మధుకర్ చనిపోవడానికి సరిగ్గా నాలుగు రోజులు ముందు మధుకర్ ఒక చోట బ్లడ్ డొనేట్ చేశాడు, అతని పరిధిలోని పిఎస్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ జానీ కి యాక్సిడెంట్ ఐతే రక్తం ఇచ్చాడు"

"చేస్తే ఏమైంది, అందులో తప్పేముంది"

"ఏమీ లేదా ఏసిపి, ఒక్క సారి ఆలోచించు... సరిగ్గా ఆలోచించి నీకు అప్పటికి సందేహం రాకపోతే నాకు ఫోన్ చెయ్" అని చెప్పి కాల్ కట్ చేసింది మను.

★★★

"ఏమైంది సర్?" అడిగాడు చేతన్.

"మధుకర్ చనిపోవడానికి ముందు హెడ్ కానిస్టేబుల్ జానీ అనే అతనికి బ్లడ్ డొనేట్ చేసాడట"

"అవునా సర్!! అయినా చేస్తే ఏమవుతుంది?" అడిగాడు చేతన్

"ఏమవుతుంది అనేది తెలియాలి అంటే అసలు మధుకర్ చావుకి రక్తంలో ఉండే సోడియం, పొటాషియం, కాల్షియం, ఐరన్ వంటి లవణాలకి ఏంటి సంబంధం అనేది తెలియాలి" అన్నాడు త్రిలోక్.

"మీకు తెలిసిన డాక్టర్ ఉంటే, ఫోన్ చేయచ్చుగా సర్" అడిగాడు చేతన్,

"అప్పుడే వద్దు ఒక్క నిమిషం" అన్నాడు త్రిలోక్.

కొద్దిసేపు ఆలోచించి "ఆఖరిగా చేసిన బ్లడ్ టెస్ట్ రిపోర్ట్ ఇది, మధుకర్ చనిపోయింది ***అరిథిమియాస్*** అనే వ్యాధి వలన అని ఉంది, అది గుండె జబ్బు అని ఉంది ఇక్కడ, గుండె జబ్బు ఉంటే రక్తం డొనేట్ చేయలేరు కదా" అన్నాడు త్రిలోక్.

“మరి జానీకి రక్తం ఎలా ఇచ్చారు సర్”

“ఓహ్, ఐతే అలా జరిగిందన్నమాట” అంటూ తనకి తెలిసిన డాక్టర్ కి ఫోన్ చేశాడు త్రిలోక్. చేతన్ కేస్ ఫైల్ చూస్తూ కూర్చున్నాడు, త్రిలోక్ ఒక 5 నిమిషాల పాటు మాట్లాడి కాల్ కట్ చేశాడు.

“ఏం తెలిసింది సర్?” అడిగాడు చేతన్,

“ఒక్క నిమిషం!” అంటూ బ్లడ్ రిపోర్ట్స్ ఫోటోలు తీసి డాక్టర్ కి పంపించాక, మళ్ళీ డాక్టర్ కి ఫోన్ చేసి ఆశ్చర్యపోతూనే డాక్టర్ తో మరొక 15 నిమిషాలు మాట్లాడి కాల్ కట్ చేసాడు త్రిలోక్.

“మధుకర్ చనిపోయింది హైపర్ కలేమియా అనే ఒక వ్యాధి వలన అట, ఆ వ్యాధి ఉన్న వారికి రక్తంలో పొటాషియమ్ శాతం చాలా ఎక్కువ ఉంటుందట, అది క్రమేపీ పెరిగి పెరిగి గుండెపోటుకి దారి తీస్తుందట... ఇలా సివియర్ గా మారే ఈ స్థితినే అరిథిమియాస్ అని అంటారట” అని చెప్పాడు త్రిలోక్.

“అయినా అది కూడా అనారోగ్య కారణమే కదా! సర్?”

“కానీ ఇంకేదో జరిగింది చేతన్ లేకపోతే తను అంత గట్టిగా చెప్పదు, అది మనుని అడిగితే గాని తెలియదు” అంటూ మనుకి కాల్ చేశాడు త్రిలోక్.

“చెప్పు త్రిలోక్, మధుకర్ ఎలా చనిపోయాడో తెలిసిందా?”

“ఎలా చనిపోయాడో తెలిసింది కానీ ఒక్క విషయం అర్థం కాలేదు”

“ఏంటది?”

“మధుకర్ హైపర్ కలేమియా సివియర్ అవడం వలన చనిపోయాడట, అది అనారోగ్య రీత్యా సంభవించిన మరణమే కదా!!!, హత్య ఎలా అవుతుంది?”

“మను గట్టిగా నవ్వి, మధుకర్ కి క్రితం ఎలాంటి అనారోగ్యాలు లేవు, కావాలంటే జనరల్ హెల్త్ చెకప్ చేసినప్పుడు ఇచ్చిన బ్లడ్ రిపోర్ట్స్ చూడండి” అంది మను.

“అంటే ఏంటి అర్థం?” అన్నాడు త్రిలోక్.

“పొటాషియం లెవల్ ఉన్నట్టుండి పెరిగింది, అది ఎలానో తెలిస్తే సరిపోతుంది” అంది మను.

“అది ఎలా తెలుస్తుంది?”

“నిజానికి పోస్ట్ మార్టం చేస్తే దొరికేది, కానీ చేయలేదు కాబట్టి తెలియలేదు. కానీ ఒక్కటి మాత్రం నిజం మధుకర్ ని ఎవరో కావాలనే ఆ స్థితికి తీసుకొచ్చారు అతనిని ఎవరు, ఫోలో అయ్యారో, ఎవరెవరు కాంటాక్ట్ అయ్యారు తెలిస్తే ఎవరు చంపారో ఎందుకు చంపారో తెలుస్తుంది” అని చెప్పి ఫోన్ కట్ చేసింది మను.

“ఈ మను ఏం చదివిందో తెలియడం లేదు మొత్తానికి మధుకర్ ని ఎవరో హత్య చేశారని ఒప్పుకోక తప్పేలా లేదు” అన్నాడు త్రిలోక్.

“అదేంటి సర్ ఉన్నట్టుండి మనుని పొగుడుతున్నారు, అసలు ఏం తెలిసింది?” అడిగాడు చేతన్.

“మధుకర్ కి చనిపోక ముందు వరకూ అతనికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవట, తన దగ్గర క్రితం జనరల్ చెకప్ లో చేయించిన బ్లడ్ రిపోర్ట్స్ ఉన్నాయట, కాబట్టి మధుకర్ ది హత్యే అంటుంది” అని చెప్పాడు త్రిలోక్.

చేతన్ కూడా మాట్లాడేదేమీ లేక మౌనంగా ఉండిపోయాడు.

“అది సరే ముందు కృతి ఎలా ఉందో కనుక్కుంటా” అంటూ త్రిలోక్ మళ్ళీ మనుకి కాల్ చేశాడు.

“చెప్పు త్రిలోక్”

“నేను నా కురురితో మాట్లాడాలి?”

3 నిమిషాల మౌనం తర్వాత... స్పందన లేకపోవడంతో

“హలో?” అన్నాడు త్రిలోక్.

“నాన్నా...” అంటూ అవతలి వైపు నుంచి కృతి మాటలు వినిపించాయి.

“ఎలా ఉన్నావు కృతి తను నిన్ను ఇబ్బంది పెట్టడం లేదు కదా?” అడిగాడు త్రిలోక్.

“లేదు నాన్నా... నన్ను బాగానే చూసుకుంటుంది కానీ నిన్ను అమ్మని చూడాలనిపిస్తుంది” అంది కృతి.

“ఇంకొద్ది రోజులే కృతి, నాన్న నీ దగ్గరకి వస్తాడు” అంటూ కృతి దగ్గర నుంచి ఫోన్ తీసుకుని,

“విన్నవుగా నీ కూతురి మాటలు, మధుకర్ ని చంపింది ఎవరో కనుక్కో...” చెప్పింది మను.

“....................” కాల్ కట్ చేశాడు త్రిలోక్.

"మధుకర్ కాల్ డీటైల్స్ తెప్పిస్తే ఏదైనా ఉపయోగం ఉంటుందా సర్" అడిగాడు చేతన్.

"ఉంటుంది, కానీ అంతకంటే మేలైన మార్గం ఏదైనా ఉంటే బెటర్" ఆలోచిస్తూ అన్నాడు త్రిలోక్.

"అంతకంటే మేలైన మార్గం ఏముంటుంది సర్"

"మామూలుగా చనిపోయింది ఒక అవినీతిపరుడు అయితే, ఎవరో పగ పట్టి ఇదంతా చేసి ఉంటారు అనుకోవచ్చు కానీ ఇక్కడ అలా జరగలేదు. మధుకర్ సిన్సియర్... అతని అక్కౌంట్ డీటైల్స్ అన్నీ పర్ఫెక్ట్ గా ఉన్నాయి. అంత సిన్సియర్ ఆఫీసర్ ని చంపాల్సిన అవసరం తప్పు చేయకపోయినా శిక్ష పడ్డ ఒక మంచి వాడికి, లేదా తప్పించుకోవాలి అనుకుంటున్న ఒక నేరస్తుడికి మాత్రమే ఉంటుంది" అన్నాడు త్రిలోక్.

"అర్థమైంది సర్, మధుకర్ గారు డీల్ చేసిన కేస్ వివరాలు, అందులో అరెస్ట్ చేయబడ్డ వాళ్ళ వివరాలు సేకరిస్తా" అన్నాడు చేతన్.

"థాంక్యూ చేతన్, నువ్వు ఆ పని మీద ఉండు.. నేను మరో మార్గం ఏదైనా ఆలోచిస్తా మధుకర్ చావు గురించి పూర్తిగా తెలుసుకోవడానికి"

చేతన్ బయటకి వెళ్ళగానే త్రిలోక్ ఆలోచిస్తూ మధుకర్ బ్యాంక్ డీటైల్స్ మరొక్క సారి చెక్ చేశాడు... రీసెంట్ గా చేసిన ట్రాన్సాక్షన్ లో ఒక ట్రాన్సాక్షన్ ట్రైన్ టికెట్ బుక్ చేయడానికి చేసిందిలా కనిపించిది.

అసలు ఎక్కడికి వెళ్ళిఉంటాడు అతను చనిపోవడానికి ముందు అనుకుంటూ ఆలోచనలో పడ్డాడు. క్రితం మధుకర్ ది సహజ మరణం అనుకున్నాడు కాబట్టి త్రిలోక్కి ఆలోచించాల్సిన స్థితి రాలేదు. కానీ ఇప్పుడు అతనిది హత్య అనే అనిపిస్తుంటే ఆలోచించకుండా ఉండలేకపోయాడు. వెంటనే తన స్నేహితుల్లో స్టేట్ బ్యాంక్ లో పని చేసే గౌతమ్ కి ఫోన్ చేశాడు.

"హలో త్రిలోక్" ఫోన్ లిఫ్ట్ చేశాడు గౌతమ్.

"చిన్న హెల్ప్"

"తెలుసురా, కేస్ గురించే కదా! అక్కౌంట్ నెంబర్ చెప్పు"

"త్రిలోక్ అక్కౌంట్ నెంబర్ చెప్పి, ఈ అక్కౌంట్ నెంబర్ హోల్డర్ 70 రోజుల ముందు ఒక ట్రైన్ టికెట్ బుక్ చేశాడు. ఆ టికెట్ చార్జ్ చూస్తే రాష్ట్రం దాటినట్లే అనిపిస్తుంది. అతను యూజ్ చేసిన ఎటిఎం లొకేషన్ చెక్ చేసి మన రాష్ట్రం దాటి బయటికి వెళ్ళాడో లేదో చెప్పగలవా" గౌతమ్ చెక్ చేసి, "నీ అనుమానం నిజమే న్యూ ఢిల్లీ వెళ్ళాడు, ఈ అక్కౌంట్ హోల్డర్ మధుకర్" అన్నాడు.

"ఢిల్లీ నా?"

"అవును అతను అమౌంట్ డ్రా చేసిన ఏటిఎం లొకేషన్ అదే"

"థాంక్స్ రా గౌతమ్, మళ్ళీ కాల్ చేస్తా" అని చెప్పి ఫోన్ కట్ చేశాడు. కట్ చేసి ఢిల్లీ ఎందుకు వెళ్ళి ఉంటాడు అని ఆలోచించడం మొదలు పెట్టాడు.

❀ ❀ ❀

సరిగ్గా నాలుగు గంటలు గడిచాక చేతన్ తిరిగివచ్చాడు.

"చెప్పు చేతన్"

"ఉపయోగం లేదు సర్, మధుకర్ గారు డీల్ చేసిన కేసులన్నీ క్లోజ్ అయినవే ఉన్నాయి, వాటిలో అనుమానాస్పదంగా ఏమీ లేవు"

"అవునా! అది సరే కానీ మధుకర్ న్యూ ఢిల్లీ వెళ్ళినట్లు మన దగ్గర ఏదైనా ఇన్ఫర్మేషన్ ఉందా"

లేదు సర్ అని చేతన్ చెప్పి ముగించేలోపు, చేతన్ ఫోన్ రింగయ్యింది.

ఫోన్ లిఫ్ట్ చేసి, “చెప్పు భరత్” అన్నాడు చేతన్. 5 నిమిషాలు గడిచాక ఒకే భరత్ థాంక్యూ అంటూ ఫోన్ కట్ చేశాడు.

"సర్, చిన్న లీడ్....” అన్నాడు చేతన్.

“మధుకర్ గురించా” అడిగాడు త్రిలోక్ ఆతృతగా.

“అవును సర్, మధుకర్ చనిపోడానికి ముందు నెలలో ఒక అమ్మాయి స్టేషన్ కి వచ్చిందట, ఆ అమ్మాయితో దాదాపు గంట సేపు మాట్లాడిన తర్వాత పంపించేసారంట”

"ఏం కేస్ అది"అన్నాడు త్రిలోక్.

"కేస్ గురించి పూర్తి వివరాలు తెలియవు సర్, అమ్మాయి పేరు మాత్రం శ్లోక అట, భరత్ వాళ్ళ ఊరు ఎడ్లపాడు దగ్గరే ఉంటుందట"

"మరి ఇప్పుడు ఆ కేస్ ఎవరు డీల్ చేస్తున్నారు"

"ఆ కేస్ ఎవరూ డీల్ చేయట్లేదు సర్" అన్నాడు చేతన్.

త్రిలోక్ నవ్వుతూ "అంటే ఆ అమ్మాయి మధుకర్ దగ్గరకి కంప్లయింట్ ఇవ్వడానికి రాలేదు"

“అయ్యుండచ్చు సార్ ఖచ్చితంగా తెలియదు” అన్నాడు చేతన్.

“ఆ అమ్మాయి ఒక వేళ కంప్లయింట్ ఇచ్చి ఉంటే, ఆ కేస్ సాల్వ్ అవ్వకపోతే మనకి ఫైల్ దొరకాలి! బట్ దొరకలేదు... ఒక వేళ కంప్లయింట్ ఇవ్వలేదు, కేస్ సాల్వ్ కాలేదు అంటే ఆ అమ్మాయి మళ్ళీ స్టేషన్ కి వచ్చి మధుకర్ ని కలవాలి కానీ రాలేదు” త్రిలోక్ అంచనాలు వేస్తూనే పద వెళ్దాం ఆ అమ్మాయి దగ్గరకి అని అడుగులు వేశాడు.

శ్లోక ఇంటికి చేరుకునే సరికి, అక్కడ ఆ అమ్మాయి ఒకతనితో మాట్లాడుతూ కనిపించింది. చేతన్ ఇంకా త్రిలోక్ దగ్గరకి చేరుకునే సమయంలో అతను శ్లోకకి ఒక బాక్స్ ఇచ్చి వెనుదిరిగాడు.

త్రిలోక్ అతనిని గమనిస్తూ శ్లోకని చేరుకున్నాడు.

“ఎవరు మీరు? ఏం కావాలి” సివిల్ డ్రస్ లో ఉన్న చేతన్ ఇంకా త్రిలోక్ లని అడిగింది శ్లోక

“నేను ఏసిపి త్రిలోక్, ఒక చిన్న ఇన్ఫర్మేషన్ కోసం వచ్చాం”

“కూర్చోండి” అంది శ్లోక కుర్చీలు పక్కకి జరుపుతూ.

త్రిలోక్ తన షర్ట్ సరిచేసుకుంటూ దగ్గాడు.

“ఒక గ్లాస్ వాటర్” అడిగాడు చేతన్.

“శ్లోక వంటగదిలోకి అడుగులేసింది”.

త్రిలోక్ పైకి లేచి ఇంటిని పరికించి చూడటం మొదలు పెట్టాడు. గోడ మీద కొన్ని ఫోటోలు వాటి పక్కన కొన్ని షీల్డ్ లు కనిపించాయి. ఫోటోలు శ్లోక ఫ్యామిలీ ఫోటోలు... షీల్డ్ ల గురించి చూడబోయేలోపు శ్లోక వచ్చేసింది.

చేతన్ మంచి నీళ్ళ గ్లాస్ చేతికి తీసుకుని పక్కన పెట్టాక, త్రిలోక్ మాట్లాడుతూ..

“ఈ షీల్డ్ లు ఏంటి” అడిగాడు

“ఇవి హిల్ క్లైంబింగ్ లో గెలిచినందుకు వచ్చిన బహుమానాలు” చెప్పింది శ్లోక.

“ఓహ్ , ఓకే... మీకు ఇన్స్పెక్టర్ మధుకర్ గుర్తున్నారా” అడిగాడు త్రిలోక్.

“గుర్తున్నారు సార్, మూడు నెలల క్రితం ఆయన్ని కలిశాను” శ్లోక నోట ఎటువంటి సంశయం లేకుండా సమాధానం వచ్చింది.

“హిల్ క్లైంబింగ్ అంటే కొండలు ఎక్కడమే కదా! అందులో కూడా పోటీలు ,బహుమానాలు ఉంటాయా”

“ఉంటాయి సర్, స్టేట్ లెవల్ లో జరుగుతాయి” చెప్పింది శ్లోక.

“గుడ్, మధుకర్ మిమ్మల్ని ఎందుకు స్టేషన్కి పిలిపించారు” తనని మాటల్లో పెట్టి మళ్ళీ కేస్ వైపు మళ్లించాడు త్రిలోక్.

“అది నా స్నేహితురాలి గురించి అడగడానికి”

“ఎవరా స్నేహితురాలు”

“మనోజ్ఞ...” అంది శ్లోక.

“తన గురించి అడగడం దేనికి తనకేమైనా అయ్యిందా”

“అవును సర్, మనోజ్ఞ చనిపోయింది”

“ఎలా చనిపోయింది” అని అడుగుతూ చేతన్ వైపు చూసి తన మొబైల్ ఫోన్ చేతన్ కి ఇచ్చాడు త్రిలోక్.

“అది  నేను హిల్ క్లైంబింగ్ చేసినట్లే తను మౌంటెనీరింగ్ చేస్తుంది సర్, అలా చేస్తున్నప్పుడు చనిపోయింది... పోయిన సంవత్సరం చివర్లో”

“ఓహ్... ఓకే... తన వివరాలు ఏమైనా ఉన్నాయా మీ దగ్గర” అడిగాడు త్రిలోక్.

“ఫోటో ఉంది” అని తన ఫోన్ లో ఉన్న మనోజ్ఞ ఫోటో చూయించింది శ్లోక.

“ఇంతకీ ఎక్కడ చనిపోయింది” అడిగాడు త్రిలోక్.

“హిమాలయ పర్వతాల్లో సర్”

“అక్కడ చనిపోతే బాడీ దొరుకుతుందా” అడిగాడు త్రిలోక్.

“పడిన ప్లేస్ ని బట్టి ఉంటుంది సర్, ఆ టైమ్ లో వేరే టీమ్ వాళ్ళు పడిపోయిన చోటుకి దగ్గర్లోనే ఉన్నారు... బాడీలు దొరికాయి”

“ఎంతమంది చనిపోయారు”

“ఇద్దరు సర్, మనోజ్ఞ ఇంకా ఇంకొక అతను... అతని పేరు గుర్తురావట్లేదు”

“పర్లేదు... ఇట్స్ ఒకే, ఇక మేము వెళ్ళొస్తాం... థాంక్స్ వివరాలు చెప్పినందుకు” అంటూ పైకి లేస్తూ చేతన్ కి సైగ చేసి శ్లోక ని తీక్షణంగా చూడటం మొదలు పెట్టాడు.

“మధుకర్ గారు చనిపోయారు శ్లోక” అన్నాడు చేతన్.

శ్లోక మొహంలో భయం జాడ కోసం వెతికాడు త్రిలోక్.

“అయ్యో పాపం ఏమైంది సర్, ఎలా?” అడిగింది శ్లోక.

“ఆరోగ్యం బాగోలేక చనిపోయారు శ్లోక, మీ నెంబర్ కొంచం చెప్తారా” అడిగాడు త్రిలోక్.

“ఎందుకు సర్” అడిగింది శ్లోక..

“కంగారు పడాల్సిన అవసరం లేదు, మధుకర్ ఆఖరిగా డీల్ చేసిన కేస్ మీ స్నేహితురాలిదే అనిపిస్తుంది, ఏమైనా వివరాలు కావాల్సి వస్తే ఫోన్ చేయడానికి..” అంటూ “ఇంతకీ ఆ మనోజ్ఞ కుటుంబం ఎక్కడ ఉంటారు” అడిగాడు త్రిలోక్.

“సత్తెనపల్లి లో ఉంటారు సర్, అంటూ” తన ఫోన్ నెంబర్ చెప్పింది శ్లోక.

త్రిలోక్ ఇంకా చేతన్ తిరిగి త్రిలోక్ ఇంటికి ప్రయాణమయ్యారు. త్రిలోక్ నాగార్జున యూనివర్సిటీ దాటిన తర్వాత బైక్ పక్కన పార్క్ చేసి...

“ఈ మనోజ్ఞతో మధుకర్ కి ఏం పని, హిమాలయాలకి వెళ్లింది అంటే ఈ అమ్మాయి ఖచ్చితంగా ఢిల్లీ వెళ్ళి ఉంటుంది. అందుకే మధుకర్ ఢిల్లీ వెళ్ళాడు.. ఈ అమ్మాయి ఎలా చనిపోయిందో వివరాలు కావాలి చేతన్” ఆడిగాడు త్రిలోక్.

“సత్తెనపల్లిలో రాజీవ్ ఉన్నాడు సర్, అతనిని కనుక్కోమని చెబుదామా” అని చేతన్ అనగానే

“ఫోన్ చెయ్” అన్నాడు త్రిలోక్.

చేతన్ మనోజ్ఞ వివరాలు మొత్తం చెప్పిన తర్వాత, రాజీవ్ 30 నిమిషాల్లో ఫోన్ చేస్తా సర్ అని చెప్పి ఫోన్ కట్ చేశాడు.

* * *

30 నిమిషాలు గడిచాక ఫోన్ చేశాడు రాజీవ్.

“సర్, తను మనోజ్ఞ... తండ్రి పేరు వెంకటేశ్వర్లు, తల్లి విజయ కుమారి. చాలా మంచి ఫ్యామిలీ సర్... ఆ అమ్మాయి చనిపోయాక ఇక్కడ్నుంచి షిఫ్ట్ అయ్యారు సర్..., ప్రస్తుతం ఇక్కడ ఉండటం లేదు సర్” చెప్పాడు రాజీవ్.

“తనకి అక్క గాని, చెల్లెలు గాని ఎవరైనా ఉన్నారా” అడిగాడు త్రిలోక్.

“చెల్లి ఉంది సర్, విజయ కుమారి వాళ్ళ అన్నయ్యకి పిల్లలు లేకపోవడంతో తను వాళ్ళ దగ్గర పెరిగింది, ఆ అమ్మాయి డీటైల్స్ కావాలంటే కనుక్కుని చెప్తా సర్ ఇంకొంచం టైమ్ పడుతుంది”

“టైమ్ పట్టినా పర్లేదు రాజీవ్ కనుక్కో” అని చెప్పి కాల్ కట్ చేసి బైక్ స్టార్ట్ చేశాడు త్రిలోక్.

చేతన్ బైక్ ఎక్కి కూర్చొన్నాడు.

త్రిలోక్ స్టేషన్ కి గాని తన ఇంటికి గాని వెళ్తాడు అనుకుంటే, మళ్ళీ ఎడ్లపాడు వైపుకి బైక్ తిప్పాడు.

“మళ్ళీ ఎందుకు సర్ శ్లోక దగ్గరకి” చేతన్ ఆపుకోలేక అడిగాడు.

త్రిలోక్ సమాధానం చెప్పకుండా... "ఒక చిన్న సందేహం వచ్చింది క్లారిటీ కోసం" అన్నాడు.

శ్లోక ఇంటి ముందు బైక్ ఆపి...

"శ్లోక" అని పిలిచాడు త్రిలోక్.

శ్లోక బయటకి వచ్చింది.

"నీకు మనోజ్ఞ వాళ్ళ అమ్మ, నాన్న ఇంకా తన ఫ్యామిలీ మొత్తం తెలుసా" అడిగాడు త్రిలోక్.

"తెలుసు సర్, తను నాకు క్లోజ్ ఫ్రెండ్"

"తన కుటుంబంలో అందరి మాటలు విన్నావా... మళ్ళీ వింటే గుర్తుపడతావా" అడిగాడు త్రిలోక్.

"విన్నాను సర్... గుర్తుపడతా" అంది శ్లోక.

"చేతన్ ఒక్కసారి మనుకి ఫోన్ చెయ్" చెప్పాడు త్రిలోక్.

మనుకి ఫోన్ చేశాడు చేతన్, ఫోన్ రింగ్ అయ్యింది కాని మను లిఫ్ట్ చేయలేదు...

"ఆపద్దు, మళ్ళీ చెయ్" కొంచం గట్టిగా చెప్పాడు త్రిలోక్.

"సర్" అంటూ మళ్ళీ కాల్ చేశాడు చేతన్.

5 రింగ్స్ ముగిసిన తర్వాత ఫోన్ లిఫ్ట్ చేస్తూ

"చెప్పు ఏసిపి" అంది మను.

"మను మధుకర్ చనిపోవడానికి ముందు ఢిల్లీ వెళ్ళాడు అని తెలిసింది"

"అక్కడ ఎవరెవర్ని కలిశాడో తెలిసిందా, ఎన్ని రోజులు ఉన్నాడు... ఎక్కడ ఉన్నాడో తెలిసిందా..." అడిగింది మను. ఫోన్ మ్యూట్ లో పెట్టి...

"గుర్తు పట్టావా" అని శ్లోకని అడిగి... మ్యూట్ లో నుంచి తీశాడు త్రిలోక్.

"అభి" అంది శ్లోక..

మను ఫోన్ కట్ చేసింది.

"ఎవరీ అభి" అడిగాడు త్రిలోక్.

"అభిజ్ఞ సర్, మనోజ్ఞ చెల్లెలు" అంది శ్లోక.

త్రిలోక్ ఊపిరి పీల్చుకుంటూ మనసులోనే తలుచుకున్నాడా పేరు "అభిజ్ఞ.....!" అని.

శ్లోక నోటి వెంట అభిజ్ఞ పేరు వినగానే త్రిలోక్ ఆలోచనలో పడ్డాడు. చేతన్ శ్లోకతో మాట్లాడుతూ,

"నీ దగ్గర అభిజ్ఞ ఫోటో ఉందా" అని అడిగాడు.

"గ్రూప్ ఫోటో ఉండాలి" అంటూ శ్లోక ఇంట్లోకి నడిచింది.

"ఏమైంది సర్, అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు" త్రిలోక్ ని చూస్తూ అన్నాడు చేతన్

"నేను క్రితం డీల్ చేసిన కేస్ గుర్తొచ్చింది"

"ఏంటి సర్ అది"

"క్షేత్ర అని ఒక అమ్మాయి ఉండేది, చాలా మంచిది. కాకపోతే ఎంత మంచిదో అంత మొండిది."

"ఓహ్, అయినా ఇప్పుడు ఆవిడ ఎందుకు గుర్తొచ్చింది సర్"

"అభిజ్ఞ తీరు చూసి గుర్తొచ్చింది. అయినా అది చాలా పెద్ద కథ. ఎప్పుడైనా వీలు చూసుకుని చెప్తా, ముందు అభిజ్ఞ వాళ్ళ అమ్మా-నాన్న ఎక్కడున్నారో కనుక్కో"

చేతన్ ఫోన్ చేసి అభిజ్ఞ వివరాల కోసం కానిస్టేబుళ్ళని పంపి,

"రేపు ఉదయానికల్లా పూర్తి వివరాలు మీ ముందు ఉంటాయి సర్" అన్నాడు.

సరే అన్నట్లు తల ఊపి త్రిలోక్ బైక్ స్టార్ట్ చేశాడు.

అలా శ్లోక దగ్గర అభిజ్ఞ ఫోటో కలెక్ట్ చేసుకుని ఇద్దరూ తిరిగి ప్రయాణమయ్యారు. త్రిలోక్ చేతన్ ని ఇంటి దగ్గర దింపేసి తన ఇంటికి చేరుకున్నాడు. ఇంతలో త్రిలోక్ భార్య రూప దగ్గర్నుంచి ఫోన్ వచ్చింది.

"బాగున్నావా రూప" అడిగాడు త్రిలోక్.

"నేను బాగున్నానండి, నాలుగు రోజులుగా ఫోన్ చేస్తుంటే ఫోన్ లిఫ్ట్ చేయట్లేదు. కనీసం తిరిగి కాల్ బ్యాక్ కూడా చేయట్లేదు, ఏమైంది?" అడిగింది రూప.

"ఏమీ కాలేదు రూప, కొంచం వేరే కేస్ పనిలో పడి బిజీ అయ్యాను"

"విన్నానండీ ఎవరిదో మధుకర్ కేస్ గురించి ఇన్వెస్టిగేట్ చేస్తున్నారంటా?" కృతి చెప్పింది.

"ఏంటీ?" ఆశ్చర్యంగా అడిగాడు త్రిలోక్.

"అవునండీ.. సాయంత్రం మ్యూజిక్ క్లాస్ నుంచి కృతి ఫోన్ చేసింది, మాట్లాడిన తర్వాత చెప్పింది మీరు చాలా బిజీగా ఉన్నారని." అంది రూప.

రూప మాటలు వింటుంటే త్రిలోక్ కి ఏం జరుగుతుందో అర్థం కాలేదు.

అభిజ్ఞ ఫోన్ చేయించిందని ఊహించాడు గానీ, ఎందుకు చేసింది అనేది అంచనా వేయలేక పోయాడు.

"కృతికి ఏమైందండి" అడిగింది రూప.

"ఏమైంది? ఏమీ కాలేదు." తడబడుతూ సమాధానం చెప్పాడు త్రిలోక్.

"ఏమీ కాకపోవడం ఏంటండీ?, సాయంత్రం చాలా నీరసంగా మాట్లాడింది ఒక సారి ఫోన్ ఇవ్వండి దానికి"

“లేదు తను నిద్రపోతుంది రూప, ఉదయం నేనే ఫోన్ చేయిస్తా... మెడిసిన్ టైమ్ కి వేసుకో, నాకు వేరే ఆఫీసర్ ఫోన్ చేస్తున్నాడు మళ్ళీ చేస్తా” అని చెప్పి కాల్ కట్ చేశాడు త్రిలోక్.

రూపకైతే ఏదో అబద్ధం చెప్పగలిగాడుగానీ, తన మనఃసాక్షికి మాత్రం జవాబు చెప్పుకోలేకపోయాడు. మంచం మీద పడుకుని కళ్ళు మూసుకుంటే మెదడులో ప్రశ్నల వర్షం కురిసింది.

‘మధుకర్ కి ఈ అభిజ్ఞకి ఏదైనా సంబంధం ఉందా? మధుకర్ చనిపోతే అభిజ్ఞ ఎందుకు ఇంత రిస్క్ తీసుకుని మరీ కృతిని కిడ్నాప్ చేయాలి?, మధ్యలో ఈ మనోజ్ఞ ఎందుకు చనిపోయింది? మనోజ్ఞ మౌంటెనీరింగ్ చేస్తూ చనిపోతే ఈ మధుకర్ ఎవరి గురించి కనుక్కోడానికి ఢిల్లీ వెళ్ళాడు?’ ఇలా ఒకదాని వెంట ఒకటి, అనుమానాలన్నీ ప్రశ్నల అవతారమెత్తి త్రిలోక్ మెదడులో కదిలాయి.

వ్యాలిడ్ పాయింట్స్ అనిపించి. తనకి వచ్చిన సందేహాలన్నీ స్టిక్ నోట్స్ లో రాసి పక్కన పెట్టి అర్ధరాత్రి సమయంలో నిద్రలోకి జారుకున్నాడు త్రిలోక్.

❀ ❀ ❀

మరుసటి రోజు ఉదయం,

చేతన్ కొట్టిన ఇంటి గంట అలారంలా మ్రోగి త్రిలోక్ ని నిద్ర లేపింది..

“అభిజ్ఞ గురించి పూర్తి వివరాలు తెలిసాయి సర్” అంటూ చేతన్ లోపలికి అడుగులేశాడు.

“వెరీ గుడ్, ఇంతకీ అభిజ్ఞ తల్లిదండ్రులు ఎక్కడున్నారు?”

“సర్ రాజీవ్ ఇచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం అభిజ్ఞ తన అమ్మా-నాన్నలని వేరే ఊరు పంపించింది.”

“పంపించి ఉండచ్చు చేతన్, కానీ తన బంధువులు ఇంకా ఆ ఊరిలోనే ఉన్నారు కదా, వాళ్ళ ఫోన్ నుంచి కాకపోయినా ఇంకెవరిదైనా ఫోన్ నుంచి అయినా వాళ్ళకి ఫోన్ చేసి ఉంటారు కదా, ఆ లొకేషన్ కనుక్కో” అన్నాడు త్రిలోక్.

“ఎస్ సర్” అంటూ రాజీవ్ కి ఫోన్ చేశాడు చేతన్.

“మధుకర్ చావు గురించి అభిజ్ఞ ఎందుకు మన సహాయం అడుగుతుందో అర్థం కాలేదు” అన్నాడు త్రిలోక్.

“దీనికి సమాధానం మనం కనుక్కోలేం సర్, ఆ అభిజ్ఞ మాత్రమే చెప్పగలదు” అన్నాడు చేతన్.

అభిజ్ఞ చేత నిజం ఎలా చెప్పించాలి అనుకుంటూ, వైట్ బోర్డు మీద ఏదో టైమ్ లైన్ వేస్తూ ఆలోచనలో పడ్డాడు త్రిలోక్.

❀ ❀ ❀

3 గంటల తర్వాత చేతన్ ఫోనుకి రాజీవ్ నుంచి మెసేజ్ వచ్చింది.

"నెల్లూరు జిల్లా సమీపంలోని ఒక మారు మూల గ్రామంలో అభిజ్ఞ తన తల్లిదండ్రులని దాచిపెట్టింది సర్, ఇవే లొకేషన్ డీటైల్స్ రాజీవ్ పంపించాడు" అని త్రిలోక్ కి చూపించాడు చేతన్.

"గుడ్ వర్క్ చేతన్, రాజీవ్ కి థాంక్స్ చెప్పు చాలా త్వరగా ఇన్ఫర్మేషన్ ఇచ్చాడు. అలాగే అక్కడికి ఇద్దరి కానిస్టేబుళ్ళను పంపించి అభిజ్ఞ పేరెంట్స్ ని మోనిటర్ చేయమని చెప్పు" అన్నాడు త్రిలోక్.

చేతన్ కానిస్టేబుళ్ళని గైడ్ చేస్తూనే ఉన్నాడు. త్రిలోక్ ఏం చెయ్యాలో ప్లాన్ చేసుకుని సిద్ధంగా కూర్చుని ఉన్నాడు.

"ప్లాన్ ఏంటి సర్, ఏం చేద్దాం?" అడిగాడు చేతన్.

"అభిజ్ఞని నొప్పించడం, కృతిని వదిలిపెట్టడానికి ఒప్పించడం" ఇదే ప్లాన్.

"అర్థం కాలేదు సర్ ఎలా?" అన్నాడు చేతన్.

"సింపుల్ చేతన్, అభిజ్ఞని వీలున్నమేరా మాటలతోనే హర్ట్ చేద్దాం. తన అమ్మని నాన్నని కొడతామని బెదిరిద్దాం. తను ఎలా ఐతే నా బిడ్డని అడ్డు పెట్టుకుని నా చేత తన పని చేయించుకోవాలి అనుకుందో... దానికి భిన్నంగా తన తండ్రిని అడ్డుపెట్టుకుని అభిజ్ఞని మన దారికి తెచ్చుకుందాం" అన్నాడు త్రిలోక్.

"సూపర్ సర్, నిజమే మీకు కృతి ఎంతో, అభిజ్ఞకి తన తండ్రి కూడా అంతే కదా! ఒకే బంధం, ఒకే బాణం" అన్నాడు చేతన్.

"అంతే చేతన్, ఇంతకీ మన కానిస్టేబుల్స్ అక్కడికి చేరుకున్నారా"

"యెస్ సర్, మీరు రెడీ అంటే వాళ్ళని పట్టుకోవడమే" అన్నాడు చేతన్.

"పట్టుకోవద్దు, మోనిటర్ చేస్తూ వాళ్ళని అక్కడే ఉండమని చెప్పు" అని చేతన్ కి చెప్పి, మనుగా పేరు మార్చుకుని తన కూతుర్ని కిడ్నాప్ చేసిన అభిజ్ఞ కి ఫోన్ చేసాడు త్రిలోక్.

"హలో ఏసీపీ" అంది అభిజ్ఞ.

"అభిజ్ఞ అని అనాలా! లేక మను అని మాట్లాడాలా!" వెటకారంగా అడిగాడు త్రిలోక్.

"పేరు తెలిసింది కదా, ఇక దాచడానికి ఏముంది అభిజ్ఞ అనే పిలువు"

"అవును కృతి ఈరోజు వస్తుందా లేక రేపా?" అడిగాడు త్రిలోక్.

"తెలుసు ఈ స్థితి వస్తుందని" అని రాని నవ్వుని తెచ్చుకుంటూ నవ్వింది అభిజ్ఞ.

"అన్నీ తెలిసి ఒక ACP కూతుర్ని కిడ్నాప్ చేయడం మూర్ఖత్వం కదా"

"మూర్ఖత్వం కాదు త్రిలోక్, నాకు వేరే మార్గం లేదు."

"సరే ఇవన్నీ ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు, ముందు నా కూతురు నా కళ్ళముందుకు వస్తే బెటర్, లేదంటే అభిజ్ఞ ఇంకా మనోజ్ఞలను కూతుర్లుగా కన్న..." అని త్రిలోక్ చెబుతుండగా,

“అర్థమయ్యింది, నేనెవరో కనుక్కున్న తర్వాత ఖచ్చితంగా నా వాళ్ళని పట్టుకుంటావని ఊహించాను”

"వెరీ గుడ్, నీకు చాలా ముందుచూపు ఉంది. మర్యాదగా నా కృతిని తీసుకురా"

"నీ కృతి వస్తుంది త్రిలోక్, కానీ నాకు నీ సాయం కావాలి"

"చేయను, చేయాల్సిన అవసరం ఇక నాకు లేదు... నా కూతుర్ని వదలకపోతే నీ తండ్రిని పట్టుకుని తాటతీస్తా, నీవాళ్ళు చాలు నాకు నీ దగ్గర ఉన్న నా బిడ్డని విడిపించుకోడానికి"

"సరే మా నాన్నని కొడతారు, కానివ్వండి, కొట్టండి, అరెస్ట్ చేయండి!! కానీ కృతిని వదలకపోతే"

“మాటలకి వదలకపోవచ్చు కానీ నీ తండ్రి ఒంటి మీద పోలీసు దెబ్బలు పడితే వదులుతావుగా?”

"దెబ్బలకే వదులుతానా! వదలను!"

"నీవాళ్ళ ప్రాణానికి ఏదైనా జరిగితే వదులుతావా?"

"అదే జరిగితే నీవాళ్ళు కూడా ఎవరూ మిగలరు"

"ఏంటి బెదిరింపా?"

"బెదిరింపుల స్థాయి ఎప్పుడో దాటిపోయాను ఏసీపీ, ఇప్పుడు నాకు కావలసినది నిజం, న్యాయం. సూటిగా చెప్పాలంటే ప్రతీకారం."

"అర్థం లేకుండా మాట్లాడకు అభిజ్ఞ, నీకెందుకు ప్రతీకారం నిన్ను ఎవరైనా ఏమైనా చేసారా? నాకు తెలిసినంత వరకూ నీకు గానీ, నీ కుటుంబానికి గానీ ఎటువంటి అన్యాయం జరగలేదు. కాబట్టి నీ మాటలు ఇక కట్టి పెట్టి మర్యాదగా నా బిడ్డని వదిలిపెట్టు."

"ఏంటీ నా వాళ్ళకి ఏమీ జరగలేదా? గ్రేట్, ఏమీ తెలియకపోయినా చక్కగా అన్నీ తెలిసినట్లు చెప్తున్నావ్... రియల్లీ గ్రేట్”

“సరే నాకు తెలియదు, కానీ నీకు మొదట ఏం చెప్పాను. ఏం జరిగిందో వివరంగా చెప్తే సహాయం చేస్తా అని చెప్పాను. నువ్వు నా మాట వినలేదు. నా బిడ్డని నీ దగ్గర పెట్టుకుని బెదిరించావ్, అదే నువ్వు చేసిన తప్పు. సో, ఇక నీకు నేను సాయం చేయను”

“అవును చెప్పలేదు. మీకు చెప్పాలనుకోలేదు. ఎందుకంటే మీ పోలీసులను నమ్మలేను ఏసిపి, నేను ఎదుర్కున్న పరిస్థితులు అలాంటివి”

“ప్రతీ ఒక్కరికీ పోలీసులని తప్పుబట్టడం సరదా అయిపోయింది. తప్పు చేసేది మీరు, అనేది మా వాళ్ళని. అయినా నీకేం నష్టం జరిగింది మా డిపార్ట్మెంట్ వ్యక్తుల వలన?”

“సరే ఏసిపి ఇంత దూరం వచ్చాక ఇక ఏదీ దాచాల్సిన అవసరం లేదు. నా అక్క మనోజ్ఞది హత్య, నా అక్కని చంపేశారు ఇది నాకూ, నా కుటుంబానికి జరిగిన అన్యాయం కాదా?. ఆ కేస్ గురించి ఎవర్ని అడగాలో తెలియక చాలా కష్టాలు పడి చివరికి ఒక సిన్సియర్ ఆఫీసర్ ని చేరుకున్నాను. అలా చేరుకున్న ఆఫీసర్ ఇన్స్పెక్టర్ మధుకర్. ఏం చెయ్యాలో తెలియని స్థితిలో ఉన్న నాకు ధైర్యం చెప్పి, నాకు సహాయం చేస్తున్న ఆయన్ని కూడా ఎవరో చంపేశారు ఇది అన్యాయం కాదా!” ఈసారి గర్జించింది అభిజ్ఞ.

“ఏంటి అభిజ్ఞ నువ్వు చెప్పేది, మీ అక్కని చంపేశారా? ఎలా చంపేశారు ఎవరు చంపేశారు? తను పర్వతం మీద పడిపోయి చనిపోయింది కదా!? హత్య అంటావేంటీ?”

“నేను ఆధారం లేకుండా మాట్లాడటం లేదు ఏసిపి, నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. తను పర్వతం మీద నుంచి పడి చనిపోయిన మాట నిజమే! కానీ తనంతట తాను చనిపోలేదు, వేరెవరో అక్కడ ఉన్నారు, వాళ్లే మనోజ్ఞని చంపారు.”

“అంత ఖచ్చితంగా ఎలా చెప్తున్నావ్, నీ దగ్గర ఏం ఆధారాలు ఉన్నాయ్”

“నా దగ్గర ఉన్నవి చిన్న చిన్న ఆధారాలే అయ్యుండచ్చు కానీ నా అక్కది మాత్రం హత్యే ఎందుకంటే మధుకర్ నాకు సహాయం చేస్తున్నారు అని తెలిసి భయంతో మధుకర్ ని చంపారు అంటే ఏంటి అర్థం?”

అభిజ్ఞ మాటలు విని ఆలోచించడం మొదలు పెట్టాడు త్రిలోక్.

ఫోన్ మ్యూట్ లో పెట్టి,

“తను చెప్తుంది కూడా లాజికల్ గానే ఉంది, నిజమే అనిపిస్తుంది కదా” అన్నాడు చేతన్ తో.

“నిజమే అయ్యుండచ్చు సర్, ఆ ఆధారాలు ఏంటో తెలుసుకుని మనం క్రాస్ చెక్ చేసి రెండు హత్యలు చేసింది ఒకరో కాదో తెలుసుకుంటే” అన్నాడు పక్కనే ఫోన్ కాల్ వింటున్న చేతన్.

త్రిలోక్ చేతన్ ని చూసి ఓకే అన్నట్లు తలఊపి,

“సరే అభిజ్ఞ, ముందు ఆ ఆధారాలు నాకు పంపించు. మనోజ్ఞ కి ఏం జరిగి ఉంటుంది అనుకుంటున్నావో పూర్తిగా దాచకుండా చెప్పు. ఈ కేస్ ఇక నేను డీల్ చేస్తా” అన్నాడు త్రిలోక్.

“కృతి రేపు ఉదయం మీ ఇంట్లో ఉంటుంది సర్” అంది అభిజ్ఞ.

అభిజ్ఞ మాట వినగానే త్రిలోక్ మొహంలో ఒక చిన్న నవ్వు, కాల్ కట్ చేసి..

“కృతి వచ్చేస్తే ఇక మన స్టైల్ లో ఇన్వెస్టిగేట్ చెయ్యచ్చు చేతన్” అన్నాడు త్రిలోక్.

సమాధానం గా చేతన్ ఒక నవ్వు నవ్వి..,

“ఇక ఈరోజు రెస్ట్ తీసుకోండి సర్. రేపు ఉదయం కృతి వస్తుంది కదా.... ఆ తర్వాత కేస్ సంగతి ఆలోచిద్దాం” అన్నాడు చేతన్.

చేతన్ కి మనస్ఫూర్తిగా థాంక్స్ చెప్పి

“ఇంటికి వెళ్ళు నువ్వు కూడా రెస్ట్ తీసుకో చేతన్” అంటూ అక్కడో సోఫాలో కూర్చుండిపోయాడు త్రిలోక్.

మరుసటి రోజు ఉదయం 9 గంటలకు అభిజ్ఞ కి ఫోన్ చేశాడు త్రిలోక్.

“కృతి ఎక్కడ” అని అడిగాడు.

“మీ ఇంటికి రెండు వందల మీటర్ల దగ్గర్లో ఉన్న కాఫీ షాప్ లో" అంది అభిజ్ఞ.

త్రిలోక్ ఫోన్ కట్ చేసి, చేతన్ కి ఫోన్ చేసి,

"స్టేషన్ కి ఫోన్ చెయ్, ఇద్దరు లేడీ కానిస్టేబుళ్ళని తీసుకొని నేను ఫోన్ చేసి లొకేషన్ వివరాలు ఇవ్వగానే అక్కడికి వచ్చెయ్" అని చెప్పాడు.

గన్ తీసుకుని పరుగున కాఫీ షాప్ దగ్గరకి వెళ్ళాడు.

కాఫీషాప్ లో మొత్తం 6 టేబుల్స్ ఉన్నాయి. కృతి ఒక టేబుల్ దగ్గర కూర్చుని ఉంది. చుట్టుపక్కల ఐదారుగురు ఉన్నారు. త్రిలోక్ చుట్టుపక్కల చూస్తూ కృతి వైపు కదిలాడు. తండ్రిని చూడగానే నాన్నా అని ఏడుస్తూ వచ్చి మోకాళ్ళకి అతుక్కుంది. త్రిలోక్ బిడ్డని ఎత్తుకుని అభిజ్ఞ కోసం వెతకడం మొదలుపెట్టాడు.

“ఇంతలో వెనుక నుంచి హాయ్ ఏసీపీ సర్” అన్న మాటలు.

త్రిలోక్ గన్ తీస్తూ వెనక్కి తిరిగాడు.

దాదాపు ఐదున్నర అడుగుల ఎత్తు ఉన్న ఒకమ్మాయి. కళ్ళలో కోపం ఆ కోపములో కూడా స్వచ్ఛత. చిటికెడు భయం కూడా లేకుండా చూస్తూ నిలుచుంది.

“గన్ లోపల పెట్టండి సర్, నా దగ్గర మీకు దాని అవసరం ఉండదు” అంది అభిజ్ఞ.

“త్రిలోక్ ఫోన్ తీసుకుని చేతన్ కి కాల్ చేసి, కానిస్టేబుల్స్ అక్కర్లేదు. నువ్వు ఒక్కడివే ఇంటికి వచ్చేయ్, కృతి సేఫ్ గా ఉంది” అని చెప్పాడు.

కృతిని చేతుల్లోకి తీసుకుని అభిజ్ఞని తనతో రమ్మన్నట్లు సైగ చేసాడు త్రిలోక్. అభిజ్ఞ మారుమాట్లాడకుండా త్రిలోక్ వెంట కదిలింది.

“నిన్ను పూర్తిగా నమ్మలేకున్నాను” అన్నాడు త్రిలోక్.

“నేను కూడా” అంది అభిజ్ఞ.

కృతి ఇద్దరి మాటలు పట్టించుకోకుండా తండ్రి భుజం మీదుగా దిక్కులు చూస్తూ ఉంది.

"మీ మ్యూజిక్ టీచర్ నీకు ఏదైనా తినిపించడంకానీ, తాగించడంకానీ చేసిందా?" కృతి వీపు మీద చేయి వేసి తడుతూ అడిగాడు త్రిలోక్.

అభిజ్ఞ నవ్వుతూ "తనకు తినిపించిందే నేను కూడా తిన్నాను సర్ తనని ఏమీ చేయలేదు. మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు" అంది.

ఇంతలో భుజం మీద ఉన్న కృతి కాళ్ళు వణకడం మొదలు పెట్టాయి... కృతి చేత్తో త్రిలోక్ భుజం మీద కొట్టి

"నాన్న ఆ కార్ లో నుంచి ఎవరో కోపంగా చూస్తున్నారు" అంది.

'ఎవరన్నట్లు' చూడటానికి త్రిలోక్ వెనక్కు తిరుగుతుండగానే గన్ ఫైర్ అయిన సౌండ్ చెవినపడింది, త్రిలోక్ కంగారుగా కృతిని దించి. గన్ తీసుకుని ఫైర్ పొజిషన్ లో నుంచున్నాడు. కానీ అప్పటికే ఒక బులెట్ అభిజ్ఞ భుజానికి తగిలింది. అభిజ్ఞ రక్తం కారుతున్న తన భుజాన్ని మరొక చేత్తో రక్తం పోకుండా నొక్కి పట్టుకుని,

"కృతి జాగ్రత్త సర్" అని అరిచింది.

త్రిలోక్ కృతిని డిఫెండ్ చేస్తూనే అభిజ్ఞని చేరుకుని కిందపడకుండా నిలువరించాడు. కృతి కార్ అన్నమాటలు గుర్తొచ్చి కాఫీ షాప్ వైపుగా చూశాడు త్రిలోక్. కాఫీ షాప్ ఎదురుగా ఉన్న ఒక కార్ విండో చిన్నగా క్లోజ్ అయ్యింది. త్రిలోక్ ఆ కార్ టైర్ కి షూట్ చేశాడు కానీ గురి తప్పింది. కార్ నెంబర్ చూడటానికి ప్రయత్నం చేసాడు. అందుకు ఆస్కారం లేకుండా కార్ స్టార్ట్ అయ్యి టర్న్ తీసుకుని వేగంగా వెళ్ళిపోయింది.

త్రిలోక్ అంబులెన్స్ కి ఫోన్ చేశాడు. అభిజ్ఞని తనకు తెలిసిన ఒక హాస్పిటల్ లో జాయిన్ చేయించాడు. రూపకి ఫోన్ చేసి 'కృతిని నీ దగ్గరకు పంపిస్తున్నా' అని చెప్పి చేతన్ కి ఆ బాధ్యత అప్పజెప్పాడు.

★★★

అభిజ్ఞ స్పృహలోకి వచ్చిన తర్వాత,

"నొప్పి తగ్గిపోతుంది, ఇంతకీ ఎవరు నిన్ను షూట్ చేసింది?" అడిగాడు త్రిలోక్.

"మా అక్కని చంపిన వాళ్ళు అయ్యుండచ్చు" అంది అభిజ్ఞ.

"అసలు మీ అక్కని ఎందుకు చంపారు?"

"అదే నేనూ తెలుసుకోవాలి అనుకుంటున్నాను"

"సరే మీ అక్కని ఎవరో చంపారు!, నువ్వు వాళ్ళని పట్టుకోడానికి ప్రయత్నిస్తున్నావ్., అది తెలుసుకుని వాళ్ళు నిన్ను చంపడానికి ఇదంతా చేశారు అంతేనా!?"

"అయ్యుండచ్చు, ఇంతకీ కృతి ఎక్కడ సర్?"

"తను సేఫ్ గానే ఉంది"

"ఒకే సర్, నేను ఇక్కడ ఉండటం సేఫ్ కాదు అనిపిస్తుంది, నేను వెళ్తాను. వీలైతే మధుకర్ గారు మా అక్క మరణం గురించి సేకరించిన వివరాలు నాకు ఇవ్వగలరా?"

"అలాంటివేమీ మాకు అక్కడ దొరకలేదు అభిజ్ఞ, మధుకర్ ది సహజ మరణం కాదు ఎవరో కావాలనే ప్లాన్ చేసి చంపారని కూడా నువ్వు చెప్పాకే మాకు తెలిసింది"

"నిజమే సర్ కానీ మధుకర్ సార్ చాలా ఇన్ఫర్మేషన్ సంపాదించారు, నేను ఆయన దగ్గర ఒక సిల్వర్ కలర్ పెన్ డ్రైవ్ చూసా. ఆఖరిగా ఆయన మాట్లాడినప్పుడు ఆయన దగ్గర అందులో ఆధారాలు ఉన్నాయని మరో 5 రోజుల్లో మనుని ఎవరు చంపారో తెలుసుకుంటాను అని ఆయన అన్నారు" అని చెప్పింది అభిజ్ఞ.

"అయితే ఇంకొక్క సారి మధుకర్ ఇంట్లో మళ్ళీ వెతుకుదాం" ఆలోచిస్తూ అన్నాడు త్రిలోక్.

"నేను కూడా రావచ్చా" అభిజ్ఞ పైకి లేవబోతూ అడిగింది.

"నొప్పి తక్కువగా ఉంటే రావచ్చు" అన్నాడు త్రిలోక్.

అభిజ్ఞ ఒక చేతి అదరువుతో పైకి లేచి త్రిలోక్ తో బయటకి నడిచింది.

★★★

ఇద్దరూ మధుకర్ ఇంటికి చేరుకుని, వెతకడం మొదలు పెట్టారు. ఒక్కో గది ఎంత సేపు వెతికినా చిన్న ఆచూకీ కూడా దొరకలేదు. అన్నీ రూమ్లు ముగించుకుని చివరికి రీడింగ్ రూమ్ కి చేరుకున్నారిద్దరూ. రీడింగ్ రూమ్ మొత్తం వెతికారు. కానీ క్లూ దొరకలేదు. వెతికి వెతికి అలసిపోయి హాల్లో కూర్చొన్నారు. త్రిలోక్ ఎదురుగా అభిజ్ఞ కూర్చుని ఆలోచిస్తూ కనిపించింది.

"నీ చేతి నుంచి రక్తం కారుతుంది" అన్నాడు త్రిలోక్.

అభిజ్ఞ చూసుకుని కర్చీఫ్ అడ్డుగా కట్టుకుని, “మధుకర్ గారు సంపాదించిన ఆధారాలు మనకు దొరకవంటారా?” అని అడిగింది.

“మధుకర్ చనిపోక ముందు ఈ ఇంట్లోనే ఉన్నాడు, ఆధారాలు దొరికితే ఇక్కడ లేదా స్టేషన్ లో దొరకాలి, స్టేషన్ లో దొరకలేదు గనుక ఇక ఇక్కడే ఉండాలి. లేదంటే లేదు”

“ముద్దాయిలను పట్టుకోడానికి స్నిఫర్ డాగ్స్ ఉన్నట్లు, దాచిపెట్టిన ఆధారాలు పట్టుకోడానికి ఏదైనా మార్గం ఉంటే బాగుండేది” అంది అభిజ్ఞ.

ఆ మాటలు వింటుండగా త్రిలోక్ కి ఏదో ఆలోచన తట్టింది. పైకి లేచి., పదా ఆ రీడింగ్ రూమ్ కి వెళ్దాం” అన్నాడు.

అలా ఇద్దరూ మళ్ళీ రీడింగ్ రూమ్ కి చేరుకున్నారు.

“ఇక్కడ ఏమీ లేవు కదా సర్” అంది అభిజ్ఞ.

“ఈ రూమ్ లో వాసన చూశావా?, కొత్తగా ఉంది. మామూలుగా ఇలాంటి వాసన పెర్ఫ్యూమ్స్ వలన కానీ రూమ్ ఫ్రెష్నేర్స్ వలన కానీ రాదు” అన్నాడు త్రిలోక్.

“అవును సర్, ఇది కాఫీ బీన్స్ వాసన. మధుకర్ గారికీ కాఫీ అంటే ఇష్టమనుకుంటా!”

“సరే ఆ కాఫీ బీన్స్ ఎక్కడున్నాయో చూడు అభిజ్ఞ”

అభిజ్ఞ వెతుకుతూ వెతుకుతూ ఓ చిన్న కుండీని చేరుకుంది అందులో కాఫీ బీన్స్ ఉన్నాయి. త్రిలోక్ ని పిలిచి వాటిని చూపించింది. త్రిలోక్ ఆ కుండీ లో వెతికాడు ఏమీ దొరకలేదు. కుండీనీ చుట్టూ చూశాడు... దాని మీద ఒక చిన్న గన్ లోగో... హమ్మయ్యా ఇక్కడ ఉందా అనుకుంటూ గన్ లోగో బేస్ చేసుకుని కుండీ అడుగు భాగాన్నీ తెరిచి చూశాడు అక్కడ ఒక పెన్ డ్రైవ్ కనిపించింది.

“ఇదేనా ఆ పెన్ డ్రైవ్”

“హా ఇదే” అంది అభిజ్ఞ.

“ఇంతకీ ఆ కాఫీ బీన్స్ వాసనకి దీనికి ఏంటి సంబంధం, అసలు ఇది ఇక్కడ ఉంది అని మళ్ళీ రీడింగ్ రూమ్ కి ఎందుకు తీసుకొచ్చినట్లు” అనుమానంగా అడిగింది అభిజ్ఞ.

“బయట మధుకర్ ఫోటో పక్కన ఉన్న కొటేషన్ చూశావా? అక్కడ ఉంది కదా Nothing is more memorable than a smell అని అందుకే అలా అనిపించింది” అన్నాడు త్రిలోక్.

“అంత చిన్న విషయం కూడా గమనిస్తారా” అన్నట్లు చూసింది అభిజ్ఞ.

“వెళ్దామా?” అన్నాడు త్రిలోక్.

అలా ఇద్దరూ ఆ పెన్ డ్రైవ్ తీసుకుని త్రిలోక్ ఇంటికి చేరుకున్నారు.

★★★

పెన్ డ్రైవ్ సిస్టమ్ కి కనెక్ట్ చేసి అందులో ఇన్ఫర్మేషన్ చూసే ప్రయత్నం చేయబోయాడు త్రిలోక్. కానీ ఆ పెన్ డ్రైవ్ ఎన్క్రిప్ట్ చేసి పాస్వర్డ్ తో ప్రొటెక్ట్ చేయబడి ఉంది. సరే ఇక తప్పదు కదా అనుకుంటూ డిపార్ట్మెంట్ లో ఉన్న సిస్టమ్ ఎక్స్పర్ట్ కి ఫోన్ చేశాడు.

“పెన్ డ్రైవ్ పాస్వర్డ్ రిమూవ్ చేయాలి అనురాగ్! నీ హెల్ప్ కావాలి” ఫోన్ చేయగానే అడిగాడు త్రిలోక్.

“నా దగ్గరకు పంపించండి సర్” అన్నాడు అనురాగ్.

“లేదు. అంత టైమ్ లేదు”

“అవునా సరే సర్, ఎనీ డెస్క్ స్క్రీన్ షేరింగ్ ని ఇన్స్టాల్ చేయండి సర్” చెప్పాడు అనురాగ్.

“ఇన్స్టాల్ అయ్యింది తరువాత”

“నేను ఒక లింక్ పంపించాను, దానిని క్లిక్ చేసి పెన్ డ్రైవ్ కనెక్ట్ చేయండి సర్”

“చేశాను, నెక్స్ట్”

“10 నిమిషాలు టైమ్ పడుతుంది సర్, మీరు ఏదైనా వర్క్ ఉంటే కంప్లీట్ చేసుకోండి అవ్వగానే, ఫైల్స్ అన్నీ డెస్క్టాప్ మీద ఉంటాయి” చెప్పాడు అనురాగ్.

“థాంక్స్ అనురాగ్, నేను కాల్ కట్ చేస్తున్నా... అయిపోగానే ఇన్ఫార్మ్ చెయ్” అన్నాడు త్రిలోక్.

“యెస్ సర్”

అలా అనురాగ్ కాల్ కట్ అయ్యింది.

★★★

పది నిమిషాల తర్వాత,

“కంప్లీట్ అయ్యింది సర్” కాల్ చేసి చెప్పాడు అనురాగ్.

“థాంక్యూ అనురాగ్, ఇంకేదైనా కావాలి అంటే ఫోన్ చేస్తా... థాంక్యూ” అని చెప్పి కాల్ కట్ చేశాడు త్రిలోక్.

పెన్ డ్రైవ్ నుంచి డీక్రిప్ట్ చేసిన ఫోల్డర్స్ అన్నీ ఒక్కొక్కటిగా చూడటం మొదలు పెట్టాడు త్రిలోక్. అభిజ్ఞ పక్కన కూర్చుని గమనించ సాగింది. అందులో ఉన్న ఫోల్డర్స్ లో రఘురాం పేరు మీద ఒక ఫోల్డర్ ఉంది. ‘అంటే మధుకర్ తన అత్త కొడుకు రఘురాం కేస్ కూడా ఇన్వెస్టిగేట్ చేస్తున్నాడా’ అని మనసులో అనుకుంటూ ఆ ఫోల్డర్ మీద క్లిక్ చేయబోయాడు.

“వద్దు” అంది అభిజ్ఞ.

“ఎందుకు?” త్రిలోక్ అడిగాడు.

“ముందు మనోజ్ఞ కేస్ గురించిన ఇన్ఫర్మేషన్ చూడండి సర్” అంది అభిజ్ఞ.

“ఒక్క నిమిషం అది కూడా చెక్ చేద్దాం” అంటూ రఘురాం ఫైల్ ఓపెన్ చేశాడు త్రిలోక్.

“రఘురాం వివరాలు, మరణం వెనుక ఉన్న వివరాలు అయిపోయాక అనుమానితుల జాబితాలో మొదటి పేరు అభిజ్ఞ అని ఉంది”

త్రిలోక్ ఆ ఫైల్ ని చూసి, అభిజ్ఞ వైపు చూశాడు.

“అవును” అంది అభిజ్ఞ.

“ఏంటి అవును?”

“దయచేసి అర్థం చేసుకోండి ACP, అయినా మధుకర్ గారికి జరిగినదంతా చెప్పాను, ఆయన కూడా అర్థం చేసుకోగలను అన్నాడు. ఇలా నా పేరు ఎందుకు ఇంకా ఇక్కడ ఉంచాడో అర్థం కాలేదు” అంది అభిజ్ఞ.

“ఓహ్ మధుకర్ కి చెప్పావా? గ్రేట్., కానీ నాకు చెప్పలేదు కదా! ఇంతకీ ఏం జరిగింది రఘురాం హత్యకి నీకు సంబంధం ఏంటి?”

“సంబంధాలు అనుబంధాలు ఏమీ లేవు సర్, తప్పుగా ప్రవర్తించాడు. వేరే మార్గం లేక...”

“మార్గం లేక...?”

"చెప్పడానికి ఏమీ లేదు సర్"

"అంటే ఏంటి?.. చంపేశావా?"

"అవును"

"అసలు అమ్మాయివేనా నువ్వు, ఇన్ని తప్పులు చేశావు... మళ్ళీ నా సాయం అడుగుతావా!" పైకి లేచాడు త్రిలోక్.

"నేను అడుగుతున్నది సాయం మాత్రమే కాదు కదా అది మీ ఉద్యోగం, మీ బాధ్యత కూడా... అయినా నేనేదో తప్పు చేసినట్లు మాట్లాడటం బాలేదు సర్. అతను మీ డిపార్ట్‌మెంటు వ్యక్తి అయ్యుండచ్చు. రాజకీయ పలుకుబడి కూడా ఎక్కువే ఉండిఉండచ్చు కానీ ఆడవాళ్ళని హింసించడం దారుణం"

ఆడవాళ్ళని హింసించడం అన్న ఒక్క మాట వినగానే త్రిలోక్ కి జరిగింది అర్థమయ్యింది... అభిజ్ఞ చేసింది పూర్తిగా తప్పు అని చెప్పలేకపోయాడు. "కానీ చంపడం కరెక్ట్ కాదు కదా?" అని మాత్రం అడిగాడు.

"మధుకర్ గారికీ ఈ విషయం మొదట తెలిసినప్పుడు ఆయన కూడా ఇలాగే స్పందించారు, కానీ జరిగింది పూర్తిగా తెలిసాక అభిప్రాయం మార్చుకున్నారు"

"అవునా... సరే చెప్పు ఏం జరిగింది."

"మనోజ్ఞని ఎవరు చంపారో తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా నేను మధుకర్ గారికంటే ముందు రఘురాం గారికి ఫోన్ చేశాను. ఆయనకి జరిగింది మొత్తం వివరించి ఆయన సహాయం అడగాలని నిర్ణయించుకుని ఫోన్ చేస్తే ఆయన 'పర్సనల్గా మాట్లాడదాం' అన్నారు. నేను సరే అన్నాను. అప్పటికే నేను ప్రయాణంలో ఉండటం వలన నాలుగైదు రోజుల తర్వాత కలుస్తాను అని చెప్పాను. ఆయన మళ్ళీ గంట తర్వాత ఫోన్ చేసి 'ఎక్కడున్నారు?' అని అడిగాడు. నేను అప్పటికే వేరే పని మీద తిరుపతి నుంచి విజయవాడకి వెళ్ళాలి. అందుకే ఇప్పుడు తిరుపతిలో ఉన్నాను ఇంకో నాలుగు గంటల్లో స్టార్ట్ అయ్యే ట్రైన్లో విజయవాడ వెళ్ళాలి అని చెప్పాను. 'అరె నేను కూడా అదే ట్రైన్ కి విజయవాడకి వెళ్ళాలి.. పోనీ ట్రైన్ లో కలుద్దామా' అని అడిగాడు. నేను సరే అన్నాను. బి2 లో వైట్ చేయమని న్నాడు. నేను అక్కడికి వెళ్ళాను. ఆయన నెల్లూరులో ట్రైన్ ఎక్కాడు. నెల్లూరు స్టేషన్ దాటగానే ట్రైన్ క్రాసింగ్ పెట్టారు. మా అక్క గురించి తనకి జరిగిన అన్యాయం గురించి ఆయనకి చెప్పాను. మొత్తం విన్నాడు. 'అంతా బాగుంది కానీ చాలా ఇన్వెస్టిగేట్ చేయాలి మీరు దానికి చాలా కోపరేట్ చేయాల్సి ఉంటుంది' అన్నారు. ట్రైన్ స్టార్ట్ అయ్యింది నేను ఎంత డబ్బు అయినా పర్వాలేదు అన్నాను. 'డబ్బు

మాత్రమే అంటే కష్టం' అన్నాడు రఘురాం. నాకు ఆయన మాటలు అర్థమయ్యాయి.. చూపులు ముందు నుంచి తేడాగానే ఉన్నా అర్థం చేసుకోలేకపోయాను. ఆ మాట విన్నాక అంతా అర్థమయ్యింది. అరిచి గోల చేసే పరిస్థితి గాని సర్దిచెప్పే టైమ్ కానీ లేదు. నేను తప్పించుకోవడానికి ఆలోచించుకుని చెప్తా సర్ అన్నాను. 'ఆలోచన ఏముంది ఇలా ఎంతమందిని అడగలేదు ఆలోచిస్తాం అన్న వాళ్ళంతా ఒప్పుకున్నవాళ్ళే, పదా నెక్స్ట్ స్టేషన్ లో దిగేసి వెళ్దాం నాకు ఈ రైలు ప్రయాణాలు పడవు' అన్నాడు. నేనున్న పరిస్థితికి, నా కోపానికి వాడ్ని చూస్తే నరికేయాలనిపించింది. అయినా కోపం అణుచుకుని కూర్చొన్నా. ఇంతలో ఏదో ఫోన్ వచ్చింది. నాతో మాట్లాడినట్లే నా ముందే వేరే పెళ్ళయిన ఆవిడతో మాట్లాడాడు. ఆవిడ ఏడుస్తుంది. నా ఎదురుగా ఉన్న మృగం ఆవిడని, మరో స్త్రీ అస్థిత్వాన్ని మృగంలా ఎదిరిస్తుంది. సరే ఇలా కాదు అని మాటల్లో దింపాను. అలా డోర్ దగ్గర కూర్చుని మాట్లాడుకుందాం అని తీసుకెళ్లి పరిగెడుతున్న రైలు లోనుంచి బయటికి పంపించేశాను.. ఇదీ జరిగింది.." చెప్పి ఆపింది అభిజ్ఞ.

"తోసేశావా, అతను ఇన్స్పెక్టర్ కదా ఎవరైనా చూస్తే ఏంటి పరిస్థితి?" అడిగాడు త్రిలోక్.

"అవన్నీ ఆలోచించలేదు సర్, అప్పుడు అక్కడ ఎవరూ లేరు... అతను మనిషిలా నాకు కనిపించలేదు" అంది అభిజ్ఞ.

త్రిలోక్ మౌనంగా అభిజ్ఞని చూస్తూ ఆలోచిస్తూ కూర్చొన్నాడు...

"మొత్తానికి నీ పట్ల తప్పుగా ప్రవర్తించాడని రఘురాంని చంపేశావ్, అంతేనా" అడిగాడు త్రిలోక్.

"తప్పలేదు" అంది అభిజ్ఞ.

త్రిలోక్ అభిజ్ఞ వైపు చూసి "కానీ నువ్వు చేసింది తప్పు కదా?" అన్నాడు.

"తప్పే కానీ ఆ క్షణం తప్పని అనిపించలేదు" అభిజ్ఞ సూటిగా చూస్తూ చెప్పింది.

"సరే ఈ విషయం గురించి ఏదైనా అవసరమైతే స్టేషన్ కి రావాల్సి ఉంటుంది" అన్నాడు త్రిలోక్.

"వస్తాను, కానీ ముందు మను చావుకి గల కారణం తెలియాలి"

"తెలుస్తుంది" అంటూ మళ్ళీ సిస్టమ్ ఓపెన్ చేసి మనోజ్ఞ అని పేరు ఉన్న ఫోల్డర్ ఓపెన్ చేశాడు త్రిలోక్..

అందులో ఏవో చాలా ఫైల్స్ ఉన్నాయి. ఒక ఆడియో ఫైల్ కూడా ఉంది. దానిని క్లిక్ చేశాడు త్రిలోక్. అది ఇలా ప్లే అయ్యింది.

"కరబినెర్స్ బ్యాగ్ ఎవరైనా చెక్ చేశారా వన్యా?" అరిచాడు రితిక్.

"అర్థం కాలేదు ఏం బీనర్స్ రితిక్" అంటూ ఓ అమ్మాయి గొంతు.

అమ్మాయి మాటలు విని అభిజ్ఞ ఇది మా మను గొంతు అంది.

"అవునా!" అన్నట్లు చూసి వినమన్నట్లు సైగ చేశాడు త్రిలోక్.

"ఏంటి కొత్తా....ఆ యాంకర్స్ ని తీసుకో అన్నాడు" రితిక్.

"కరబినెర్స్ నేను చెక్ చేశాను, డైన్ రోప్ ని చుడుతున్నా" అంది వన్య..

"అసలేంటే మీ గోల, తెలుగువాళ్ళే కదా! తెలుగులో మాట్లాడండి" అని మను అంటే,

"తెలుగులోనా! కరబినెర్స్ ని ఏమనాలి? తాళం ఉన్న కొక్కెం అనాలా!! యాంకర్ ని ఏమనాలి? లంగరు అనాలా!! అసలు డైన్ రోప్ ని ఏమనాలి?" అంటూ వన్య తెలిసిన తెలుగు పదాలన్నీ అయిపోయినట్లు ఆలోచిస్తూ నుంచుంది.

"సగం సాగే తాడు అని చెప్పు" అన్నాడు రితిక్ తన హార్నెస్ ని సరి చేసుకుంటూ.,

"అంటే డైనమిక్ రోపా" అంది మను, అది తనకి తెలిసిన వస్తువే కావడంతో.

"ఆ.... అదేలే గాని మిగతా వస్తువులన్నీ చెక్ చేసుకో, మళ్ళీ సగం ఎక్కాక అది లేదు ఇది లేదు అంటే నీకోసం ఎవరూ కిందికి దిగరు" అన్నాడు రితిక్.

"తెలుసు తెలుసు ప్రాణం పోయినా పర్లేదు అనుకునే వాళ్ళే కదా ఈ పర్వతారోహణకి వచ్చేది అంది" మను.

"ఏంటేంటి? ఆరోహణ., రోహణ అర్థం కాలేదు?" అంది వన్య.

"అది మౌంటెనీరింగ్ లే తెలుగులో చెప్పింది" బదులిచ్చాడు రితిక్.

"అవునా??" అంటూ వన్య ఒక నవ్వు నవ్వి మను హార్నెస్ మీదగా వెనక తట్టి., ఈ హార్నెస్ తెలుగు లో ఏమంటారో చెప్పు అంది.

మనుకి కూడా అది హార్నెస్ అని మాత్రమే తెలుసు అందుకే నవ్వి ఊరుకుంది.

"ఏదైనా వస్తువుని ఏమంటారో, దానిని ఎందుకు ఉపయోగిస్తారో తెలిస్తే చాలు అని నా అభిప్రాయం, ప్రతి భాషలో దాని పేరు తెలుసుకోలేము కదా" అంటూ కనులెగరేసింది వన్య.

మను నవ్వి “అది సరే ఈరోజు ఎంత వరకూ అంది”

“ఎంత వరకు అంటే లాస్ట్ అటెంప్ట్ 5 దగ్గర ఆగిందిగా... ఈసారి 5.5 లేదా 6 ఉండచ్చు అంది” వన్య.

“5000 మీటర్లు ఎక్కేసారా... దేవుడా!” అంది మను.

“దేవుడా ఏముంది ఒకసారి మన రితిక్ 7000 మీటర్లు వెళ్ళాడు అదీ మెడికల్ లీవ్ పెట్టి మరీ”

“మెడికల్ లీవ్ దేనికి” అడిగింది మను.

“తను ఒక బ్యాంక్ ఎంప్లాయ్ కదా అడిగినప్పుడల్లా లీవ్ ఇవ్వరు పైగా రితిక్ ఈ అన్నపూర్ణ పర్వత సమూహం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవడానికి ఓ రెండు నెలలు కేటాయించాడులే అందుకే మెడికల్ లీవ్” అంది వన్య.

“ఓహ్ గ్రేట్” అంది మను.

“సరే ఇక స్టార్ట్ చేద్దామా?” అంది వన్య

“ఒకే ఒక్క నిమిషం...” అని వన్యకి చెప్పింది మను....ఇంతలో ఏదో బీప్ సౌండ్.,

అలా ఆడియో ఫైల్ ప్లే అవడం పూర్తయ్యింది.

ముందుగానే ఆ ఆడియో ఫైల్ డ్యూరేషన్ గమనించిన త్రిలోక్ ఆడియో ఫైల్ ని మళ్ళీ ప్లే చేసే ప్రయత్నం చేయబోయాడు.

“మళ్ళీ ఎందుకు ప్లే చేయడం” అంది అభిజ్ఞ.

“ఏవైనా క్లూస్ దొరుకుతాయని” అన్నాడు త్రిలోక్.

“పెద్ద క్లూనే దొరికింది” అంది అభిజ్ఞ.

“ఏంటది” అడిగాడు త్రిలోక్.

అభిజ్ఞ త్రిలోక్ వైపు చూస్తూ ఒక వాచ్ బయటికి తీసి “మీరు విన్న ఆడియో ఫైల్ రికార్డు చేసింది దీనితోనే”

“అది నీకు ఎలా తెలుసు”

“లాస్ట్ లో వచ్చిన బీప్ సౌండ్ ఈ వాచ్ లో రికార్డ్ చేసిన ఆడియో ఫైల్ కి మాత్రమే వస్తుంది, పైగా ఇంకొక విషయం, ఈ వాచ్ తన ఇన్వెస్టిగేషన్ లో దొరికింది అని మధుకర్ గారే నాకు తిరిగి ఇచ్చారు, కానీ నేను చెక్ చేసినప్పుడు ఈ వాచ్ పని చేసే స్థితిలో లేదు, ఇందులో ఉన్న మెమొరీ కార్డ్ కూడా మిస్ అయ్యింది, దాని గురించి మధుకర్ గారిని

అడిగితే తెలియదు అని చెప్పారు. కానీ ఈ ఫైల్ పేరు మాత్రం డేటా ఫ్రమ్ మెమొరీ కార్డ్ అని ఉంది” అని చెప్పి ఆపింది అభిజ్ఞ.

“అంటే ఏంటి అర్థం, మధుకర్ కూడా నీ దగ్గర ఏదో దాస్తున్నాడా?”

“అవును”

“ఓహ్ అంటే తీగ ఇక్కడ ఉందన్నమాట” అంటూ ఆ పెన్ డ్రైవ్ లో ఉన్న మిగిలిన ఫైల్స్ అన్నీ ఓపెన్ చేయడం మొదలు పెట్టాడు త్రిలోక్. అదే ఫోల్డర్ లో ఉన్న పోస్టుమార్టం రిపోర్ట్స్ ని నిశితంగా పరిశీలించాడు. అభిజ్ఞ మాత్రం వాటిని పట్టించుకోకుండా తీక్షణంగా ఆలోచిస్తూ ఉండిపోయింది. త్రిలోక్ ఆ రిపోర్టులని స్టడీ చేసిన తర్వాత అభిజ్ఞని గమనించి,

“దేని గురించి ఆలోచిస్తున్నావ్ అభిజ్ఞ” అడిగాడు.

“వన్య అనే అమ్మాయి మాటలు కూడా వినిపించాయి కదా వాటి గురించి”

“తన గురించి ఎందుకు అడిగాడు త్రిలోక్”

“ఎందుకంటే ఇది కేవలం వాచ్ కాదు, నేను దీనిని మా అక్క కోసం తయారు చేయించుకున్నాను, ఈ వాచ్ పెట్టుకున్న వ్యక్తికి ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే ఈ వాచ్ కి ఉన్న రెడ్ బటన్ ప్రెస్ చేస్తే చాలు. నాకు లొకేషన్ ఇన్ఫర్మేషన్ వస్తుంది. ఇంకా ఈ వాచ్ పెట్టుకున్న మనిషికి హార్ట్ రేట్ పడిపోతున్నా కూడా నాకు తెలిసిపోతుంది. మనోజ్ఞ పర్వతారోహణకి వెళుతుంది కాబట్టే తనకోసం ఇది డిజైన్ చేయించా కానీ…” అని చెప్పి ఆపింది అభిజ్ఞ.

“ఏంటి కానీ…? ఏం జరిగిందో చెప్పు?” అడిగాడు త్రిలోక్.

“మను పర్వతం నుంచి పడిపోతుంటే తన హార్ట్ బీట్ పడిపోతున్నప్పుడు నాకు ఖచ్చితంగా తెలిసి ఉండేది కానీ డేటా రాలేదు” అంది అభిజ్ఞ.?

“అక్కడ సిగ్నల్స్ ఉంటేనే కదా నీకు డాటా ట్రాన్స్మిట్ అవుతుంది” అడిగాడు త్రిలోక్.

అభిజ్ఞ త్రిలోక్ వైపు చూస్తూ వాచ్ ని టేబుల్ మీద పెట్టి పక్కన ఉన్న పేపర్ వెయిట్ తీసుకుని వాచ్ వెనుక బాగంలో ఒక్క దెబ్బ కొట్టింది. వాచ్ వెనుక వైపు ఉన్న డోర్ ఓపెన్ అయ్యింది.

“ఏం చేస్తున్నావ్, అది మనకున్న ఆధారాలలో ఒకటి” అన్నాడు త్రిలోక్

"ఏమీ చేయట్లేదు, ఇదుగో ఈ వెనుక ఉన్న ట్రాన్స్మీటర్ చూసారా నేనే దగ్గరుండి డిజైన్ చేయించా, దీనికి మొబైల్ సిగ్నల్స్, సిమ్ కార్డ్స్ ఇంకా నెట్వర్క్స్ తో పనిలేదు. నేరుగా శాటిలైట్ నుంచి డాటా ట్రాన్స్మిషన్ జరుగుతుంది" చెప్పింది అభిజ్ఞ.

"ఓహ్ అవునా? పోనీ ఇలా జరిగి ఉండచ్చు కదా, మీ అక్క చనిపోవడానికి ముందే ఈ వాచ్ పాడై పోయి ఉండచ్చు కదా?"

"లేదు త్రిలోక్ గారు, అక్క చనిపోయిన 10 రోజుల తర్వాత కూడా నాకు ఈ వాచ్ లొకేషన్ డేటా వస్తూనే ఉంది, ఆ తర్వాత ఆగిపోయింది.. బహుశా ఉన్న ఛార్జింగ్ పూర్తిగా అయిపోవడం వలన అనుకుంటా" అంది అభిజ్ఞ.

"ఓహ్ అంటే ఆ వాచ్ చనిపోయే సమయంలో మీ అక్కతో లేదనా?"

"అవును"

"ఒకవేళ అది పర్వతం మీద తెగి పడిపోయిందేమో" అన్నాడు త్రిలోక్.

"కానీ అలా తెగి పడిపోతే మధుకర్ గారికి ఎలా దొరికినట్లు?"

"పోనీ, పర్వతం ఎక్కకముందే తెగిపోయి ఉండచ్చు కదా"

"అయ్యుండచ్చు... కానీ ఎందుకో నాకు అలా అనిపించట్లేదు. ఈ వాచ్ కి 10 రోజుల వరకూ ఏమీ కాలేదు, చిన్న దెబ్బకూడా తగల్లేదు, అందుకే పని చేస్తూ ఉండిపోయింది. మంచులో పడిపోతే దొరికే అవకాశం ఉండదు కదా?" అడిగింది అభిజ్ఞ.

"పాయింటే, అభిజ్ఞనే దానిని సేఫ్ గా ఉంచిందేమొ" అన్నాడు త్రిలోక్.

"యెస్ ఇదే నేను చెప్పాలనుకున్నది, అక్కని ఎవరో చంపేసి ఉంటారు, వాళ్ళని పట్టుకోడానికే తను దీనిని ఉంచింది, దీని వలన మనకి తెలుస్తుంది ఎవరు చంపారో" అంది అభి.

"చంపారు అని అంత ఖచ్చితంగా ఎలా చెప్తావ్"

"పోస్టుమార్టం రిపోర్ట్లో ఏముంది సర్" అడిగింది అభిజ్ఞ.

"ఏముంటుంది అంత ఎత్తు నుంచి పడటం వలనే చనిపోయినట్లు ఉంది" అన్నాడు త్రిలోక్.

"పడిపోవడం అంటే ఒకరు పడిపోవచ్చు కానీ రితిక్ ఎందుకు పడిపోయినట్లు, అనుభవజ్ఞుడైన మౌంటెనీర్ అతను. అలా జారీ పడిపోవడం ఏంటి? మను కూడా చాలా మంచి మౌంటెనీర్" అంది అభిజ్ఞ.

"ఎంత గొప్ప వాళ్ళైనా తప్పదు కదా! చావు కబురు పెడితే బతుకుకి సెలవు చీటి రాయాల్సిందే" అన్నాడు త్రిలోక్.

"మనుది చావు కాదు హత్య, ఆ వన్య ఎందుకు చంపి ఉండకూడదు" అంది అభిజ్ఞ.

"ఓహ్ అలా అంటావా నిజమే, వన్య పోస్టుమార్టం రిపోర్ట్ లేదని అలా అనుకుంటున్నావా" అడిగాడు త్రిలోక్.

"అనుకోవడం ఏముంది, అయ్యుండచ్చు కదా"

"అయ్యుండచ్చు, ముందు మొత్తం డేటా చూడనివ్వు" అంటూ మళ్ళీ సిస్టమ్ వైపు చూశాడు త్రిలోక్. అందులో కొన్ని ఫోటోలు ఉన్నాయి, ముందుగా ఒక అబ్బాయి మంచులో కూరుకుపోయినట్లు ఉన్న ఫోటో ఉంది. కానీ ఆ ఫోటో చూసి అభిజ్ఞ ఏమీ మాట్లాడలేదు.

తర్వాత ఫోటో ఓపెన్ చేశాడు త్రిలోక్. అభిజ్ఞ కళ్ళలోంచి నీటి బొట్టు జారింది. "మనూ...." అంటూ బాధ నిండిన గొంతుకతో ఓ సన్నని పిలుపు, అభిజ్ఞ చెంపలు తడిశాయి.

"మొహం కనిపించడం లేదుగా ఎలా గుర్తుపట్టావ్" అని అడిగాడు త్రిలోక్.

అభిజ్ఞ తన చేతి మీద "మను" అని ఉన్న పచ్చ బొట్టు చూయించింది.

ఫోటోలో ఉన్న "అభి" అనే పచ్చబొట్టుని చూసి, అభిజ్ఞ సమాధానం అర్థమై మౌనం వహించాడు త్రిలోక్.

తర్వాతి ఫోటో ఓపెన్ చేశాడు త్రిలోక్, ఆ ఫోటోలో మొహం మాత్రమే కనిపిస్తుంది, మిగిలిన శరీరం అంతా మంచులో కూరుకుపోయి ఉంది. త్రిలోక్ ఆ ఫోటో చూసి

"ఈవిడే వన్య అయ్యుండచ్చు" అన్నాడు.

"అలా ఎలా చెప్తారు" అడిగింది అభిజ్ఞ.

"ఆరోజు అక్కడ ఉన్న డేటా ప్రకారం అక్కడికి వెళ్లింది ముగ్గురే, చనిపోయింది ముగ్గురే కాబట్టి ఈమే వన్య అయ్యుండచ్చు" అన్నాడు త్రిలోక్.

"అంటే వన్య కూడా చనిపోయిందా?" అంది అభిజ్ఞ.

"ఇంకా ఫోటోలు ఉన్నాయి" అంటూ త్రిలోక్ మిగిలిన రెండు ఫోటోలను ఓపెన్ చేసాడు.

అందులో మరో ఇద్దరి శవాలు ఉన్నాయి, ఫోటోలలోనే ఒక పక్కన పేర్లు ఇంకా వివరాలు ఉన్నాయి. ఒక అబ్బాయి అతని పేరు జ్ఞానేశ్వర్, మరో అమ్మాయి పేరు నిఖిల అని ఉంది. ఇద్దరూ పర్వతారోహకులే, ఇద్దరి నివాసం పంజాబ్ సమీపంలోనే అని ఆ వివరాలలో ఉంది. వాటిని చూస్తూ ఇద్దరూ ఆలోచనలో పడ్డారు.

“ముందు వీళ్ళు ఎవరో తెలుసుకుందాం ACP సర్, ఈ కేస్ కి వీళ్ళకి సంబంధం లేకపోతే మధుకర్ గారు ఈ డేటా ఇందులో ఉంచరు, పైగా ఆయన నాతో మాట్లాడిన దాని ప్రకారం మనోజ్ఞది హత్యే” అని చెప్పి పైకి లేచింది అభిజ్ఞ బయటకి నడిచే దిశగా...

“అభిజ్ఞా...” పిలిచాడు త్రిలోక్.

“చెప్పండి సర్”

“వెళ్ళేటప్పుడు ఆ చేతికి కట్టు కట్టించుకుని వెళ్ళు, అలాగే ఊరు దాటి వెళ్ళకు, ఒకవేళ పడితే పంజాబ్ వరకూ వెళ్ళాల్సి రావచ్చు” అన్నాడు త్రిలోక్.

అభిజ్ఞ సరే అన్నట్లు తల కదిల్చి బయటకి నడిచింది.

మరుసటి రోజు ఉదయాన్నే పంజాబ్ లో చనిపోయినట్లుగా ధృవీకరించబడ్డ జ్ఞానేశ్వర్ ఇంకా నిఖిల గురించిన వివరాలను డిపార్ట్మెంట్ సహాయం తో సేకరించే ప్రయత్నం మొదలు పెట్టాడు త్రిలోక్.

వాళ్ళ ఇద్దరి గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి పంజాబ్ లో ఉన్న పోలీసులని చాలా మందిని సంప్రదించాడు. చాలా మందికి ఫోన్ చేశాక ఎక్కువ మంది వద్ద నుంచి తనకి వచ్చిన సమాధానం వాళ్ళు ప్రమాదవశాత్తు చనిపోయారని, ఆ కేస్ ల గురించి ఇన్వెస్టిగేషన్ లాంటివి జరగలేదని.

అయినా ప్రయత్నం ఆపకుండా మరికొంతమంది ఆఫీసర్లకి ఫోన్ చేశాడు త్రిలోక్.

ఆ క్రమంలోనే ఇన్స్పెక్టర్ విరాజ్ కి ఫోన్ చేశాడు

"హలో సర్, కేస్ గురించి ఏదో ఇన్ఫర్మేషన్ కావాలని ఫోన్ చేశారట, నేను విరాజ్ సర్ ఇక్కడ మాన్సాలో సబ్ ఇన్స్పెక్టర్ గా చేస్తున్నాను" అన్నాడు విరాజ్.

హమ్మయ్య ఒక తెలుగువాడు తగిలాడు అని మనసులో అనుకుంటూనే,

"విరాజ్, మాన్సా లోకాలిటీకి చెందిన నిఖిల అనే పేరుగల ఒక అమ్మాయి లాస్ట్ ఇయర్ చనిపోయింది కదా, తన గురించి ఏమైనా తెలుసా?" అడిగాడు త్రిలోక్.

"ఆ పర్వతం మీద నుంచి పడిపోయిన అమ్మాయే కదా సర్?"

"అవును ఆ అమ్మాయే, తన గురించి నీకు తెలుసా?"

"ఆ అమ్మాయి ఎందుకు తెలియదు సర్, చాలా సంపన్నుల కుటుంబానికి చెందిన అమ్మాయి సర్, ఆ లవ్ లాంటివి చేయకపోతే బాగుండేది. వాళ్ళ నాన్న బాగా చూసుకునేవాడు సర్, ఆ అమ్మాయే ఒక పోలీసు ఇన్ఫార్మర్ని ప్రేమించింది. వద్దు అన్నా వాడితోనే ఉండేది. ఎంత చెప్పినా ఎవరి మాట వినేది కాదు, ఇంకా నయం అదృష్టం బావుంది కాబట్టి వాడి దగ్గర ఉన్నప్పుడు చనిపోలేదు. ఏదో పర్వతం ఎక్కడానికి వెళ్ళి చనిపోయిందట సర్" చెప్పాడు విరాజ్.

"సరే ఆ ఇన్ఫార్మర్ ఏమయ్యాడు?"

"నితిన్ గాడా? వాడు ఇక్కడే ఉన్నాడు సర్, మనవాళ్ళే కాస్తో కూస్తో డబ్బులు ఇస్తుంటారు కదా! అందుకే ఇక్కడ నుంచి పోడు"

"వాడి నెంబర్ ఇవ్వు, ఒక వేళ అవసరం ఐతే మాన్సాకి వస్తాం, అక్కడికి వచ్చాక నిన్ను కాంటాక్ట్ అవుతా" అని చెప్పి కాల్ కట్ చేశాడు త్రిలోక్.

15 నిమిషాలు గడిచాక నితిన్ నెంబర్ మెసేజ్ చేశాడు విరాజ్.

త్రిలోక్ కార్ స్టార్ట్ చేసి, ఆడియో ప్లేయర్ కి ఫోన్ ని బ్లూటూత్ ద్వారా కనెక్ట్ చేసి నితిన్ నెంబర్ కి ఫోన్ చేశాడు.

* * *

"కౌన్..." ఫోన్ లిఫ్ట్ చేయగానే అడిగాడు నితిన్.

"హలో నితిన్, దిస్ ఈజ్ త్రిలోక్"

"త్రిలోక్ నా...? 'తెలుగు పేరు లా ఉంది' తెలుగు వాళ్ళా?" అడిగాడు నితిన్.

"అవును తెలుగు వాడినే, పంజాబ్ లో కూడా చాలా మందికి తెలుగు వచ్చని ఈరోజే తెలిసింది" మాట కలుపుతూ అన్నాడు త్రిలోక్.

"వచ్చు ఇంతకీ ఎవరు మీరు?"

"ఎస్పి త్రిలోక్, ఆంధ్ర ప్రదేశ్ నుంచి"

"ఓహ్ ఓకే, కానీ నా దగ్గర మాల్ ఏమీ లేదు సర్, పైగా ఇప్పుడు నేను మాల్ కలెక్ట్ చెయ్యట్లేదు"

"ఇన్ఫర్మేషన్ ఉందా లేదా అని అడగడానికి కాదు చేసింది, కొంచం నీ గురించి మాట్లాడాలి"

"నా గురించి ఏముంటుంది సర్, నేనేం నేరాలు చేయను కదా?"

"నీ వాళ్ళ గురించి" అన్నాడు త్రిలోక్.

"నిక్కీ గురించి ఎందుకు సర్?" అడిగాడు త్రిలోక్.

"తనది హత్య అని నాకనిపిస్తుంది"

"హత్య నా ఎలా తెలుసు సర్ మీకు? మా సార్ వాళ్ళు ఎవరైనా చెప్పారా" అడిగాడు నితిన్.

"మీ వాళ్ళకి ఏం తెలుసు" అన్నాడు త్రిలోక్.

"మా వాళ్ళకి ఏమీ తెలియదు కానీ... ఏదైనా ఇన్ఫర్మేషన్ దొరికిందేమోనని" అన్నాడు నితిన్.

"ఓ ఐతే అది హత్య అని నీకు కూడా అనుమానం ఉందా?"

"నేను అనలేదు కదా సార్"

"అన్నావు కదా ఇన్ఫర్మేషన్ దొరికిందేమో అని, ఒక ఇన్ఫార్మర్ మాల్ దొరకదు అని తెలిస్తే దాని గురించి మాట్లాడడు"

"మీ కాడ కూడా ఇన్ఫర్మేషన్ ని మాల్ అనే అంటారా సర్" అన్నాడు నితిన్.

"టాపిక్ డైవెర్ట్ చెయ్యద్దు నిఖిల్, చెప్పు నీకు ఎందుకు అనుమానం?" అడిగాడు త్రిలోక్

"అనుమానం ఏమీ లేదు సర్" అన్నాడు నితిన్.

"అనుమానం లేదంటే కన్ఫర్మ్ గా మర్డర్ అనేనా? ఈ మాల్ కి నీకు పైసల్ అక్కర్లేదు అనుకుంటా? లేదంటే డబ్బు పంపి అడిగేవాడ్ని" అన్నాడు త్రిలోక్.

నితిన్ ఫోన్ కట్ చేశాడు,, గంట గడిచాక మళ్ళీ ఫోన్ చేశాడు.

"చెప్పు నితిన్" అన్నాడు త్రిలోక్.

"నా ఇన్ఫర్మేషన్ నా దగ్గరే ఉంది, కానీ మీరు నిక్కీది మర్డర్ అంటున్నారు, ఎలా తెలుసు సర్?" అడిగాడు నితిన్.

'అంటే నిజంగా అవి హత్యలే అన్నమాట' అని మనసులో అనుకుని, "ఎలా తెలుసో తర్వాత చెబుతాను ఇప్పుడు నేను చెప్పగలిగే మాట ఒక్కటే నాకు నిఖిల ని హత్య చేసిన మనిషిని పట్టుకోడానికి ఓ మంచి ఇన్ఫార్మర్ సాయం కావాలి" అడిగాడు త్రిలోక్.

"నిజంగా పట్టుకుంటారా సర్" అడిగాడు నితిన్.

"సందేహం దేనికి?"

"దేనికి అంటే ఏం చెప్పను సర్, ఎంత మందికి చెప్పానో తెలుసా సార్, ఆడ జరిగినవి చావులు కాదు హత్యలు అని" అన్నాడు నితిన్.

త్రిలోక్ కార్ బ్రేక్ వేసి, పక్కన ఆపి వాల్యూమ్ పెంచి,

"ఏంటి నితిన్ మళ్ళీ చెప్పు" అన్నాడు.

"నిజం సార్, ఆడ జరిగినవన్నీ చావులు కాదు హత్యలు, ఎవరో కావాలని చేస్తున్నారు?"

"అంత ఖచ్చితంగా ఎలా చెప్తున్నావ్, OG నా, హై కాపీ నా" అడిగాడు త్రిలోక్

"OG మాల్ సర్" అన్నాడు నితిన్.

"నేను వాటిని చూడాలి" అడిగాడు త్రిలోక్.

"మీకు మాల్ ఇస్తే మీరు మళ్ళీ నాకు సాయం చేస్తారని ఎట్లా సర్ నమ్మేది"

"సరే మాల్ మొత్తం వద్దు, మనోజ్ఞ అనే పేరు ఏమైనా?..." అడిగాడు త్రిలోక్

"ఉంది సర్ మీ తెలుగమ్మాయే, ఆ టైమ్లోనే సర్ నిక్కీ కూడా చనిపోయింది" చెప్పాడు నితిన్.

"అవును నా దగ్గర ఫోటో ఉంది" అన్నాడు త్రిలోక్.

"సర్ ఆ మంచులో కూరుకు పోయిన ఫోటో నా"

"అవును అదే"

"అంటే మధుకర్ మీకు తెలుసా?"

"నువ్వేనా ఆ మాల్ ఇచ్చింది అన్నాడు త్రిలోక్"

"నేను ఇవ్వలేదు సర్, ఇంటికి వెతుక్కుంటూ వచ్చారు మాల్ అడిగారు, నేను లేదని చెప్పాను... ఇల్లు మొత్తం చూసి కొన్ని ఫోటోలు కనిపిస్తే తీసుకెళ్ళాడు సర్"

"ఓహ్, ఓకే... ఫోటోలు ఎలా వచ్చాయో అడగలేదా?"

"అసలు ఆయనకి నిక్కీ నా పిల్ల అని తెలియదు సర్, నేను మాల్ కోసం తీసినా అనుకున్నాడు, కానీ అవి నాకోసం ఉంచుకున్నవి సర్" చెప్పాడు నితిన్.

"కేస్ అయ్యాక అవి నీకు ఇస్తా, ముందు మిగిలిన ఇన్ఫర్మేషన్ మొత్తం నాకు పంపించు నేను నీ దగ్గరకి వచ్చాక నిన్ను కలుస్తా ఇద్దరం కలిసి మిగిలిన కేస్ సంగతి చూద్దాం" అన్నాడు త్రిలోక్.

నితిన్ మౌనంగా ఉన్నాడు.

"ఏంటి నితిన్ ఏమైంది., డబ్బు పంపాలా"

"లేదు సర్ ఎంత ఇచ్చినా మాల్ పంపేది లేదు"

"మరి"

"కావాలంటే ఇక్కడికి రండి సర్, చూపిస్తా అట్లా నమ్మి మాల్ ఇవ్వలేను సర్, నేను మా వాళ్ళకి కూడా ఇవ్వకుండా ఉంచాను, వాళ్ళకి ఇవ్వకుండా మీకు ఇస్తే నా మీద నమ్మకం పోతది" అన్నాడు నితిన్.

"త్రిలోక్ అలా కా..." అనబోతూ ఆగాడు.

"ఏమైంది సర్" అడిగాడు నితిన్.

త్రిలోక్ వెనుక నుంచి ఒక టర్బో లారీ వేగంగా రావడాన్ని గమనించి అది కార్ ని ఢీ కొడుతుందేమో అనుకుంటూ బెల్ట్ తీసి డ్రైవింగ్ సీట్ నుంచి ఎడమ వైపుకి గబక్కన జరిగి డోర్ తీసుకుని బయటకు దిగిపోతుండగా ఆ లారీ త్రిలోక్ కార్ ని గుద్దింది. ఆఖరి క్షణంలో దూకి, రోడ్డుకి ఐదు అడుగుల దూరంలో పడ్డాడు కాలు బెణికింది, చేతికి గాయాలు అయ్యాయి. లారీ మాత్రం డామేజ్ అయినా ఆగకుండా వెళ్లిపోయింది.

త్రిలోక్ రోడ్డు పక్కన ఉన్న కిలోమీటర్లు అని రాసి ఉన్న రాయికి ఆనుకుని కూర్చుంటూ నితిన్ కి డైల్ చేశాడు.

"ఏమైంది సర్, ఏదో పెద్ద శబ్దం వచ్చింది షూట్ అవుట్ నా?" అడిగాడు నితిన్.

"లేదు మిత్రులు చిన్న సర్ప్రైస్ ఇచ్చారు, అందుకే కట్ చేశా" అన్నాడు త్రిలోక్.

"పెద్దగా దెబ్బలు తగల్లేదు కదా సర్" అన్నాడు నితిన్.

"లేదు పెద్దగా తగల్లేదు"

"సరే సర్ ఉంటాను, పంజాబ్ వచ్చాక ఫోన్ చేయండి" అని నితిన్ అనగానే,

"ఇంకో రెండు రోజుల్లో స్టార్ట్ అవుతా నితిన్, కొత్త మాల్ ఏదైనా దొరుకుంతుందేమో చూడు" అని చెప్పి ఫోన్ పెట్టేసి, తన ఫ్రెండ్ రోహిత్ కి ఫోన్ చేసి కార్ తీసుకుని వచ్చి పికప్ చేసుకోమని లొకేషన్ పంపించాడు. రోహిత్ ఇంటికి లొకేషన్ దగ్గరే కావడంతో 20 నిమిషాల్లో చేరుకున్నాడు. చేరుకుని తన కార్లో ఇంటికి తీసుకెళ్ళి దెబ్బలకి మందు పూసి, ఆసటగా పిల్లో ఇచ్చి పడుకోమని చెప్పి లోపలికి నడిచాడు రోహిత్.

త్రిలోక్ అభిజ్ఞకి ఫోన్ చేసి,

"చేతికి ట్రీట్మెంట్ తీసుకున్నవా, ఇప్పుడు ఎలా ఉంది?" అడిగాడు

“బాగుంది సర్, మా అక్క గురించి ఏదైనా ఇన్ఫర్మేషన్ దొరికిందా?”

"దొరుకుతుంది అభిజ్ఞ, తప్పకుండా దొరుకుతుంది. సిద్ధంగా ఉండు రెండు రోజుల్లో పంజాబ్ వెళ్ళాలి" అన్నాడు త్రిలోక్.

"ఎందుకు"

"ఎందుకంటే అక్కడకి వెళ్తేనే మనకి మిగిలిన వివరాలు దొరుకుతాయి"

"ఆ నిఖిల కి జ్ఞానేశ్వర్ కి ఏమీ తెలియదు సర్, వాళ్ళ వాళ్ళకి కూడా ఏమీ తెలియదు" అంది అభిజ్ఞ.

"నీకు ఎలా తెలుసు"

"తెలుసు సర్"

"అదే ఎలా? అసలు ఎక్కడున్నావ్"

"నిన్న నైట్ మీ ఇంటి దగ్గర నుంచి వచ్చాక నేరుగా ఇక్కడికే వచ్చాను సర్" అంది అభిజ్ఞ.

"ఏంటి"

"అవును సర్, పంజాబ్ లో ఉన్నాను.."

"కానీ ఒక్క రోజులో ఇన్ఫర్మేషన్ అంతా తెలిసిందా? నిఖిల ఫ్యామిలీ కి కూడా ఎలాంటి సంబంధం లేదు అని చెబుతున్నావ్"

"అది ఇప్పుడు తెలియలేదు సర్. నేనూ, మధుకర్ సర్ క్రితం ఇక్కడికి వచ్చినప్పుడు తెలిసింది" అంది అభిజ్ఞ.

"సరే నువ్వు అక్కడే ఉండు,, అక్కడ ఒకతని దగ్గర కరెక్ట్ ఇన్ఫర్మేషన్ ఉంది అని తెలిసింది" అన్నాడు త్రిలోక్.

"ఎవరతను" అడిగింది అభిజ్ఞ.

"నీకు అవన్నీ ఎందుకు, అక్కడ ఉండు నేను వస్తా రెండు రోజుల్లో"

"చెప్పండి సర్ ఎవరతను, ఎలా నమ్మడం అతన్ని"

"నమ్మచ్చు అభిజ్ఞ, నన్ను నమ్ముతున్నావ్ కదా అలాగే నమ్ము" అన్నాడు త్రిలోక్.

"అతని దగ్గర కరెక్ట్ ఇన్ఫర్మేషన్ ఉందని ఎలా చెబుతున్నారు సర్"

"నేను ఇప్పుడు అవన్నీ చెప్పే పరిస్థితిలో లేను, నా సాయం నీకు అవసరం., నీ సాయం నాకు కాదు" అన్నాడు త్రిలోక్.

"నేను అతనితో మాట్లాడాలి" అంది అభిజ్ఞ."

"ఎందుకు"

"అక్కడ ఎంత మంది చనిపోయారో కనుక్కోవాలి సర్" అంది అభిజ్ఞ.

"నేను అడిగి చెప్తా" అని ఫోన్ కట్ చేసి నితిన్ కి ఫోన్ చేశాడు త్రిలోక్.

నితిన్ మూడు సార్లు రింగ్ అయ్యాక ఫోన్ లిఫ్ట్ చేశాడు.

"అక్కడ మొత్తం ఎంతమంది చనిపోయారో చెప్పు నితిన్" అన్నాడు త్రిలోక్.

"ఇప్పుడు ఎందుకు సర్"

"ఒక చిన్న క్లారిటీ కోసం"

"ఆరుగురు" అన్నాడు నితిన్.

త్రిలోక్ ఫోన్ కట్ చేసి అభిజ్ఞకి ఫోన్ చేసి అదే విషయం చెప్పాడు.

అభిజ్ఞ ఒక నవ్వు నవ్వి "అవునా సర్, సరే" అంది,.

"ఎందుకా నవ్వు, నా అంతట నేను నువ్వు చెప్పినదల్లా చేస్తున్నందుకా?"

"లేదు సర్"

"మరి దేనికి" గట్టిగా అడిగాడు త్రిలోక్.

"ఎందుకంటే అక్కడ మొత్తం చనిపోయింది ఆరుగురు కాదు కాబట్టి అక్కడ నాకు తెలిసి ఇప్పటికి ఎనిమిది మంది చనిపోయారు. ఇంకో ఇద్దరు కూడా అక్కడే చనిపోయారని డౌట్ ఉంది" అంది అభిజ్ఞ.

"అంత ఖచ్చితంగా ఎలా చెబుతున్నావ్" అడిగాడు త్రిలోక్.

"మనోజ్ఞ, నిఖిల, వేద, జ్ఞానేశ్వర్, విక్రమ్, మిథున్, యుక్త ఇంకా కల్యాణ్" ఇవే వాళ్ళ పేర్లు అంది అభిజ్ఞ.

"వాళ్ళ డీటైల్స్ పంపుతావా?" అడిగాడు త్రిలోక్.

"గంట క్రితమే"

"హా గంట క్రితమే"

"మీకు మెయిల్ చేశా, చెక్ చేసి ఫోన్ చేయండి" అని కాల్ కట్ చేసింది అభిజ్ఞ.

తనకి వచ్చిన మెయిల్ ఓపెన్ చేసి చూసుకుని ఆశ్చర్యపోయాడు త్రిలోక్ వివరాలన్నీ పరిశీలించాక అతని ఆశ్చర్యం రెట్టింపు అయ్యింది.

ఇంతలో అభిజ్ఞ ఫోన్ చేసింది.

"మెయిల్ చూసారా సర్"

"చూశాను"

"ఇప్పుడు చెప్పండి ఇంకా ఎవరినైనా కలవాలా?"

"అభిజ్ఞ నేను చెప్పేది జాగ్రత్తగా విను, ప్రస్తుతం నీ దగ్గర నేను చెప్పిన వ్యక్తి దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్ కంటే ఎక్కువ ఇన్ఫర్మేషన్ ఉండచ్చు! కానీ ఒక్క క్లూ కూడా లేని ఈ ప్రయాణంలో ఆయుధాలు ఎంత ముఖ్యమో దారి చూపించే చిన్న కాగడాలు అంతే ముఖ్యం. నీ దగ్గర ఎన్ని ఆయుధాలు ఉన్నా నీ దగ్గర లేని ఏదైనా చిన్న ఇన్ఫర్మేషన్ అతని దగ్గర ఉంటే అది మనకి దారి చూయించేది అయితే దానిని మిస్ అవ్వకూడదు కదా?"

"నిజమే కాకూడదు"

"సో నితిన్ ని కాంటాక్ట్ చెయ్ అతని ఫోన్ నెంబర్ నీకు పంపిస్తున్నా" అన్నాడు త్రిలోక్.

"ఒక వేళ అతను మనల్ని మోసం చేస్తే"

"అతనికి డబ్బు అక్కర్లేదు అభిజ్ఞ, అతనిది కూడా నీలాగే ఎమోషన్ తను ప్రేమించిన అమ్మాయిని పోగొట్టుకున్నాడు. నాకు తెలిసి మోసం చేయడు" అని చెప్పి కాల్ కట్ చేశాడు త్రిలోక్.

***

త్రిలోక్ పంపిన నెంబర్ తీసుకుని కాల్ చేసింది అభిజ్ఞ.

"..." ఫోన్ లిఫ్ట్ చేసినా మౌనం.

"త్రిలోక్ సర్ మీ నెంబర్ కి కాల్ చేయమన్నాడు" చెప్పింది అభిజ్ఞ.

"అవునా! ఇంతకీ నువ్వు ఎవరు?" ఓ అబ్బాయి మాటలు వినిపించాయి.

నితిన్ నా పేరు అభిజ్ఞ, ఆరోజు పర్వతం దగ్గర చనిపోయిన వారిలో మా అక్క కూడా ఉంది, తన మరణం గురించి నేను కొంత ఇన్ఫర్మేషన్ సేకరించాను, నీ దగ్గర ఇంకా ఇన్ఫర్మేషన్ ఉందని త్రిలోక్ గారు ఫోన్ చేసి చెప్పారు అందుకే ఇలా నీకు ఫోన్ చేశా?

"సర్ కి కూడా చెప్పాను మేడమ్, నా దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్ మీకు ఇవ్వలేను, కావాలంటే నేను ఉన్న లొకేషన్ పంపిస్తా ఇక్కడికి రండి, మీకు ఇన్ఫర్మేషన్ చూయిస్తా" అన్నాడు నితిన్.

"సరే నితిన్ లొకేషన్ డీటైల్స్ పంపించండి" అంటూ అభిజ్ఞ కాల్ కట్ చేసింది.

***

20 నిమిషాలు గడిచాక, ఒక క్యాబ్ బుక్ చేసుకుని నితిన్ దగ్గరకి ప్రయాణం అయ్యింది అభిజ్ఞ.

నితిన్ ని చేరుకోవడానికి ఇంకో గంట సమయం పడుతుంది అనగా త్రిలోక్ నుంచి ఫోన్.

"కొంచం జాగ్రత్తగా ఉండు అభిజ్ఞ. నిన్న నాకు ఆక్సిడెంట్ జరిగిన విషయం నీకు చెప్పడం మరిచిపోయాను" అని చెప్పాడు.అవునా మీకు ప్రమాదమేమి జరగలేదు కదా అని అడిగింది అభిజ్ఞ.లేదు నేను బానే ఉన్నాను,నువ్వు జాగ్రత్తగా ఉండు అంటూ హెచ్చరించాడు త్రిలోక్.

"సరే" అని చెప్పి కాల్ కట్ చేసింది అభిజ్ఞ.

పది నిమిషాల తర్వాత క్యాబ్ స్లో అయ్యింది. క్యాబ్ డ్రైవరు తూలుతూ బండి నడుపుతున్నాడు.

"ఏమైంది" అడిగింది అభిజ్ఞ.

డ్రైవరు నుంచి సమాధానం లేదు.

అభిజ్ఞకి త్రిలోక్ మాటలు గుర్తుకి వచ్చాయి, డ్రైవరు స్పృహ కోల్పోతున్నాడు అనిపించింది, అలా అనిపించగానే ముందు సీట్ లోకి కష్టం మీద చేరుకుంది. అప్పటికే కార్ దారి తప్పి పక్కన ఉన్న అడ్డదారిలోకి పోతుంది. అతి కష్టం మీద హ్యాండ్ బ్రేక్ వేసి, పక్కన కూలబడి కూర్చుంది అభిజ్ఞ.

కార్ డ్రైవరు నాడి పట్టుకుని చూసింది, బ్రతికే ఉన్నాడు అని ధృవీకరించుకుని క్యాబ్ డ్రైవరుని అక్కడే వదిలేసి క్యాబ్ దిగి నెంబర్ ప్లేట్ ఫోటో తీసుకుని రోడ్డువైపుకి నడిచింది. ఒకతన్ని లిఫ్ట్ అడిగి మళ్ళీ ప్రయాణం మొదలు పెట్టింది.

***

నితిన్ చెప్పిన లొకేషన్ కి ఫోన్ చేసింది అభిజ్ఞ, అప్పటికే అక్కడ ఉన్న నితిన్ ఫోన్ కట్ చేసి అభిజ్ఞ దగ్గరకి చేరుకుని మనోజ్ఞ మీ అక్క నా?అని అడిగాడు.

"అవును మీకు ఎలా తెలుసు?"

"పోలికలు తెలుస్తున్నాయి, నేను నితిన్" పరిచయం చేసుకున్నాడు నితిన్.

"తెలుగు ఇంత బాగానే మాట్లాడుతున్నారే" అంది అభిజ్ఞ.

"నా పిల్లది తెలుగే, తనకోసమే నేర్చుకున్నా"

"అది సరే, నీ దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్ ఏంటి?"

చూయిస్తా అంటూ తన ఫోన్ బయటకి తీసి గ్యాలరీ ఓపెన్ చేశాడు.

"అందులో చాలా ఫోటోలు ఉన్నాయి"

"అభిజ్ఞ వాటిని చూస్తూ ఇవన్నీ ఎక్కడివి?" అని అడిగింది.

"ఆ పర్వతం దగ్గరకి నేను పోయినా కదా! నాకు పోలీసులతో బాగానే కాంటాక్ట్స్ ఉన్నాయి"

"అవునా మను నీకు ఏదైనా చెప్పిందా"

"ఏంటి చెప్పేది, నేను పోయే సరికి అందరి ప్రాణాలు పోయినాయి, అయినా అందరితో నాకేం పని నా పిల్లని మాత్రమే నేను చూసుకుని వచ్చినా"

"ఇంతకీ తను ఎలా చనిపోయింది, పోస్ట్ మార్టం చేశారా"

"లేదు చేయలేదు, అప్పటికే మంచు ముద్ద అయిపోయింది కదా"

"ఇప్పటి వరకూ అక్కడ చనిపోయిన వారికి ఎవరికీ పోస్ట్ మార్టం చేయలేదా?."

"చేస్తారు కానీ ఉపయోగం ఉండదు.  మంచులో నాని నాని మనిషి మొత్తం మంచు గడ్డలా అయిపోతారు, చేయి పట్టుకుని లేపడానికి చూస్తే అంతవరికూ తెగి వస్తుంది. ఇక పోస్ట్ మార్టం పర్ఫెక్ట్ గా ఏం చేస్తారు మేడం, అక్కడ పని చేస్తున్న ఒక డాక్టర్ చెప్పాడు ఇక్కడ పోస్ట్ మార్టం చేసేది కేవలం శవాన్ని గుర్తు పట్టడానికే అని" అంటూ చెప్పాడు నితిన్.

"ఓహ్ అయితే మనకి పోస్ట్ మార్టం ద్వారా ఏమీ తెలిసే అవకాశం లేదన్నమాట"

"మనిషి గుర్తు పట్టడం మినహాయించి ఏమీ తెలియదు" అన్నాడు నితిన్.

"మరి ఈ ఫోటోల వల్ల ఉపయోగం ఏంటి" అడిగింది అభిజ్ఞ.

"ఇక్కడ చూసారా" ఒక ఫోటో జూమ్ చేసి చూయించాడు నితిన్.

"ఏముంది లోగో అది" అంది అభిజ్ఞ.

"అక్కడున్న లోగో ఒక్కటే కనిపిస్తుందా?" అడిగాడు నితిన్.

"ఇంకేం లేదు కదా!" సందేహంగా అంది అభిజ్ఞ

"సరిగ్గా చూడు తెల్లగా ఓ చిన్న పొరలా ఉంది" నితిన్ ఇంకొంచం జూమ్ చేస్తూ చెప్పాడు.

"అది మంచు అయ్యుండచ్చు, వాళ్ళు ఉన్న చోట మంచు మామూలే కదా" అతిగా ఆలోచించకు అన్నట్లు సమాధానం చెప్పింది అభిజ్ఞ.

"నాక్కూడా మొదట అదే అనిపించింది, కానీ అది మంచు కాదు" నితిన్ నివృత్తి చేస్తున్నట్లుగా చెప్పాడు.

"మంచు కాకపోతే మరేంటి?" అడిగింది అభిజ్ఞ.

"అది దూదిలా కనిపిస్తుంది, కానీ దూది కూడా కాదు" చెప్పాడు నితిన్.

"అభిజ్ఞ నితిన్ ని చూస్తూ నువ్వు ఎంత వరకూ చదువుకున్నావ్" అని అడిగింది.

"నా చదువు ఇప్పుడు నీకు చెప్పాలా" కొంచం విసుగ్గా అన్నాడు నితిన్.

"అదేం లేదులే అసలు నీ సందేహం ఏంటి?" అడిగింది అభిజ్ఞ.

"ఇది మామూలు దూది కాదు, దానిని పట్టుకుంటే మాయం అయిపోతుంది" చెప్పాడు నితిన్.

'పిచ్చిగాని పట్టిందా' అన్నట్లు ఎగాదిగా చూసింది అభిజ్ఞ.

"నిజం నేను పట్టుకుని చూశాను మాయం అయ్యింది" చెప్పాడు నితిన్.

"ఎలా నమ్మమంటావ్"

"అది నా దగ్గర ఇంకా ఉంది"

"మాయమైతే నీ దగ్గర ఇప్పటిదాకా ఎలా ఉంది?" ప్రశ్నించింది అభిజ్ఞ.

"అది చేత్తో పట్టుకుంటేనే మాయమవుతుంది నేను దానిని ఒక పేపర్ సహాయంతో తీసుకుని ఒక చిన్న డబ్బాలో పెట్టి దాచి ఉంచాను"

"ఏది? ఎక్కడ?" చూపించమన్నట్లుగా అడిగింది అభిజ్ఞ.

"నా దగ్గరే" అన్నాడు నితిన్.

"ఉంటే నాకు ఇవ్వు అదేంటో నేను చెబుతా" అడిగింది అభిజ్ఞ.

"నా దగ్గర కొంత మాత్రమే ఉంది" చెప్పాడు నితిన్.

"అయితే ఇప్పుడు ఏమంటావ్?"

"దానిని నువ్వు పట్టుకుని అది కూడా పోతే, నాకున్న చిన్న ఆధారం కూడా పోతుంది" చెప్పాడు నితిన్.

"నన్ను నమ్ము అది పోకుండా నేను కూడా పేపర్ తోనే పట్టుకుంటా"

ఈసారి పిచ్చిగా చూడటం నితిన్ వంతు అయ్యింది.

'నా కర్మ ఇది, ఇలాంటి తింగరోడి హెల్ప్ తీసుకోవాల్సి వచ్చింది' అన్నట్లు చూసింది అభిజ్ఞ.

"అలాచూడకు బుడ్డ పిల్ల, తింగరోడ్ని కాను నేను, నా దగ్గర నిజంగా కొంచమే ఉంది" అని చెప్తుండగా నితిన్ ఫోన్ రింగ్ అయ్యింది.

"క్యా బాత్ హై మియా" ఫోన్ లిఫ్ట్ చేస్తూ అడిగాడు నితిన్.

ఫోన్ లిఫ్ట్ చేసినప్పుడు వచ్చినంత వేగం రాను రాను మాటల్లో రాలేదు, కొంచం బాధ ఇంకొంచం ఆశ్చర్యం కలగలుపుకుని పిచ్చిగా జుట్టు పీక్కోడం మొదలుపెట్టాడు నితిన్.

ఓ ఐదు నిమిషాలు గడిచాక ఫోన్ పెట్టేసి,

"పదా వెళ్దాం" అన్నాడు నితిన్,

"ఎక్కడికి?"

"మళ్ళీ అదే పర్వతం దగ్గర ఇంకొకడు చనిపోయాడంట"

"అదేంటి"

"2017 తర్వాత ఆ పర్వతం ఎక్కడానికి ప్రయత్నించిన ప్రతి ఒక్కడూ చచ్చాడట, నేను ఆరుగురో, ఏడుగురో అనుకున్నా కానీ కనీసం ఓ పాతికమంది అయినా చనిపోయి ఉంటారు" అన్నాడు నితిన్.

అభిజ్ఞ ఏమీ మాట్లాడకుండా ఆలోచిస్తూ నుంచుంది.

"పదా వెళ్దాం" అన్నాడు నితిన్.

"ఒకవేళ ఇప్పుడు కూడా ఆ తెల్ల పొరలాంటిది దొరుకుతుందా"

"నాకు తెలిసి ఖచ్చితంగా దొరుకుతుంది అందుకే వెళ్దాం అంటున్నా" చెప్పాడు నితిన్.

"త్రిలోక్ గారికి ఫోన్ చేసి చెప్పాలి" అంటూ త్రిలోక్ కి ఫోన్ చేస్తూ నితిన్ వెంట కదిలింది అభిజ్ఞ. 10 అడుగులు పడ్డాక లిఫ్ట్ చేశాడు త్రిలోక్ మరో ఇరవై అడుగులు పడే సరికి జరిగింది మొత్తం చెప్పేసి త్రిలోక్ సమాధానం కోసం ఎదురు చూస్తూ నిలుచుంది.

"మీరిద్దరూ అక్కడికి వెళ్ళండి, సాయంత్రం ఫ్లయిట్ కి బయలుదేరి నేను కూడా వస్తాను" అన్నాడు త్రిలోక్.

***

అభిజ్ఞ ఇంకా నితిన్ చేరుకునేసరికి బాడీ పోస్ట్ మార్టంకి వెళ్ళిపోయింది. నితిన్ తనకి ఉన్న కాంటాక్ట్స్ తో అక్కడే ఉన్న ఇన్స్పెక్టర్ తో మాట్లాడి చనిపోయిన వ్యక్తికి సంబంధించిన డౌన్ సూట్ ని చేజిక్కించుకున్నాడు.

అతని సూట్ తీసుకొని రావడాన్ని గమనించిన అభిజ్ఞ వెంటనే నితిన్ ని చేరుకుంది. ఇద్దరూ కలిసి ఆ సూట్ ని ఓపెన్ చేశారు. అందులో నితిన్ ఊహించినట్లే పొగమంచులాంటి కొన్ని లేయర్స్ ఉన్నాయి, ఇవే అవి అన్నాడు నితిన్ ముట్టుకోవడానికి చేతిని ముందుకు కదిలిస్తూ.

"పట్టుకోవద్దు" అంది అభిజ్ఞ.

"ఎందుకు?"

"ఒక వేళ దీని వలనే వాళ్ళు చనిపోయి ఉంటే నీకు కూడా ఏదైనా అవ్వచ్చు కదా"

"నిజమే అభిజ్ఞ కానీ నేను క్రితం పట్టుకున్నప్పుడు నాకు ఏమీ కాలేదు" అని జవాబిస్తూ ముట్టుకున్నాడు నితిన్. కొంచం తీసుకుని తన చేతిలో పెట్టుకుని ఇప్పుడు చూడు అన్నాడు.

ఆ చేతిలోకి తీసుకున్న దూది లాంటి మెటీరీయల్ కొద్ది కొద్దిగా తగ్గడం మొదలు పెట్టింది.

అభిజ్ఞ ఆశ్చర్యంగా చూడ సాగింది.

"నేను చెప్తే నమ్మలేదుగా" అన్నాడు నితిన్,

"ఇప్పుడు నమ్ముతున్నాను" అంది అభిజ్ఞ.

చేతిలో ఉన్న దూది లాంటి వస్తువు ఇంకొంచం తగ్గాక అమ్మా అంటూ నితిన్ చేతిని విదిల్చాడు.

అభిజ్ఞ కంగారు పడుతూ నితిన్ చేయి పట్టుకుంది.

"ఏమీ కాలేదులే" అన్నాడు నితిన్ చేతిని ఇంకొంచం గట్టిగా విదులుస్తూ...

"అభిజ్ఞ మాత్రం చేతిని వదలకుండా పట్టుకుని చూస్తూ ఇంతలా ఎర్రగా కందిపోతే ఏమీ కాలేదు అంటావేంటి" అంది.

"ఇక్కడ అరవద్దు" అన్నాడు నితిన్,

"సరే పదా ముందు ఇక్కడ్నుంచి హాస్పిటల్ కి వెళ్దాం" అంది అభిజ్ఞ.

అలా అక్కడ్నుంచి ఆ సూట్ తో పాటు ఇద్దరూ బయటకి కదిలారు. ఆఖరి గేట్ దాటబోతుండగా మాస్క్ వేసుకుని ఉన్న ఒకతను నితిన్ ని ఆపి ఆ సూట్ ఇవ్వండి అన్నాడు.

నితిన్ మాట్లాడుతూ "నేను కేస్ ఆఫీసర్ పర్మిషన్ తీసుకుని దీనిని తీసుకెళ్తున్నా" అన్నాడు.

అభిజ్ఞ సూట్ ని ఒడిసి పట్టుకుంది.

"ఇవ్వమని చెబుతున్నా కదా" ఎదురుగా ఉన్న వ్యక్తి గట్టిగా అడిగాడు.

"అసలు మీరు ఎవరు మాస్క్ తీసి మాట్లాడండి" అడిగింది అభిజ్ఞ.

"ఇస్తారా లేదా?" గన్ బయటకి తీశాడు ఎదురుగా ఉన్న వ్యక్తి.

అభిజ్ఞ సూట్ ని అతని చేతికిస్తూ "మమ్మల్ని వెళ్ళనివ్వండి" అని అడిగింది.

అతను ఆ డౌన్ సూట్ తీసుకుని పక్కకు జరిగాడు ఇద్దరూ ముందుకి కదిలారు.

"ఎందుకు అభిజ్ఞ ఇచ్చేశావ్ మన దగ్గర్ ఎవిడెన్స్ గా ఉండేది కదా?" అడిగాడు నితిన్.

"ఇప్పుడు నీ ఆరోగ్యం ముఖ్యం పదా వెళ్దాం" అంది అభిజ్ఞ.

అక్కడనుంచి ఇద్దరూ నేరుగా హాస్పిటల్ కి చేరుకున్నారు.

తనకి వచ్చిన మెయిల్ ఓపెన్ చేసి చూసుకుని ఆశ్చర్యపోయాడు త్రిలోక్ వివరాలన్నీ పరిశీలించాక అతని ఆశ్చర్యం రెట్టింపు అయ్యింది.

ఇంతలో అభిజ్ఞ ఫోన్ చేసింది.

“మెయిల్ చూసారా సర్”

“చూశాను”

“ఇప్పుడు చెప్పండి ఇంకా ఎవరినైనా కలవాలా?”

“అభిజ్ఞ నేను చెప్పేది జాగ్రత్తగా విను, ప్రస్తుతం నీ దగ్గర నేను చెప్పిన వ్యక్తి దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్ కంటే ఎక్కువ ఇన్ఫర్మేషన్ ఉండచ్చు! కానీ ఒక్క క్లూ కూడా లేని ఈ ప్రయాణంలో ఆయుధాలు ఎంత ముఖ్యమో దారి చూపించే చిన్న కాగడాలు అంతే ముఖ్యం. నీ దగ్గర ఎన్ని ఆయుధాలు ఉన్నా నీ దగ్గర లేని ఏదైనా చిన్న ఇన్ఫర్మేషన్ అతని దగ్గర ఉంటే అది మనకి దారి చూయించేది అయితే దానిని మిస్ అవ్వకూడదు కదా?”

“నిజమే కాకూడదు”

“సో నితిన్ ని కాంటాక్ట్ చెయ్ అతని ఫోన్ నెంబర్ నీకు పంపిస్తున్నా” అన్నాడు త్రిలోక్.

“ఒక వేళ అతను మనల్ని మోసం చేస్తే”

“అతనికి డబ్బు అక్కర్లేదు అభిజ్ఞ, అతనిది కూడా నీలాగే ఎమోషన్ తను ప్రేమించిన అమ్మాయిని పోగొట్టుకున్నాడు. నాకు తెలిసి మోసం చేయడు” అని చెప్పి కాల్ కట్ చేశాడు త్రిలోక్.

***

త్రిలోక్ పంపిన నెంబర్ తీసుకుని కాల్ చేసింది అభిజ్ఞ.

“...” ఫోన్ లిఫ్ట్ చేసినా మౌనం.

“త్రిలోక్ సర్ మీ నెంబర్ కి కాల్ చేయమన్నాడు” చెప్పింది అభిజ్ఞ.

“అవునా! ఇంతకీ నువ్వు ఎవరు?” ఓ అబ్బాయి మాటలు వినిపించాయి.

నితిన్ నా పేరు అభిజ్ఞ, ఆరోజు పర్వతం దగ్గర చనిపోయిన వారిలో మా అక్క కూడా ఉంది, తన మరణం గురించి నేను కొంత ఇన్ఫర్మేషన్ సేకరించాను, నీ దగ్గర ఇంకా ఇన్ఫర్మేషన్ ఉందని త్రిలోక్ గారు ఫోన్ చేసి చెప్పారు అందుకే ఇలా నీకు ఫోన్ చేశా?

“సర్ కి కూడా చెప్పాను మేడమ్, నా దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్ మీకు ఇవ్వలేను, కావాలంటే నేను ఉన్న లొకేషన్ పంపిస్తా ఇక్కడికి రండి, మీకు ఇన్ఫర్మేషన్ చూయిస్తా” అన్నాడు నితిన్.

"సరే నితిన్ లొకేషన్ డీటైల్స్ పంపించండి" అంటూ అభిజ్ఞ కాల్ కట్ చేసింది.

* * *

20 నిమిషాలు గడిచాక, ఒక క్యాబ్ బుక్ చేసుకుని నితిన్ దగ్గరకి ప్రయాణం అయ్యింది అభిజ్ఞ.

నితిన్ ని చేరుకోవడానికి ఇంకో గంట సమయం పడుతుంది అనగా త్రిలోక్ నుంచి ఫోన్.

"కొంచం జాగ్రత్తగా ఉండు అభిజ్ఞ. నిన్న నాకు ఆక్సిడెంట్ జరిగిన విషయం నీకు చెప్పడం మరిచిపోయాను" అని చెప్పాడు.అవునా మీకు ప్రమాదమేమి జరగలేదు కదా అని అడిగింది అభిజ్ఞ.లేదు నేను బానే ఉన్నాను,నువ్వు జాగ్రత్తగా ఉండు అంటూ హెచ్చరించాడు త్రిలోక్.

"సరే" అని చెప్పి కాల్ కట్ చేసింది అభిజ్ఞ.

పది నిమిషాల తర్వాత క్యాబ్ స్లో అయ్యింది. క్యాబ్ డ్రైవరు తూలుతూ బండి నడుపుతున్నాడు.

"ఏమైంది" అడిగింది అభిజ్ఞ.

డ్రైవరు నుంచి సమాధానం లేదు.

అభిజ్ఞకి త్రిలోక్ మాటలు గుర్తుకి వచ్చాయి, డ్రైవరు స్పృహ కోల్పోతున్నాడు అనిపించింది, అలా అనిపించగానే ముందు సీట్ లోకి కష్టం మీద చేరుకుంది. అప్పటికే కార్ దారి తప్పి పక్కన ఉన్న అడ్డదారిలోకి పోతుంది. అతి కష్టం మీద హ్యాండ్ బ్రేక్ వేసి, పక్కన కూలబడి కూర్చుంది అభిజ్ఞ.

కార్ డ్రైవరు నాడి పట్టుకుని చూసింది, బ్రతికే ఉన్నాడు అని ధృవీకరించుకుని క్యాబ్ డ్రైవరుని అక్కడే వదిలేసి క్యాబ్ దిగి నెంబర్ ప్లేట్ ఫోటో తీసుకుని రోడ్డువైపుకి నడిచింది. ఒకతన్ని లిఫ్ట్ అడిగి మళ్ళీ ప్రయాణం మొదలు పెట్టింది.

* * *

నితిన్ చెప్పిన లొకేషన్ కి ఫోన్ చేసింది అభిజ్ఞ, అప్పటికే అక్కడ ఉన్న నితిన్ ఫోన్ కట్ చేసి అభిజ్ఞ దగ్గరకి చేరుకుని మనోజ్ఞ మీ అక్క నా?అని అడిగాడు.

"అవును మీకు ఎలా తెలుసు?"

"పోలికలు తెలుస్తున్నాయి, నేను నితిన్" పరిచయం చేసుకున్నాడు నితిన్.

"తెలుగు ఇంత బాగానే మాట్లాడుతున్నారే" అంది అభిజ్ఞ.

"నా పిల్లది తెలుగే, తనకోసమే నేర్చుకున్నా"

"అది సరే, నీ దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్ ఏంటి?"

చూయిస్తా అంటూ తన ఫోన్ బయటకి తీసి గ్యాలరీ ఓపెన్ చేశాడు.

"అందులో చాలా ఫోటోలు ఉన్నాయి"

"అభిజ్ఞ వాటిని చూస్తూ ఇవన్నీ ఎక్కడివి?" అని అడిగింది.

"ఆ పర్వతం దగ్గరకి నేను పోయినా కదా! నాకు పోలీసులతో బాగానే కాంటాక్ట్స్ ఉన్నాయి"

"అవునా మను నీకు ఏదైనా చెప్పిందా"

"ఏంటి చెప్పేది, నేను పోయే సరికి అందరి ప్రాణాలు పోయినాయి, అయినా అందరితో నాకేం పని నా పిల్లని మాత్రమే నేను చూసుకుని వచ్చినా"

"ఇంతకీ తను ఎలా చనిపోయింది, పోస్ట్ మార్టం చేశారా"

"లేదు చేయలేదు, అప్పటికే మంచు ముద్ద అయిపోయింది కదా"

"ఇప్పటి వరకూ అక్కడ చనిపోయిన వారికి ఎవరికీ పోస్ట్ మార్టం చేయలేదా?."

"చేస్తారు కానీ ఉపయోగం ఉండదు.  మంచులో నాని నాని మనిషి మొత్తం మంచు గడ్డలా అయిపోతారు, చేయి పట్టుకుని లేపడానికి చూస్తే అంతవరికూ తెగి వస్తుంది. ఇక పోస్ట్ మార్టం పర్ఫెక్ట్ గా ఏం చేస్తారు మేడం, అక్కడ పని చేస్తున్న ఒక డాక్టర్ చెప్పాడు ఇక్కడ పోస్ట్ మార్టం చేసేది కేవలం శవాన్ని గుర్తు పట్టడానికే అని" అంటూ చెప్పాడు నితిన్.

"ఓహ్ అయితే మనకి పోస్ట్ మార్టం ద్వారా ఏమీ తెలిసే అవకాశం లేదన్నమాట"

"మనిషి గుర్తు పట్టడం మినహాయించి ఏమీ తెలియదు" అన్నాడు నితిన్.

"మరి ఈ ఫోటోల వల్ల ఉపయోగం ఏంటి" అడిగింది అభిజ్ఞ.

"ఇక్కడ చూసారా" ఒక ఫోటో జూమ్ చేసి చూయించాడు నితిన్.

"ఏముంది లోగో అది" అంది అభిజ్ఞ.

"అక్కడున్న లోగో ఒక్కటే కనిపిస్తుందా?" అడిగాడు నితిన్.

"ఇంకేం లేదు కదా!" సందేహంగా అంది అభిజ్ఞ

“సరిగ్గా చూడు తెల్లగా ఓ చిన్న పొరలా ఉంది” నితిన్ ఇంకొంచం జూమ్ చేస్తూ చెప్పాడు.

“అది మంచు అయ్యుండచ్చు, వాళ్ళు ఉన్న చోట మంచు మామూలే కదా”  అతిగా ఆలోచించకు అన్నట్లు సమాధానం చెప్పింది అభిజ్ఞ.

“నాక్కూడా మొదట అదే అనిపించింది, కానీ అది మంచు కాదు” నితిన్ నివృత్తి చేస్తున్నట్లుగా చెప్పాడు.

“మంచు కాకపోతే మరేంటి?” అడిగింది అభిజ్ఞ.

“అది దూదిలా కనిపిస్తుంది, కానీ దూది కూడా కాదు” చెప్పాడు నితిన్.

“అభిజ్ఞ నితిన్ ని చూస్తూ నువ్వు ఎంత వరకూ చదువుకున్నావ్” అని అడిగింది.

“నా చదువు ఇప్పుడు నీకు చెప్పాలా” కొంచం విసుగ్గా అన్నాడు నితిన్.

“అదేం లేదులే అసలు నీ సందేహం ఏంటి?” అడిగింది అభిజ్ఞ.

“ఇది మామూలు దూది కాదు, దానిని పట్టుకుంటే మాయం అయిపోతుంది” చెప్పాడు నితిన్.

‘పిచ్చిగాని పట్టిందా’ అన్నట్లు ఎగాదిగా చూసింది అభిజ్ఞ.

“నిజం నేను పట్టుకుని చూశాను మాయం అయ్యింది” చెప్పాడు నితిన్.

“ఎలా నమ్మమంటావ్”

“అది నా దగ్గర ఇంకా ఉంది”

“మాయమైతే నీ దగ్గర ఇప్పటిదాకా ఎలా ఉంది?” ప్రశ్నించింది అభిజ్ఞ.

“అది చేత్తో పట్టుకుంటేనే మాయమవుతుంది నేను దానిని ఒక పేపర్ సహాయంతో తీసుకుని ఒక చిన్న డబ్బాలో పెట్టి దాచి ఉంచాను”

“ఏది? ఎక్కడ?” చూపించమన్నట్లుగా అడిగింది అభిజ్ఞ.

“నా దగ్గరే” అన్నాడు నితిన్.

“ఉంటే నాకు ఇవ్వు అదేంటో నేను చెబుతా” అడిగింది అభిజ్ఞ.

“నా దగ్గర కొంత మాత్రమే ఉంది” చెప్పాడు నితిన్.

“అయితే ఇప్పుడు ఏమంటావ్?”

“దానిని నువ్వు పట్టుకుని అది కూడా పోతే, నాకున్న చిన్న ఆధారం కూడా పోతుంది” చెప్పాడు నితిన్.

“నన్ను నమ్ము అది పోకుండా నేను కూడా పేపర్ తోనే పట్టుకుంటా”

ఈసారి పిచ్చిగా చూడటం నితిన్ వంతు అయ్యింది.

‘నా కర్మ ఇది, ఇలాంటి తింగరోడి హెల్ప్ తీసుకోవాల్సి వచ్చింది’ అన్నట్లు చూసింది అభిజ్ఞ.

“అలాచూడకు బుడ్డ పిల్ల, తింగరోడ్ని కాను నేను, నా దగ్గర నిజంగా కొంచమే ఉంది” అని చెప్తుండగా నితిన్ ఫోన్ రింగ్ అయ్యింది.

“క్యా బాత్ హై మియా” ఫోన్ లిఫ్ట్ చేస్తూ అడిగాడు నితిన్.

ఫోన్ లిఫ్ట్ చేసినప్పుడు వచ్చినంత వేగం రాను రాను మాటల్లో రాలేదు, కొంచం బాధ ఇంకొంచం ఆశ్చర్యం కలగలుపుకుని పిచ్చిగా జుట్టు పీక్కోడం మొదలుపెట్టాడు నితిన్.

ఓ ఐదు నిమిషాలు గడిచాక ఫోన్ పెట్టేసి,

“పదా వెళ్దాం” అన్నాడు నితిన్,

“ఎక్కడికి?”

“మళ్ళీ అదే పర్వతం దగ్గర ఇంకొకడు చనిపోయాడంట”

“అదేంటి”

“2017 తర్వాత ఆ పర్వతం ఎక్కడానికి ప్రయత్నించిన ప్రతి ఒక్కడూ చచ్చాడట, నేను ఆరుగురో, ఏడుగురో అనుకున్నా కానీ కనీసం ఓ పాతికమంది అయినా చనిపోయి ఉంటారు” అన్నాడు నితిన్.

అభిజ్ఞ ఏమీ మాట్లాడకుండా ఆలోచిస్తూ నుంచుంది.

“పదా వెళ్దాం” అన్నాడు నితిన్.

“ఒకవేళ ఇప్పుడు కూడా ఆ తెల్ల పొరలాంటిది దొరుకుతుందా”

“నాకు తెలిసి ఖచ్చితంగా దొరుకుతుంది అందుకే వెళ్దాం అంటున్నా” చెప్పాడు నితిన్.

"త్రిలోక్ గారికి ఫోన్ చేసి చెప్పాలి" అంటూ త్రిలోక్ కి ఫోన్ చేస్తూ నితిన్ వెంట కదిలింది అభిజ్ఞ. 10 అడుగులు పడ్డాక లిఫ్ట్ చేశాడు త్రిలోక్ మరో ఇరవై అడుగులు పడే సరికి జరిగింది మొత్తం చెప్పేసి త్రిలోక్ సమాధానం కోసం ఎదురు చూస్తూ నిలుచుంది.

"మీరిద్దరూ అక్కడికి వెళ్ళండి, సాయంత్రం ఫ్లయిట్ కి బయలుదేరి నేను కూడా వస్తాను" అన్నాడు త్రిలోక్.

***

అభిజ్ఞ ఇంకా నితిన్ చేరుకునేసరికి బాడీ పోస్ట్ మార్టంకి వెళ్లిపోయింది. నితిన్ తనకి ఉన్న కాంటాక్ట్స్ తో అక్కడే ఉన్న ఇన్స్పెక్టర్ తో మాట్లాడి చనిపోయిన వ్యక్తికి సంబంధించిన డౌన్ సూట్ ని చేజిక్కించుకున్నాడు.

అతని సూట్ తీసుకొని రావడాన్ని గమనించిన అభిజ్ఞ వెంటనే నితిన్ ని చేరుకుంది. ఇద్దరూ కలిసి ఆ సూట్ ని ఓపెన్ చేశారు. అందులో నితిన్ ఊహించినట్లే పొగమంచులాంటి కొన్ని లేయర్స్ ఉన్నాయి, ఇవే అవి అన్నాడు నితిన్ ముట్టుకోవడానికి చేతిని ముందుకు కదిలిస్తూ.

"పట్టుకోవద్దు" అంది అభిజ్ఞ.

"ఎందుకు?"

"ఒక వేళ దీని వలనే వాళ్ళు చనిపోయి ఉంటే నీకు కూడా ఏదైనా అవ్వచ్చు కదా"

"నిజమే అభిజ్ఞ కానీ నేను క్రితం పట్టుకున్నప్పుడు నాకు ఏమీ కాలేదు" అని జవాబిస్తూ ముట్టుకున్నాడు నితిన్. కొంచం తీసుకుని తన చేతిలో పెట్టుకుని ఇప్పుడు చూడు అన్నాడు.

ఆ చేతిలోకి తీసుకున్న దూది లాంటి మెటీరీయల్ కొద్ది కొద్దిగా తగ్గడం మొదలు పెట్టింది.

అభిజ్ఞ ఆశ్చర్యంగా చూడ సాగింది.

"నేను చెప్తే నమ్మలేదుగా" అన్నాడు నితిన్,

"ఇప్పుడు నమ్ముతున్నాను" అంది అభిజ్ఞ.

చేతిలో ఉన్న దూది లాంటి వస్తువు ఇంకొంచం తగ్గాక అమ్మా అంటూ నితిన్ చేతిని విదిల్చాడు.

అభిజ్ఞ కంగారు పడుతూ నితిన్ చేయి పట్టుకుంది.

"ఏమీ కాలేదులే" అన్నాడు నితిన్ చేతిని ఇంకొంచం గట్టిగా విదులుస్తూ...

"అభిజ్ఞ మాత్రం చేతిని వదలకుండా పట్టుకుని చూస్తూ ఇంతలా ఎర్రగా కందిపోతే ఏమీ కాలేదు అంటావేంటి" అంది.

"ఇక్కడ అరవద్దు" అన్నాడు నితిన్,

"సరే పదా ముందు ఇక్కడ్నుంచి హాస్పిటల్ కి వెళ్దాం" అంది అభిజ్ఞ.

అలా అక్కడ్నుంచి ఆ సూట్ తో పాటు ఇద్దరూ బయటకి కదిలారు. ఆఖరి గేట్ దాటబోతుండగా మాస్క్ వేసుకుని ఉన్న ఒకతను నితిన్ ని ఆపి ఆ సూట్ ఇవ్వండి అన్నాడు.

నితిన్ మాట్లాడుతూ "నేను కేస్ ఆఫీసర్ పర్మిషన్ తీసుకుని దీనిని తీసుకెళ్తున్నా" అన్నాడు.

అభిజ్ఞ సూట్ ని ఒడిసి పట్టుకుంది.

"ఇవ్వమని చెబుతున్నా కదా" ఎదురుగా ఉన్న వ్యక్తి గట్టిగా అడిగాడు.

"అసలు మీరు ఎవరు మాస్క్ తీసి మాట్లాడండి" అడిగింది అభిజ్ఞ.

"ఇస్తారా లేదా?" గన్ బయటకి తీశాడు ఎదురుగా ఉన్న వ్యక్తి.

అభిజ్ఞ సూట్ ని అతని చేతికిస్తూ "మమ్మల్ని వెళ్ళనివ్వండి" అని అడిగింది.

అతను ఆ డౌన్ సూట్ తీసుకుని పక్కకు జరిగాడు ఇద్దరూ ముందుకి కదిలారు.

"ఎందుకు అభిజ్ఞ ఇచ్చేశావ్ మన దగ్గర్ ఎవిడెన్స్ గా ఉండేది కదా?" అడిగాడు నితిన్.

"ఇప్పుడు నీ ఆరోగ్యం ముఖ్యం పదా వెళ్దాం" అంది అభిజ్ఞ.

అక్కడనుంచి ఇద్దరూ నేరుగా హాస్పిటల్ కి చేరుకున్నారు.

ముందుగా అనుకున్నట్లుగానే త్రిలోక్ అందర్నీ హస్తినాపూర్ లో కలిశాడు.

అభిజ్ఞ చూపుల్లో విరాజ్ చిక్కినట్టే చిక్కి తప్పించుకున్నందుకు బాధ కనిపిస్తుంటే, నితిన్ ఇంకా భాటియా కళ్ళలో విరాజ్ ని ఎవరు హత్య చేశారా అనే సందేహం మెదిలింది.

త్రిలోక్ కాసేపు చనిపోయిన విరాజ్ కూతురి గురించి ఆలోచించి,

"మనం చేసిందేమీ లేదు, విరాజ్ చావుకు మనం కారణం కాదు" అన్నాడు ముగ్గుర్నీ చూస్తూ...

“నిజమే అతని మరణానికి కారణం మనం కాదు, కానీ నష్టపోయింది మనమే. ఎందుకంటే అతని ద్వారా రాబట్టాల్సిన ఇన్ఫర్మేషన్ కోల్పోయాం” అన్నాడు నితిన్.

“ఇన్ఫర్మేషన్ మాత్రమే కాదు ఆ సూట్ కూడా, అదే పెద్ద ఆధారం” అన్నాడు భాటియా.

“విరాజ్ చావుకు కారణం మనమే! మనం తన వెంట పడకపోతే, ఇంటిదాకా వెళ్ళకపోతే అతను బ్రతికే ఉండేవాడు కదా” అంది అభిజ్ఞ.

నితిన్ ఇంకా భాటియా మాటలకి త్రిలోక్ నుంచి ఎటువంటి స్పందన లేదు, కానీ అభిజ్ఞ మాటలకి జవాబుగా

“ఇప్పుడు ఏమంటావ్ అభిజ్ఞ మనం చేసింది!!? సారీ సారీ నేను చేసింది తప్పంటావా?” అడిగాడు త్రిలోక్

“చావుకి కారణం మనం అతన్ని పట్టుకోవడం అన్నది ఎంత నిజమో, అతన్ని చంపేలా మనం ఈ ఎంక్వయిరీ చేయడం తప్పే కాదు అన్నది కూడా అంతే నిజం సర్” అంది అభిజ్ఞ.

అప్పటికి అభిజ్ఞ మాటల్లోని ఆంతర్యం అర్థమయ్యింది నితిన్ కి,

త్రిలోక్ నవ్వుతూ “ఎస్, మనం చేసింది తప్పు కాదు, ఎందుకంటే ప్రతి మనిషిలో చెడు రక్తం ఉంటుంది కానీ అది చెడు చేయమనదు, ప్రాణం తీయమనదు. కానీ చెడు ఆలోచన అలా కాదు అది రక్తంలో కలవకపోయినా దాని పొందు కోరితే ప్రాణం మట్టిలో కలిసేదాకా వదలదు. ఇదే జరిగింది విరాజ్ విషయంలో చెడు ఆలోచన, చెడు మనిషికి అతను చేసిన సాయం అతన్ని మట్టిలో కలిపాయి” అన్నాడు త్రిలోక్.

“అంటే ఏంటి సర్? విరాజ్ కి నేరుగా హంతకులతో సంబంధం ఉంది అనా” అడిగాడు నితిన్.

“చాలా దగ్గర సంబంధం ఉండి ఉండాలి కదా నితిన్? లేదంటే ప్రాణం తీసేంత పరిస్థితి రాదు కదా!” త్రిలోక్ ని అడిగిన ప్రశ్నకు జవాబిచ్చింది అభిజ్ఞ.

“యెస్ అభిజ్ఞ యు ఆర్ కరెక్ట్, మనిషి ఆడే చదరంగంలో అయినా, మనుషులే ఆడబడే జీవన రణరంగంలో అయినా తన ఉనికికి హాని కలుగుతుంది అనే స్థితిలోనే ఎంత దూరమైనా వెళ్ళడానికి మనం తెగిస్తాం. మన ప్రాణాన్ని మరొక ప్రాణంతో భర్తీ చేయడానికి సిద్ధమవుతాం, సో మనం సరైన దారిలోనే ఉన్నాం అది కూడా క్లోజ్ టు ది టార్గెట్” అన్నాడు త్రిలోక్.

ఇంతలో భాటియా ఫోన్ రింగ్ అయ్యింది.

"హలో రంజిత్ చెప్పు" అన్నాడు భాటియా ఫోన్ లిఫ్ట్ చేసి,

"మీరు అడిగింది కరెక్టే సర్ అతని బాడీలో ఉన్న బుల్లెట్ glock-6 గన్ లో నుంచే వచ్చింది" అని చెప్పాడు రంజిత్.

"గుడ్ వర్క్ రంజిత్, ఆ విరాజ్ చనిపోవడానికి ముందు అతని ఫోనుకి వచ్చిన కాల్స్ ట్రేస్ చేయండి, వీలైనంత త్వరగా నాకు డేటా కావాలి" అని రంజిత్ కి అర్థమయ్యేలా చెప్పి కాల్ కట్ చేశాడు.

"ఇప్పుడు కాల్ డేటా చెక్ చేస్తే తను దొరుకుతుందనా మీ ఉద్దేశ్యం?" అడిగింది అభిజ్ఞ.

"ఖచ్చితంగా దొరుకుతుంది, జరిగింది అంతా విరాజ్ చెప్తేనే కదా అతనిని అంత త్వరగా చంపగలిగింది" త్రిలోక్ వైపు చూస్తూ చెప్పాడు భాటియా.

"లేదు మై ఫ్రెండ్, అక్కడ వేరుగా జరిగి ఉండాలి మనం కాల్ డేటా చెక్ చేసినా లేక సిగ్నల్ ట్రైయాంగిలేషన్ చేసి మొత్తం ఇన్ఫర్మేషన్ చెక్ చేసినా మనకి క్లూ దొరక్కపోవచ్చు" అన్నాడు త్రిలోక్.

"ఒక వేళ దొరికితే?" అన్నాడు భాటియా

"నిజమే ఏ చిన్న విషయం వదలకూడదు" అన్నాడు నితిన్.

"వదలమని చెప్పలేదు నితిన్, ఆ ప్రాసెస్ అలా జరగనీ.., కానీ నాకు ఒక సందేహం ఉంది, ఒక వేళ మీరు మీకు కావాల్సిన వాళ్ళ కోసం చేస్తున్నట్లు ఆ విరాజ్ కూడా తనకి కావాల్సిన వాళ్ళ కోసం ఇదంతా చేస్తున్నాడేమో?, తన వాళ్ళతో ఉన్నప్పుడే నేను అతనికి కాల్ చేసి ఉండచ్చు కదా" అన్నాడు త్రిలోక్.

"కానీ సర్ తనకి తన వాళ్ళు ఉంటే ఇప్పుడు తన బిడ్డని ఎవరూ పట్టించుకోకుండా ఎందుకు ఉంటారు?" అడిగింది అభిజ్ఞ.

"అదే కదా ఎందుకుంటారు?" అన్నాడు త్రిలోక్.

"నేను అదే అడుగుతున్నా సర్" అంది అభిజ్ఞ.

"ఆ...అదే..." అని త్రిలోక్ అంటుండగా!?

"అర్థమైంది సర్, నేను ఆ పని మీద ఉంటా" అని అభిజ్ఞ అక్కడ్నుంచి కదిలింది.

నితిన్ ఇంకా భాటియా ఒకరితో ఒకరు కాసేపు మాట్లాడుకుని

"ఇది సరైన మార్గమేనా మనం ఉన్న క్లూస్ వదిలేసి ఆ విరాజ్ కూతురు గురించి కనుక్కుంటూ కూర్చొంటే ఎలా?" అంటూ ఒకే ప్రశ్నని అడిగారు.

"నిజమే భాటియా క్లూస్ అవసరం, నువ్వు ఇందాక చెప్పినట్లు ఆ సూట్ చాలా పెద్ద క్లూ, కానీ మన దగ్గర ఆ క్లూ ఆల్రెడీ ఉన్నప్పుడు దాని గురించి ఎందుకు ఆలోచించడం?" అన్నాడు త్రిలోక్.

"యెస్ సర్ అర్థమైంది, ఆ సూట్ లో ఉన్న లేయర్ నా దగ్గర ఉంది. నేను దానిని తీసుకొస్తా" అంటూ నితిన్ లేవబోయాడు.

"ఒక్క నిమిషం నితిన్" ఆపాడు త్రిలోక్.

"చెప్పండి సర్" వెనక్కి తిరుగుతూ అన్నాడు నితిన్.

"నువ్వు ఆ క్లూ తీసుకొద్దువు కానీ దానికంటే ముందు నువ్వు చేయాల్సిన పని ఒకటి ఉంది"

"ఏంటి సర్ అది?" అడిగాడు నితిన్.

"ఆ విరాజ్ ఎక్కడెక్కడ పని చేశాడో వివరాలు కావాలి ఇంకా అతని అక్కౌంట్ డీటైల్స్ కూడా పూర్తిగా తెలుసుకోవాలి" అన్నాడు త్రిలోక్.

నితిన్ "ఇంత చిన్న పనా! అన్నట్లు" తల కదిల్చాడు.

"నీ ఆరోగ్యం ఈరోజే కదా కుదుటపడింది? ముందు ఈ విరాజ్ సంగతి చూద్దాం!" చెప్పాడు త్రిలోక్.

"సరే సర్" అంటూ నితిన్ విరాజ్ గురించిన వివరాలు సేకరించే పనిలో వెళ్ళాడు.

"సరే మనమేం చేద్దాం? ఆ కాల్ డేటాకోసం ఎదురుచూడటమేనా?" అడిగాడు భాటియా.

"లేదు భాటియా ఆ డేటా మనం ఎదురుచూడకపోయినా వస్తుంది, మనం అంతకంటే ముందు చేయాల్సిన ముఖ్యమైన పని ఒకటుంది, మామూలుగా ఐతే ఆ పని నేనే చేయచ్చు, కానీ ఈ ప్రాంతం గురించి నాకు పూర్తిగా తెలియదు కాబట్టి నీ హెల్ప్ ఖచ్చితంగా కావాలి" అన్నాడు త్రిలోక్.

"తప్పకుండా త్రిలోక్, ముందు ఆ పని ఏంటో చెప్పు?"

"ఏ పర్వతం దగ్గర అయితే మనోజ్ఞ ఇంకా నిఖిల చనిపోయారో ఆ పర్వతం మీదకి వెళ్ళడానికి మరేదైనా మార్గం ఉందా! లేదా? అనేది మనం తెలుసుకోవాలి భాటియా" అని చెప్పి పైకి లేచాడు త్రిలోక్.

“ఈ మాత్రం దానికి ఇంత దూరం తీసుకురావడం ఎందుకు?, నిన్న నితిన్ ని అడ్మిట్ చేసిన హాస్పిటల్ నుంచి ఆ పర్వతం చాలా దగ్గర కదా!” అని అడిగాడు భాటియా.

“వచ్చింది కేవలం దీనికోసమే కాదు భాటియా దారిలో మరొక పని ఉంది, పైగా విరాజ్ గురించి తెలుసుకోవడానికి అభిజ్ఞ ఇంకా నితిన్ లకు ఈ చోటు దగ్గరగా ఉంటుంది కాబట్టి ఇక్కడ ప్లాన్ చేశా” చెప్పాడు త్రిలోక్.

“ఇంతకీ ఆ దారిలో పనేమిటి?”

“ఈ హత్యలు అన్నిటి వెనుక మెడిసిన్ గురించి తెలిసిన వ్యక్తులు ఎవరో ఉన్నారని నా అనుమానం” చెప్పాడు త్రిలోక్.

“ఇంకా అనుమానం ఎందుకు చనిపోయిన వ్యక్తి మెడికల్ అడ్వైజరే కదా?”

“ఆ విషయం తెలిశాకే నా అనుమానం మరింత బలపడింది”

“అంత ఖచ్చితంగా ఎందుకు అనుకుంటున్నావ్” మళ్ళీ అడిగాడు భాటియా.

“క్రితం ఇదే కేసుకి సంబంధించి ఒక పోలీసు ఆఫీసర్ చనిపోయాడు, అతని పోస్ట్ మార్టం రిపోర్ట్ చెక్ చేసినప్పుడు పొటాషియం లెవల్ పెరిగింది అని తెలిసింది, నిన్న అభిజ్ఞ నితిన్ గురించి చెప్పినప్పుడు కూడా డాక్టర్ నితిన్ బాడిలో పొటాషియం లెవల్స్ ఎక్కువ ఉన్నాయని, పొటాషియం రిచ్ ఫుడ్స్ ఇవ్వవద్దు అన్నారని చెప్పింది. మధుకర్ బాడిలో పొటాషియం లెవల్ పెరిగి అరిథ్మియాస్ వలన చనిపోయాడు. నితిన్ బాడిలో తక్కువ శాతంలో పెరగడం వలన కోలుకున్నాడు” అని చెప్పి ఆపాడు త్రిలోక్.

“పూర్తిగా చెప్పు” అన్నాడు భాటియా.

“లోపలికి వెళ్దాం” అని చెప్పి హాస్పిటల్ ముందు కార్ ఆపాడు త్రిలోక్.

“నీకు ఇక్కడ డాక్టర్లు కూడా తెలుసా?” అడిగాడు భాటియా

“ఈ కార్డియాలజిస్ట్ ఇక్కడివాడుకాదులే మా వాడే” అని చెప్తూ “డాక్టర్ హృదయ్” అని రిసెప్షన్లో అడిగాడు త్రిలోక్.

రిసెప్షన్లో ఉన్న వ్యక్తి ఫోన్ చేసి హృదయ్ తో మాట్లాడిన కొద్దిసేపటి తర్వాత, త్రిలోక్ ని తన క్యాబిన్ కి తీసుకెళ్ళడానికి స్వయంగా తానే రిసెప్షన్ దగ్గరకు వచ్చాడు హృదయ్.

“హాయ్ హృదయ్” పలకరించాడు త్రిలోక్.

“హాయ్ త్రిలోక్” హృదయ్ దగ్గరకు చేరుతూ పలకరించాక, భాటియాని పరిచయం చేశాడు త్రిలోక్.

పరిచయాలు అయ్యాక ముగ్గురూ హృదయ్ క్యాబిన్ కి చేరుకున్నారు.

“ఇప్పుడు చెప్పు, ఇంటికి రమ్మంటే రాకుండా ఇక్కడికే వచ్చి మీట్ అయ్యేంత ఇంపోర్టెంట్ విషయం ఏంటి?”

“ఒక కేస్ లో నీ హెల్ప్ కావాలి”

“షూర్, నేను చేయగలిగిన హెల్ప్ తప్పకుండా చేస్తా?”

“మనిషి శరీరంలో పొటాషియం లెవెల్స్ సులభంగా పెంచచ్చా?”

“పెంచచ్చా అంటే శరీరంలో దాని కంటెంట్ కొన్ని హార్మోన్స్ ని ఇంకా డైట్ ని మోనిటర్ చేస్తూ పెంచచ్చు”

“మీలా బ్రతికించడానికి పెంచడం కాదు హృదయ్, చంపడానికి ఉన్నదానికంటే ఇంకా క్లియర్ గా చెప్పాలంటే కేవలం పొటాషియం లెవల్స్ పెంచి మనుషుల్ని చంపచ్చా అనేది త్రిలోక్ డౌట్” చెప్పాడు భాటియా.

“ఏంటీ?” అన్నాడు హృదయ్.

అవునన్నట్లు తల కదిల్చాడు త్రిలోక్.

“ఒకే అర్ధమైంది... నిజానికి పొటాషియం లెవల్స్ పెంచచ్చు. నార్మల్ గా మనకి వాంతులు అయినా లేక డయేరియా వచ్చినా రక్తంలో పొటాషియం కంటెంట్ తగ్గుతుంది. అప్పుడు న్యూట్రల్ సాల్ట్ ఉంది కదా అదే కె.సి.యల్ ఇంజెక్షన్ చేసి పెంచుతాం. అదే పద్దతిలో ఎక్కువ మొత్తాలలో ఇంజెక్ట్ చేస్తే పొటాషియం లెవల్స్ తప్పకుండా పెరుగుతాయి. ఒకవేళ 5.5 దాటిన తర్వాత కూడా మనం పొటాషియం ఇస్తే ఇక అంతే హైపర్కలేమియా వస్తుంది” అని చెప్పాడు హృదయ్.

“ఈ 5.5 ఏంటి” అడిగాడు త్రిలోక్.

“మామూలుగా ఒక లీటర్ రక్తంలో ఎంత పొటాషియం ఉంది అనేది మిల్లీమోల్స్ లో కొలుస్తారు, మనిషి ఆరోగ్యంగా ఉంటే ఈ వాల్యూ ఒక లీటర్ రక్తంలో 3.2 నుంచి 5 మిల్లీమోల్స్ వరకూ ఉంటుంది అది 5.5 దాటిన దగ్గర్నుంచి మనిషి చావుకు దగ్గరవుతాడు. 6 దాటితే ఇక గుండెపోటు వచ్చేస్తుంది” అని బదులిచ్చాడు హృదయ్.

“ఇలా ఇంజెక్షన్ కాకుండా పోస్ట్ మార్టంలో కూడా ఎలా ఇచ్చారో బయటపడకుండా ఇవ్వచ్చా” అడిగాడు త్రిలోక్.

"ఇవ్వచ్చా అంటే ఫుడ్ ద్వారా ఇవ్వచ్చు ఇంకా కొన్ని మార్గాలు ఉంటాయి కానీ వాటి గురించి పూర్తి వివరాలు కావాలంటే నాకు కొంచం టైమ్ ఇస్తే చెబుతా"

"24 గంటల్లో చెప్పగలవా?" అడిగాడు త్రిలోక్.

"అర్థమైంది, ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తెలుసుకుని పూర్తి వివరాలు నీకు ఫోన్ లో చెబుతా ఓకేనా?"

"థాంక్యూ హృదయ్" అంటూ పైకి లేచాడు త్రిలోక్.

"ఏంట్రా లేచావ్" ఇంటికి రావా అడిగాడు హృదయ్.

"ఇంటికా, ఇంటికంటే ఇప్పుడు కష్టంరా వేరే డ్యూటీ పనిమీద వచ్చాను"

"పనిలేకుండా ఎప్పుడూ రావులే, పదండి భాటియా గారు ఇంటికి వెళ్దాం. వీడు ఇక్కడికి వచ్చి ఇంటికి రాలేదంటే ఈయన గారి పెంపుడు తల్లి నాకు భోజనం కూడా పెట్టదు" అన్నాడు హృదయ్.

భాటియా బదులుగా నవ్వాడు.

"సరే పదా అంటూ ఆ పొటాషియం లెవల్స్ గురించి ఆలోచిస్తూనే త్రిలోక్ కూడా నవ్వుతూ హృదయ్ వెంట కదిలాడు.

హృదయ్ కోరినట్లుగానే తనతో కలిసి త్రిలోక్ ఇంకా భాటియా తన ఇంటికి చేరుకున్నారు. హృదయ్ తల్లి త్రిలోక్ ని పలకరించి క్రితం జ్ఞాపకాలన్నీ తలచుకుని మాట్లాడుతుండగా అభిజ్ఞ ఫోన్ చేసింది.

"ఏమైనా వివరాలు తెలిసాయా?" ఫోన్ లిఫ్ట్ చేసి అడిగాడు త్రిలోక్.

"తెలిసాయి కానీ ఉపయోగపడేవి కావు!" చెప్పింది అభిజ్ఞ.

"అంటే అతనికి బంధువులు లేరా?"

"తన తర్వాత తన బిడ్డని పెంచే స్థాయి బంధువులు లేరు, ఉన్న వాళ్ళంతా పలకరింపులకి పరిమితమయ్యేవాళ్ళే"

"అయితే ఒక్క హింట్ కూడా దొరకలేదా"

"ఒకటి ఉంది సర్, అతని జాయినింగ్ లెటర్"

"ఇంతకీ ఎప్పుడు జాయిన్ అయ్యాడు?"

"2017 లో" చెప్పింది అభిజ్ఞ.

"ఆ జాయినింగ్ లెటర్ ని ఒక ఫోటో తీసుకొనిరా, సాయంత్రం కలుద్దాం" అని చెప్పి కాల్ కట్ చేసాడు త్రిలోక్.

అభిజ్ఞతో మాట్లాడాక అకౌంట్ డీటైల్స్ గురించి కనుక్కోమని నితిన్ కి చెప్పిన విషయం గుర్తొచ్చి, నితిన్ కి కాల్ చేశాడు.

"హలో నితిన్, ఆ మెడికల్ అడ్వైజర్ అక్కౌంట్ డీటైల్స్ తెలిసాయా?"

"విరాజ్ సర్ వా?"

"సర్ ఏంటి?"

"సారీ సర్, మా ఊరి స్టేషన్ లో విరాజ్ సర్ ఉన్నారు కదా, ఆయన్ని పిలిచి పిలిచి అలవాటు అయ్యింది"

"ఓకె, అక్కౌంట్ డీటైల్స్ సంగతేంటి?"

"దొరికాయి సర్, అన్నీ చిన్న చిన్న అమౌంట్స్ రెండు రోజులకి ఒకసారి మూడు రోజులకి ఒకసారి సెల్ఫ్ డిపోజిట్స్ ఉన్నాయి"

"సరే, బ్యాంక్ వాళ్ళ దగ్గర AMB డేటా ఉంటుంది అది కనుక్కో" చెప్పాడు త్రిలోక్.

"ఇక్కడే ఉన్నా సర్ కనుక్కుంటా"

"సరే ఆ పని పూర్తవ్వగానే నీ దగ్గర ఉన్న ఆ లేయర్ లాంటి మెటీరియల్ కూడా జాగ్రత్తగా తీసుకునిరా, తెలుసుగా టచ్ చేయద్దు!!!"

"అర్థమైంది సర్ అది మాయం అవుతుందనే కదా!"

"కాదు నువ్వు మాయమవుతావని"

"అర్థం కాలేదు సర్"

"చెప్తా నితిన్ చెప్తా, అది తెలుసుకునే పనిలోనే ఉన్నా నేను, ముందు నువ్వు దానిని తీసుకుని బయలుదేరి నేను షేర్ చేసిన లొకేషన్ కి వచ్చేయ్" అని త్రిలోక్ ఫోనులో చెప్తుంటే విన్నాడు హృదయ్.

"ఏంటి అంత సీరియస్ కేసా?" అడిగాడు హృదయ్.

“హో చాలా...”

“పొటాషియం గురించి అడిగింది ఈ కేస్ కోసమేనా?”

“అవును”

“మరి ఏదో లేయర్ అంటున్నారు?”

“అది ఒక క్లూ హృదయ్, నాకెందుకో దాని వలనే బాడిలో పొటాషియం లెవల్స్ పెరుగుతున్నాయి అనిపిస్తుంది”

“చాలా కన్ఫ్యూజింగ్ గా ఉంది” అన్నాడు హృదయ్.

“అసలు ఏం జరిగిందంటే?” అని త్రిలోక్ చెప్పడం మొదలుపెడుతుండగా నితిన్ నుంచి మెసేజ్ వచ్చింది ‘ఆ మెడికల్ అడ్వైజర్ ఎకౌంట్లో 2017 నుంచి యావరేజ్ మంత్లీ బ్యాలెన్స్ 50 వేలకి మించి ఉంది సర్’ అని.

త్రిలోక్ రిప్లై గా ‘సరే ఇక నువ్వు నీ దగ్గర ఉన్న ఆ క్లూ తీసుకుని ఈ లొకేషన్ కి వచ్చేయ్’ అని లొకేషన్ షేర్ చేశాడు.

“ఎంత వరకూ చెప్పాను?” అన్నట్లు చూశాడు త్రిలోక్.

హృదయ్ నవ్వుతూ “అసలు ఏం జరిగింది అంటే?, అన్నంత వరకూ చెప్పావు”

“ఇప్పుడు చెప్తా హృదయ్” అన్నాడు త్రిలోక్ నవ్వుతూ,

“అమ్మ తినడానికి పిలుస్తుంది” అన్నాడు హృదయ్.

* ఓ గంట గడిచాక *

“ఇప్పుడు క్లియర్ గా చెప్పచ్చు” అడిగాడు హృదయ్.

“దేని గురించి” కలగజేసుకున్నాడు భాటియా.

“మీరు డీల్ చేస్తున్న కేస్ గురించి”

“సరే అసలు ఏం జరిగిందంటే” అని మొదలు పెట్టి పూర్తిగా వివరించాడు త్రిలోక్, ‘ఆ అభిజ్ఞ మీ కూతురిని కిడ్నాప్ చేసిందా?’ అన్నట్లు చూసిన హృదయ్, చివరికి మనోజ్ఞ చావు గురించి తెలిసాక ఓ నిట్టూర్పు విడిచి., “ఆ క్లూ ఇక్కడికి రావడానికి ఎంత టైమ్ పడుతుంది” అని అడిగాడు

"ఇంకో నాలుగు గంటలు పట్టొచ్చు"

"మీరు చెప్పిన దాన్ని బట్టి చూస్తే, శరీరంలోకి కావాలనే పొటాషియం ఇస్తున్నట్లు ఉన్నారు, కానీ మధుకర్ ని పోస్ట్ మార్టం చేసినప్పుడు తెలిసి ఉంటుంది కదా?" ప్రశ్నించాడు హృదయ్.

"తెలియలేదు!! అదే కదా సమస్య, నిజానికి విషం ఇచ్చి చంపి పోస్ట్ మార్టంకి దొరకకుండా తప్పించుకోవడం అంత సులువు కాదు., కానీ ఇక్కడ బాడీలో పొటాషియం లెవల్స్ పెరుగుతున్నాయి, కానీ ఎలా పెరుగుతున్నాయో తెలియడం లేదు" త్రిలోక్ బదులిచ్చాడు.

"తెలివైన హంతకుడు అన్నమాట., ఒకటి చెప్పండి త్రిలోక్! ఇప్పుడు పొటాషియం లెవెల్స్ ఎలా పెరిగాయో తెలుసుకోగలిగితే హంతకుడ్ని పట్టుకోవచ్చా?"

"ఖచ్చితంగా పట్టుకోగలను అన్న నమ్మకం నాకుంది" అని చెప్పి తన దగ్గర ఉన్న కేస్ డేటా ఫోనులో చెక్ చేసుకుంటూ కూర్చొన్నాడు త్రిలోక్.

"అవునూ., ఆ మనోజ్ఞని పర్వతం దగ్గర హత్య చేశారు అని చెబుతున్నారు కదా, ఇంతకీ ఆ పర్వతం పేరు ఏంటి?"

"అనఘ"

"2017 వరకూ ఎవరూ ఎక్కలేదు అని విన్నాను ఆ పర్వతమేనా?" అడిగాడు హృదయ్.

"అదేంటి హిమాలయాల్లో ఉన్న అన్నీ పర్వతాలు ఎవరో ఒకరు ఎక్కుతూనే ఉన్నారు కదా?" అడిగాడు త్రిలోక్.

"లేదు కదా, 2017 లో ఎవరో ఒకరు ఎక్కారు అనుకుంటా! మళ్ళీ ఇంకెవరు ఎక్కలేదు, క్రితం కూడా ఎవరూ ఎక్కినట్లు లేరు నేను రీసెంట్గా పేపర్ లో ఆర్టికల్ చదివాను" చెప్పాడు హృదయ్.

"నిజమా" అన్నాడు త్రిలోక్.

"నిజమో కాదో కన్ఫర్మ్ చేసుకుంటే తెలుస్తుంది నా పేపర్ కలెక్షన్ తెస్తా ఆగు అని తన రీడింగ్ రూమ్ లోకి వెళ్ళాడు హృదయ్"

త్రిలోక్ ఆలోచనలో పడ్డాడు.

“ఎవరూ ఎక్కలేకపోవడం ఏంటి? అదే పర్వతం దగ్గర హత్యలు జరగడమేంటి?” అన్నాడు భాటియా,

“అంటే ఈ విషయం నీకు కూడా తెలియదా, మీకు దగ్గరే కదా ఈ పర్వతం” అడిగాడు త్రిలోక్.

“ఈ అనఘ ఆయువు తీయడానికి ఫేమస్ సర్, ఆశలు తీర్చడానికి కాదు” పేపర్ పట్టుకుని బయటకి వస్తూ అన్నాడు హృదయ్.

“ఒక అమ్మాయి ఎక్కగలిగిన అదే పర్వతాన్ని ఎక్కలేక, ఇప్పటి వరకూ 26 మంది చనిపోయారా?” పేపర్ తిరగేస్తూ అన్నాడు త్రిలోక్.

“అమ్మాయి అయినా తక్కువేమీ కాదు కదా! అబ్బాయిలకి లేని స్కిల్ ఏదో తన దగ్గర ఉండి ఉంటుంది” అన్నాడు భాటియా.

“అయ్యుండచ్చు” అన్నాడు త్రిలోక్ ఏదో ఆలోచిస్తూ… అలా చాలా సేపు ఆలోచించాక అనఘ పర్వతాన్ని ఎక్కిన అమ్మాయిని కలవాలని నిశ్చయించుకున్నాడు.

***

చిన్న చెక్క బాక్స్ లో తన దగ్గర ఉన్న మెటీరియల్ని తీసుకుని హృదయ్ ఇంటికి చేరుకున్నాడు నితిన్. భాటియా, త్రిలోక్ ఇంకా హృదయ్ దానిని చూస్తూ నిలుచున్నారు.

“ఇది దూదిలానే ఉంది కదా?” అడిగాడు భాటియా,

“దూది ఎక్కడైనా మెరుస్తుందా?” అన్నాడు హృదయ్.

“అక్కడక్కడా ఎందుకు ఎరుపు రంగు మరకలు ఏవో ఉన్నాయి” త్రిలోక్ నితిన్ ని చూస్తూ అడిగాడు.

“రక్తం అయ్యుండచ్చు!” అన్నాడు నితిన్

“లేదు నితిన్ రక్తం ఇన్ని రోజులు ఎరుపు రంగులో ఉండదు” అన్నాడు హృదయ్.

“సరే ఇప్పుడు దీనితో ఏం చేద్దాం?” అడిగాడు భాటియా,

ఒక్క నిమిషం సర్ అంటూ హృదయ్ చేతికి హ్యాండ్ గ్లౌజ్ వేసుకుని ఆ దూదిలాంటి పదార్థాన్ని పట్టుకున్నాడు, నితిన్ అక్కడ జరుగుతున్నది చూస్తూ

“ఇదేంటి గ్లౌజ్ వేసుకుంటే ఇది మాయం కాదా?” అన్నాడు.

“అది మాయం కావట్లేదు నితిన్, నీ శరీరంలోకి వెళ్తుంది”

“అంటే ఏంటి”

“నువ్వు హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వాలి వెంటనే” చెప్పాడు హృదయ్.

“నాకు క్యూర్ అయ్యిందని డాక్టర్ చెప్పిన తరువాతే నేను డిశ్చార్జ్ అయ్యాను” చెప్పాడు నితిన్.

“ముందు నా క్లినిక్ కి పదా” గట్టిగా చెప్పాడు హృదయ్.

నలుగురూ కలిసి హృదయ్ పని చేస్తున్న క్లినిక్ కి బయలుదేరారు, హృదయ్ దారిమధ్యలోనే తన ఫ్రెండ్ కి ఫోన్ చేసి ముందు సిటి స్కాన్ కి తరువాత ఆపరేషన్ కి అన్నీ సిద్ధం చేయమని చెప్పాడు.

నలుగురూ హాస్పిటల్ చేరుకున్నారు, నితిన్ ని సిటి స్కాన్ కి పంపి, తన డయాగ్నోస్టిక్ సెంటర్ లో పని చేస్తున్న ఒక బయోకెమిస్ట్ ని పిలిచి ఆ దూది లాంటి మెటీరియల్ ఉన్న బాక్స్ తన చేతికి ఇచ్చి

“పర్సనల్ హెల్ప్ ఒకటి కావాలి తేజ, ఈ మెటీరియల్ గురించి కొన్ని డీటైల్స్ కావాలి, చేత్తో టచ్ చేయద్దు, బాడీలోకి అబ్సార్బ్ అవుతుంది, ఇంకా దాని మీద ఏదో రెడ్ కలర్ కోటింగ్ ఒకటుంది అందులో ఏముందో కూడా తెలియాలి, చాలా అవసరం” అని తేజకి వివరంగా చెప్పాడు హృదయ్.

తేజ ఆ మెటీరియల్ తీసుకుని వెళ్ళాక,

“సిటి స్కాన్ అయిపోయిన వెంటనే అల్ట్రాసౌండ్ స్కాన్ కూడా చేయించాలి” అని త్రిలోక్ కి చెప్పి “వెంటనే వస్తా అని ఫస్ట్ ఫ్లోర్ కి వెళ్ళాడు హృదయ్.

“ఏం జరుగుతుంది?” అడిగాడు భాటియా,

“అతని శరీరంలోకి అ దూది లాంటి పదార్ధం వెళ్ళిందనుకుంటా” చెప్పాడు త్రిలోక్ ఊపిరి గట్టిగా తీసుకుంటూ,

ఇంతలో హృదయ్ తనతో పాటు మరొక డాక్టర్ ని తీసుకువచ్చాడు., స్కాన్ రిపోర్ట్ రాగానే హృదయ్ నితిన్ ని ఆపరేషన్ థియేటర్కి షిఫ్ట్ చేయమని, సర్జరీకి అన్నీ సిద్ధం చేయమని చెప్పాడు.

త్రిలోక్ జరుగుతున్నది గమనిస్తూ నిలుచుండిపోయాడు, భాటియా అప్పటివరకూ జరిగినదంతా చూసి, “నితిన్ కి ఏమీ కాదు కదా?” అని అడిగాడు.

హృదయ్ స్కాన్ రిపోర్ట్ వివరిస్తూ "నితిన్ బాడిలో కొన్ని చోట్ల ఫ్లెష్ లో ఇంకా ఇంటెస్టైన్లో ఆ దూదిలాంటి పదార్ధం స్టిక్ అయ్యింది, దాని వలన చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి కాన్సర్ వచ్చే అవకాశం కూడా లేకపోలేదు, అందుకే ఈ సర్జరీ., అంతకు మించి మరేం లేదు" అని చెప్పి హృదయ్ మరొక సర్జన్ తో కలిసి ఓటి వైపు వెళ్ళాడు.

త్రిలోక్ వెంటనే అభిజ్ఞకి ఫోన్ చేసి, "నువ్వు కూడా ఆ మెటీరియల్ ని పట్టుకున్నావా?" అని అడిగాడు, లేదని జవాబు వచ్చాక, తన ఉన్న హాస్పిటల్ డీటైల్స్ ఇచ్చి అభిజ్ఞని కూడా అక్కడికే రమ్మని చెప్పి కాల్ కట్ చేశాడు.

* * *

అనుకున్న సమయం కంటే ముందే మరొక వైద్యుని సాయంతో ఆపరేషన్ ముగించాడు హృదయ్. త్రిలోక్ థాంక్స్ చెప్పి "ఇంకేం ఇబ్బంది లేదు కదా నితిన్ కి?" అని అడిగాడు.

"లేదు., ఇంకేం కాదు" అని త్రిలోక్ కి జవాబిస్తుండగా వెనుక నుంచి తేజ వస్తూ కనిపించాడు.

"ఏమైనా తెలిసిందా ఆ మెటీరియల్ గురించి" అడిగాడు హృదయ్.

"అది దూది కాదు హృదయ్ గ్లాస్" చెప్పాడు తేజ.

"నేను సిటి స్కాన్ లో చూసినప్పుడే అది గ్లాస్ అని అర్థమైంది ఇంకేమైనా తెలిసాయా?"

"చాలా విషయాలు తెలిసాయి హృదయ్, ఇది గ్లాస్ ఫైబర్ దీనిని గ్లాస్ వూల్ అని కూడా అంటారు. మామూలుగా మనకి కొంచం ఎక్కువ సైజులో మార్కెట్ లో దొరుకుతుంది. దానినే బహుశా ఆర్డర్ మీద ఇంత పలుచగా దూదిలా తయారు చేయించినట్లున్నారు, ఖరీదు కూడా ఎక్కువే! కంటికి కనిపించనంత చిన్న రంధ్రం ఉన్న చోట్ల క్లీన్ చేయడానికి, లేదా వాటిలో ఏదైనా నింపడానికి వీటిని ఉపయోగిస్తారు, అవి కూడా కొంచం మందంగానే ఉంటాయి, ఇవి మాత్రం ఎందుకో మరీ పలచగా చేయించారు, ఎంత సన్నగా చేయించారు అంటే చర్మానికి ఉండే స్వేద గ్రంధుల్లో కూడా సులువుగా పట్టేంత సన్నగా చేయించారు"

"కానీ ఎందుకు అలా చేయించడం" అడిగాడు హృదయ్.

"అది తెలియదు కానీ దాని మీద కేటమిన్ కోట్ చేసి ఉంది"

"వాట్?"

"అవును ఆ రెడ్ రెసిడ్యూ అందుకే ఫామ్ అయ్యి ఉండచ్చు"

"ఓహ్ ఓకే, థాంక్యూ తేజ.. ఇంకేమైనా వివరాలు కావాలంటే అడుగుతా" అని చెప్పి త్రిలోక్ ఇంకా అభిజ్ఞ లను తన వెంట తీసుకుని హాస్పిటల్ లాన్ లోకి చేరుకున్నాడు హృదయ్.

"అంటే పొటాషియం కూడా ఇలాగే ఇచ్చి ఉంటారా" అడిగాడు త్రిలోక్.

"అంతే త్రిలోక్! మనిషిని నేరుగా చంపాలి అనుకుంటే బాడిలో మినరల్ లెవెల్ పెంచి హార్ట్ స్ట్రోక్ వచ్చేలా ప్లాన్ చేసి చంపారు, లేదా పర్వతం ఎక్కే వాళ్ళని చంపాలి అంటే ఇలా కేటమిన్ ఇచ్చి కళ్ళు తిరిగేలా చేసి చంపారు, ఇంకో విషయం ఏంటంటే పోస్ట్ మార్టం లో ఎందుకు బయటపడలేదో తెలిసిందా, ఇవి చాలా చిన్నవిగా ఉన్నాయి స్కాన్ లో కూడా ఏదో చిన్న వెంట్రుకలా కనిపించాయి, తీయడం కూడా చాలా కష్టం అయ్యింది, శరీరంలోకి ఆ గ్లాస్ వూల్ పంపితే చర్మం మీద ఎలాంటి రంధ్రం ఏర్పడదు అందుకే పోస్ట్ మార్టం చేసినప్పుడు ఏమీ తెలిసి ఉండదు" అని చెప్పాడు హృదయ్.

"అంటే ఇదంతా ఎవరూ పర్వతం ఎక్కకూడదనా?" అడిగాడు త్రిలోక్.

"అయ్యుండచ్చు, అందుకే మనోజ్ఞని కూడా చంపి ఉండచ్చు" అంది అభిజ్ఞ.

"సో, ముందు మనోజ్ఞని చంపి ఆ తర్వాత మధుకర్ వాళ్ళని పట్టుకుంటాడు అనే భయంతో మధుకర్ ని టార్గెట్ చేశారా" అన్నాడు త్రిలోక్.

"ముందు హత్యలు చేసింది ఎవరో తెలియాలి సర్" అంది అభిజ్ఞ.

భాటియా ఫోన్ మాట్లాడుతూ బయటకి వచ్చి

"ఆ పర్వతాన్ని ఎక్కడానికి పక్కనే ఉన్న మరొక చిన్న పర్వతం మీద నుంచి మార్గం ఉందట" అని చెప్పాడు.

"యెస్" అన్నాడు త్రిలోక్ భాటియా మాటల్లో తనకి కావాల్సిన సమాధానం విని.

"అనఘ అనే పర్వతం ఎక్కిన అమ్మాయి వివరాలు ఇంకా దానిమీదకి చేరుకోవడానికి వెనుక వైపు నుంచి మరొక పర్వత మార్గం ఉంది కదా, దానిని ఎక్కిన పర్వతారోహకుల లిస్ట్ రెండూ కావాలి" అడిగాడు త్రిలోక్.

"ఎస్ సర్" అని చెప్పి భాటియా ఫోనులో నెంబర్ డైల్ చేస్తూ బయటకు వెళ్ళాడు.

"ఆ వెనుక ఉన్న పర్వతం గురించి ఇప్పుడు ఎందుకు?" అడిగింది అభిజ్ఞ.

“అది చిన్న పర్వతం అభిజ్ఞ, దానిని ఎక్కడానికి ఎవరూ ఆసక్తి చూపరు. ఒకవేళ ఎవరైనా ఎక్కి ఉంటే అనఘ పర్వతం చేరడం కోసమే ఎక్కి ఉండాలి”

“అది సరే సర్, అయినా ఇప్పుడు మనకి కావాల్సింది ఎవరు ఎక్కారు అన్నది కాదు కదా!, ఎవరు వాళ్ళని చంపారు అన్నది కదా?” అడిగింది అభిజ్ఞ.

త్రిలోక్ ఒక నవ్వు నవ్వి “నిజమే ఎవరు చంపారో వాళ్ళని పట్టుకోడానికే ఇదంతా, తప్పకుండా వాళ్ళని పట్టుకుందాం, అది కూడా వీలైనంత త్వరగా! ముందు నువ్వు ఒక పని చెయ్, మనోజ్ఞతో పాటు ఆరోజు పర్వతారోహణకి వెళ్ళిన వాళ్ళ లిస్ట్ ఉంది కదా?”

“హా ఉంది”

“ఆ లిస్ట్ తీసుకురా” అన్నాడు త్రిలోక్.

ఈ–మెయిల్ లో ఉన్న ఫైల్ ని త్రిలోక్ కి ఫార్వార్డ్ చేసింది అభిజ్ఞ.

త్రిలోక్ ఆ చనిపోయిన వాళ్ళ వివరాలు చెక్ చేసి పంపమని కంట్రోల్ రూమ్ లో పని చేస్తున్న తన స్నేహితుడికి సెండ్ చేశాడు. 30 నిమిషాలు గడిచేలోపే తనకి చెప్పిన పని ముగించుకుని త్రిలోక్ ని చేరుకున్నాడు భాటియా, త్రిలోక్ ఆ లిస్ట్ తీసుకుని చెక్ చేయడం మొదలు పెట్టాడు.

మొదటగా అనఘ పర్వతం ఎక్కిన లిస్ట్ లో ఉన్న ఒకే ఒక్క పేరు చూసి ఆ అమ్మాయి పేరు ***రాధ రెబా*** అని చదివి, పేపర్లో చదివిన రెబా పేరు కన్ఫర్మ్ చేసుకుని ఆ లిస్ట్ పక్కన పెట్టేశాడు. రెండవ లిస్ట్ తీసి చూస్తే అందులో చాలా మంది పేర్లు కనిపించాయి దాదాపు 12 పేజీలు లిస్ట్ అది.

“ఇదేంటి అనఘలో సగం ఎత్తుకూడా లేని ఈ చిన్న పర్వతాన్ని ఇంతమంది ఎక్కడం?” అడిగాడు త్రిలోక్.

“అక్కడ వాళ్ళు చెప్పినదాన్ని బట్టి చూస్తే ట్రైనింగ్ ఇవ్వడానికి చిన్న పర్వతాలనే ఎంచుకుంటారట” చెప్పాడు భాటియా.

‘ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యాను’ అన్నట్లు మొహం పెట్టి సరే అంటూ ఆ లిస్ట్ ని తేరిపారా చూడటం మొదలు పెట్టాడు. కొద్దిసేపటి తర్వాత నవ్వుతూ అక్కడ కూడా ***రెబా*** పేరు కనిపించడంతో ఆ పేరు ఉన్న పేజీ ఒక్కటి తీసుకుని మిగతావి భాటియా చేతికి ఇస్తుండగా భాటియా ఫోన్ రింగ్ అయ్యింది.

"హలో ఎవరూ?" అన్నాడు భాటియా.

"అనఘ పర్వతం దగ్గర మరొక హత్య జరిగింది" చెప్పిందో అమ్మాయి.

"ఇంతకీ మీరెవరు?"

"-----" కాల్ కట్ అయ్యింది.

"ఏమైంది భాటియా?"

"ఆ పర్వతం దగ్గర మరొక హత్య జరిగిందట సర్, ఎవరో ఒక అమ్మాయి ఫోన్ చేసి చెప్పింది, చిన్న పాప గొంతులా ఉంది" చెప్పాడు భాటియా.

"ఇన్ఫార్మర్ కాదా?" అడిగాడు త్రిలోక్.

"కాదు సర్"

"అయితే ఆ నెంబర్ డీటైల్స్ కూడా కనుక్కోండి"

"యెస్ సర్" అన్నాడు భాటియా.

తర్వాత నితిన్ ని చూసుకోమని హృదయ్ కి చెప్పి త్రిలోక్, భాటియా ఇంకా అభిజ్ఞ ముగ్గురూ పర్వతం దగ్గరకి ప్రయాణం అయ్యారు. ఆ పర్వతానికి చేరుకోవడానికి ఉండే మొదటి ఘాట్ దగ్గర కార్ ఆపాడు భాటియా.

అభిజ్ఞ కార్ దిగబోతుండగా "నువ్వు కార్ లో ఉండు అభిజ్ఞ, మెయిల్ లో ఉన్న డీటైల్స్ గురించి నీతో మాట్లాడాలి" చెప్పాడు త్రిలోక్.

"సరే" అని కార్ డోర్ వేసింది అభిజ్ఞ.

భాటియా కార్ దిగి పర్వతం వైపు వెళ్ళడం మొదలు పెట్టాడు.

★★★కార్ లో★★★

"మనోజ్ఞ వాళ్ళు పర్వతారోహణకి వెళ్ళిన అదే నెలలోనే రాధ రెబా ఆ పర్వతాన్ని ఎక్కింది" చెప్పాడు త్రిలోక్.

"ఓహ్ అంటే ఆ చిన్న పర్వతం మీద నుంచి అనఘని ఎక్కి..." అడిగింది అభిజ్ఞ.

"హ్మా., తనే అయ్యుండచ్చు, తన వివరాలు కనుక్కోమని చెప్పాను"

"అది సరే, అసలు ఇప్పుడు భాటియా గారిని ఒక్కరినే ఎందుకు పంపించారు?" అడిగింది అభిజ్ఞ.

“ఆరోజు నువ్వు కృతిని అప్పగించడానికి వచ్చినప్పుడు నిన్ను షూట్ చేసిన అమ్మాయే ఒకవేళ ఇదంతా నడిపిస్తూ ఉంటే, ఆ అమ్మాయికి మనమిద్దరం తెలుసు కదా! అందుకే వద్దు అన్నాను”

“మరి భాటియా గారికి ఫోన్ వచ్చింది అంటే ఆయన మనతో ఉన్నారని తెలుసనే కదా?”

“అవును తన ద్వారా మనల్ని రప్పించాలన్నదే ఉద్దేశం అయ్యుండచ్చు” అని చెప్తుండగా త్రిలోక్ ఫోన్ కి మెసేజ్ వచ్చింది.

త్రిలోక్ ఆ మెసేజ్ చూసి “వాట్!” అన్నాడు ఆశ్చర్యపోతూ

“ఏమైంది సర్” అడిగింది అభిజ్ఞ.

“ఆ రెబా తను పర్వతం ఎక్కిన మరుసటి నెలలోనే ఇండియాని వదిలి వెళ్లిపోయింది, వాళ్ళ కుటుంబం అంతా సిడ్నీ లో సెటిల్ అయ్యారట”

“ఓహ్ అలాగా!, కానీ తను ఒకవేళ మనుని చంపి పారిపోయే అవకాశం లేకపోలేదు కదా సర్” అడిగింది అభిజ్ఞ.

“అంటే మిగిలిన వాళ్ళంతా ఎలా చనిపోతున్నారని” త్రిలోక్కి సందేహాలు ఆగలేదు.

“మరి ఇంకెవరు అయ్యుంటారు?” అంది అభిజ్ఞ.

ఇంతలో భాటియా అక్కడికి చేరుకున్నాడు.

“ఏమైంది, ఏమైనా వివరాలు తెలిసాయా” అడిగాడు త్రిలోక్.

“తెలియడానికి ఏముంది, అదే తీరుగా మరో అబ్బాయి... దాదాపు చాలా ఎత్తు వరకూ ఎక్కి ఉంటాడు అట”

“ఛా” అంటూ త్రిలోక్ కార్ దిగాడు.

“ఎక్కడికి” అంది అభిజ్ఞ.

త్రిలోక్ ఫోన్ తీసుకుని తన పై అధికారులకి ఫోన్ చేయడం మొదలు పెట్టాడు, భాటియా సాయంతో ఆ ప్రాంతానికి చెందిన  పోలీసు అధికారుల వివరాలు తీసుకుని, వాళ్ళతో కూడా మాట్లాడి కొన్నాళ్ళపాటు ఆ పర్వతాన్ని ఎక్కడానికి అనుమతి నిషేధించమని తన దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్ గురించి వివరించాడు.

దాదాపు మూడు గంటల చర్చ తర్వాత “కొన్నాళ్ళ పాటు ఆ పర్వతాన్ని ఎక్కడానికి అనుమతి రద్దు చేయడానికి వాళ్ళు ఒప్పుకున్నారు, రెండు మూడు రోజులలో ఈ వే బ్లాక్ చేస్తాం” అని ఆ లొకాలిటీకి చెందిన ఎస్పి తెలియజేశారు.

“ఈ పని మీరు వచ్చిన రోజే చేయాల్సింది, కనీసం ఒక ప్రాణమైనా మిగిలేది” అంది పక్కనే ఉన్న అభిజ్ఞ.

“నిజమే అభిజ్ఞ, కానీ అప్పటికి జరుగుతున్నవి హత్యలని నేను పూర్తి నిర్ధారణకి రాలేదు అందుకే అలా చేయించలేకపోయాను” జవాబిచ్చాడు త్రిలోక్.

★★★

సమయం సాయంత్రం అయ్యింది, నితిన్ ఆరోగ్యం గురించి తెలుసుకుని భాటియాని ఇంటికి పంపించేసి,

“ఈ కేస్ గురించి మనం ఏదో క్లూ మిస్ అవుతున్నాం” అభిజ్ఞని చూస్తూ అన్నాడు త్రిలోక్.

“దాదాపు అన్నీ కోణాల్లో చూశాం కదా” అంది అభిజ్ఞ.

“నిజమే కానీ, ఎందుకో డైవెర్ట్ అయ్యామ్ అనిపిస్తుంది, ఇలానే వెళ్తే మనుని చంపిన వాళ్ళని పట్టుకోలేమేమో అనిపిస్తుంది” అన్నాడు త్రిలోక్.

“మీకు అలా ఎందుకు అనిపిస్తుందో నాకు తెలియట్లేదు సర్, కానీ నేను అలా అనుకోవట్లేదు, ఖచ్చితంగా పట్టుకుంటాను. అసలు పట్టుకోలేను అనుకోవడానికి నావైపు నుంచి ఏ చిన్న డీటైల్ కూడా మిస్ అవ్వలేదు సర్, నా అక్కని చంపేశారని అనుమానం కలిగిన రోజు నుంచి తనకి సంబంధించిన అన్నీ విషయాలు పూసగుచ్చినట్టు కలెక్ట్ చేశా. ప్రతి చిన్న డీటైల్స్ ని క్లియర్ గా అబ్సర్వ్ చేశా, ఆ డీటైల్స్ అన్నీ మీకు కూడా పంపించా కదా” అడిగింది అభిజ్ఞ.

“అవును పంపించావు”

“మరి నా వైపు నుంచి ఏమైనా పొరపాటు జరిగిందా”

“నీ వైపు నుంచి పొరపాటు అనట్లేదు, ఎక్కడో రాంగ్ స్టెప్ పడింది అంటున్నా”

“...” అభిజ్ఞ మారు మాట్లాడలేదు.

“సరే అభిజ్ఞ, నువ్వు రెస్ట్ తీసుకో రేపు ఉదయం మాట్లాడదాం” అన్నాడు త్రిలోక్.

అభిజ్ఞ సరే అన్నట్లు తల కదిల్చి ముందుకి నడిచి ఆగింది.

“ఏమైంది?” త్రిలోక్ ప్రశ్నించాడు.

“నేను పోలీస్ ఆఫీసర్ ని కాదు, కానీ నేను నా శక్తికి మించి ఇన్ఫర్మేషన్ సేకరించా, మీరేమో ఇప్పుడు ఇలా అంటున్నారు” తల పైకి లేపకుండానే మాట్లాడింది అభిజ్ఞ.

"నేను అన్నది ఆ ఉద్దేశ్యంలో కాదు" అన్నాడు త్రిలోక్.

"సరే సర్ ఒకటి చెప్పండి, నేను కలెక్ట్ చేసిన ఇన్ఫర్మేషన్ తోనే మధుకర్ గారు హంతకులు ఎవరో కనిపెట్టారు, అందుకే ఆయన చంపబడ్డారు, దానర్థం మన దగ్గర ఉన్న ప్రతి క్లూ సరైన దారిలోనే నడిపిస్తుందనే కదా?"

"..." త్రిలోక్ కి ఏం చెప్పాలో అర్థం కాలేదు... కొంచం సేపటి తర్వాత,

"నువ్వన్న ప్రతి మాటా నిజమే అభిజ్ఞ, కానీ నేను అన్నది కేవలం మనం ఎక్కడో ఏదో మిస్ అవుతున్నామ్ అని, అంతే గానీ కేస్ పూర్తిగా సాల్వ్ చేయకుండా వదిలేస్తా అని కాదు"

"_ _ _" అభిజ్ఞ మౌనంగా నిలుచుంది.

"సరే అభిజ్ఞ ఒక విషయం చెబుతా జాగ్రత్తగా విను, నువ్వు అడిగావు కదా నీవైపు నుంచి ఏదైనా పొరపాటు ఉందా అని, ఉంది" అన్నాడు త్రిలోక్.

"ఏంటది" కోపంగా చూస్తూ అడిగింది అభిజ్ఞ.

"నువ్వు డీటైల్స్ సేకరించావు, ప్రతీ చిన్న విషయాన్ని చాలా నిశితంగా ఆలోచించావు కానీ ఒక్క విషయం మర్చిపోయావు"

"ఏంటది" మళ్ళీ అదే మాట అభిజ్ఞ నోటి నుంచి.

"నిజంగా మనోజ్ఞది హత్య ఐతే ఎందుకు హత్య చేయబడింది?"

"అంటే ఏంటి సర్, అది మనకి ఎలా తెలుస్తుంది"

"కదా, ముందు అది తెలుసుకోవాలనే నేను ఆలోచిస్తున్నది"

"అంటే మను ఏదైనా చేసిందనా మీ ఉద్దేశం"

"మళ్ళీ వేరేలా అర్థం చేసుకుంటున్నావ్ అభిజ్ఞ"

"అందుకేనా సర్ పట్టుకోలేము అంటున్నారు, కేస్ వదిలేస్తారా సర్., ఆ ఇన్స్పెక్టర్ ని చంపినందుకా ఇలా చేస్తున్నారు, అయినా మీరు వదిలినా నేను వదలలేను సర్" అంది అభిజ్ఞ.

"బాధలో ఏదేదో మాట్లాడుతున్నావ్ అభిజ్ఞ! నీ ఆలోచన మార్చుకో, గుర్తుపెట్టుకో ఈ క్షణం నీకు మాటిస్తున్నా, మనోజ్ఞని చంపినది ఎవరో తెలుసుకునే వరకూ ఈ కేస్ వదిలిపెట్టను" అన్నాడు త్రిలోక్.

కృతజ్ఞతని, మరి అక్కని ఎందుకు చంపారు అని అడుగుతున్నారు అన్న అనుమానాన్ని కళ్ళలో నింపుకుని చూసింది అభిజ్ఞ.

సరే ఇటురా అంటూ తన ఫోన్ లో మెయిల్ ఓపెన్ చేసి అభిజ్ఞ పంపిన డీటైల్స్ చెక్ చేయడం మొదలు పెట్టాడు త్రిలోక్.

ఓ ఇరవై నిమిషాలు గడిచాక చనిపోయిన వారి ఫోటోలన్నీ తిరగేశాడు, ఏమీ కనిపించలేదు. ఒక కొలిక్కి రాదు ఈ కేస్ అనుకుంటుండగా మనుతో పాటు చనిపోయిన రితిక్ ఫోటోస్ మళ్ళీ చెక్ చేశాడు ఏ సందేహం కలగలేదు పోస్టుమార్టం రిపోర్ట్ కూడా ఎలాంటి క్లూ మిగుల్చలేదు, అనుకుంటూ ఫోన్ పక్కన పడేశాడు. అభిజ్ఞ కూడా అదే డేటాని చూస్తూ కూర్చుంది.

'ముందు ఉన్న ఇన్ఫర్మేషన్ మొత్తం కలెక్టివ్ గా చూస్తే ఎక్కడ డీటైల్స్ మిస్ అయ్యామో తెలుస్తుంది' అనుకుంటూ లేచి సిస్టమ్ తీసుకుని అప్పటి వరకూ తన దగ్గర ఉన్న ఇన్ఫర్మేషన్ ని ఒకచోట రాయడం మొదలు పెట్టాడు.

రాస్తూ రాస్తూ...

"ఇలా చూడు అభిజ్ఞ నేను రాసిన ఆర్డర్ లో ఆ డేటాని చూస్తూ ఏం జరిగిఉంటుందో నువ్వు కూడా ఊహించు నేను కూడా ఆలోచిస్తా ఏదైనా సందేహంగా అనిపిస్తే వెంటనే చెప్పు"

సరే అన్నట్లు తల కదిల్చింది అభిజ్ఞ.

"మనోజ్ఞ, రితిక్ ఇంకా వన్య ముగ్గురూ కలిసి పర్వతారోహణ మొదలు పెట్టారు. ముగ్గురూ చనిపోయారు. పర్వతం ఎక్కేటప్పుడు బ్యాలెన్స్ కాకపోవడం వలన చనిపోయారని రిపోర్ట్స్ ఉన్నాయి. మనోజ్ఞకి ఎలాంటి అనారోగ్యం లేదు. అప్పటికే చాలా పర్వతాలు ఎక్కింది. రితిక్ బ్యాంక్ ఎంప్లాయ్ ఇంకా పర్వతారోహణలో చాలా ప్రావీణ్యం ఉన్న వాడు. ముగ్గురూ దాదాపు కొద్ది నిమిషాల వ్యవధిలోనే చనిపోయారు. ఇక ఫ్యామిలీ విషయాలకి వస్తే మనోజ్ఞ కుటుంబం గురించి మనకు తెలుసు. పైగా మనోజ్ఞకి పెళ్ళి కాలేదు. రితిక్ కి తల్లిదండ్రులు లేరు, ఇంతకీ రితిక్ కి పెళ్ళి అయ్యిందా?"

"అయ్యింది కానీ భార్య లేదు"

"ఓహ్ ఒకే, రితిక్ భార్య లేదు. మరి వన్యకి పెళ్ళి అయ్యిందా?"

"లేదు కాలేదు" చెప్పింది అభిజ్ఞ.

"గుడ్... కానీ" ఆలోచిస్తూ మళ్ళీ 'కానీ' అన్నాడు త్రిలోక్

"ఏంటి కానీ" అడిగింది అభిజ్ఞ.

"రితిక్ భార్యకి ఏమైంది?"

"ఏమైంది చనిపోయింది, రితిక్ చనిపోయినట్లుగానే పర్వతం మీద నుంచి పడిపోయి"

"నిజమా!" అన్నాడు త్రిలోక్.

"అవును" అంది అభిజ్ఞ.

"పోస్టుమార్టం చేశారా?"

"చేశారు అందులో కూడా అదే తేలింది కానీ తను మనులా చనిపోలేదు తనది ప్రమాదమే ఎందుకంటే ప్రత్యక్ష సాక్షి చెప్పాడు అది ప్రమాదం అని"

"అవునా, ఇంతకీ ఎవరా ప్రత్యక్ష సాక్షి?"

"రితిక్" చెప్పింది అభిజ్ఞ.

"సూపర్ అతని భార్య చనిపోతుంటే అతను చూస్తూ ఉండిపోయాడా" అడిగాడు త్రిలోక్.

"చూస్తూ ఉండిపోవడం కాదు ఏమీ చేయలేకపోయాడట, ఆమెని కాపాడటానికి రితిక్ దూకబోతుంటే అతనిని ఆపి అతనికంటే ఎక్స్‌పీరియన్స్ ఉన్న మరో మౌంటెనీర్ దూకాడట"

"ఓహ్ కానీ కాపాడలేకపోయాడు అంతేనా?"

"అది మాత్రమే కాదు అతను కూడా ఆ ప్రమాదంలోనే చనిపోయాడు" చెప్పింది అభిజ్ఞ.

"మరి ఇవన్నీ నాకు ముందు చెప్పలేదు, పైగా నువ్వు పంపిన డీటైల్స్ లో కూడా వీటి గురించి మెన్షన్ చేయలేదు" అడిగాడు త్రిలోక్.

"నేను కేవలం మనోజ్ఞని ఎవరు చంపారు అనేది మాత్రమే తెలుసుకోవాలి అనుకున్నా త్రిలోక్ గారు, నాకు సమాధానం కావాల్సిన ప్రశ్నకీ వీటికి ఏంటి సంబంధం?" అడిగింది అభిజ్ఞ.

"మనిషి ఎమోషనల్ అయినప్పుడు తన కర్తవ్యాన్ని మర్చిపోతాడు, తెలివి కోల్పోతాడు... నీ విషయం లో కూడా అదే జరిగింది, ఇన్ని రోజులు ఈ కేస్ సాల్వ్ కాకుండా ఉండటానికి ఇవన్ని వదిలేయడమే కారణం అయ్యుండచ్చు" అన్నాడు త్రిలోక్.

"త్రిలోక్ గారు మీరు కూడా ఇవన్నీ ఎప్పుడూ అడగలేదు కదా!" అని అభిజ్ఞ అడిగింది.

ఇంతలో భాటియా లోపలికి వచ్చాడు.

"ఏమైంది" అడిగాడు త్రిలోక్.

"నాకు ఫోన్ చేసిన అనఘ దగ్గర ఎవరో చనిపోయారు అని చెప్పారు కదా?"

"అవును అది ఎవరో తెలిసిందా?"

"తెలిసింది సర్ ఆ నెంబర్ ప్రూఫ్స్ క్రితం చనిపోయిన మెడికల్ అడ్వైజర్ ది"

"అదేంటి మరి కాల్ చేసింది ఎవరో కాల్ బ్యాక్ చేసి ఎంక్వయిరీ చేశారా"

"విరాజ్ కూతురు అట సర్"

"ఏంటి ఆ చిన్న పిల్లనా మీకు కాల్ చేసి చెప్పింది"

"అవును సర్ ఎవరో తనతో అలా చెప్పించారు" చెప్పాడు భాటియా.

"అయితే పదండి వెళ్దాం ఎవరు చెప్పించారో కనుక్కుందాం వాళ్ళ ద్వారా పట్టుకోవచ్చు" అంది అభిజ్ఞ.

"ఆగు అభిజ్ఞ" అన్నాడు త్రిలోక్.

"ఏమైంది? ఎందుకు?" అభిజ్ఞ ముందుకు కదలబోతూ అడిగింది.

"అక్కడ క్రిమినల్ మనకి కేవలం ఇన్ఫర్మేషన్ మాత్రమే ఇవ్వలేదు వార్నింగ్ కూడా ఇస్తున్నారు" అన్నాడు త్రిలోక్.

"అది ఎలా సర్?" అడిగాడు భాటియా.

అభిజ్ఞ ఒక అడుగు వెనక్కి వేసి "అర్థమైంది సర్, మనం ఇప్పుడు విరాజ్ కూతురు దగ్గరకి వెళ్తే విరాజ్ ని చంపినట్టే" అని చెప్పి ఆపింది.

త్రిలోక్ ఆలోచిస్తూ పక్కనే ఉన్న సోఫాలో కూలబడ్డాడు.

"సరే ఇన్ని రోజులు ఆ హత్యలు చేయించిన వాళ్ళు ఆడించిన ఆట ఆడాము కదా!, ఇక మన ఆట అడదాం చిన్న పిల్లని కూడా చంపుతా అని బెదిరించే స్థాయికి దిగజారడం అంటే ఖచ్చితంగా ఆ హత్యలు చేస్తున్న వాడికి పిచ్చి అయినా అయ్యుండాలి లేదా సైకోగా అయినా మారి ఉండాలి" అన్నాడు త్రిలోక్.

"ఇంతకీ ఏంటి ప్లాన్?" అడిగింది అభిజ్ఞ.

"ఇక ప్లాన్స్ ఏమీ లేవు, ఇన్ని రోజులు హత్యలు చేయడానికి ఏదైనా కారణం ఉందేమో, కారణం తెలుసుకుని హంతకులని పట్టుకుందాం అనుకున్నా, కానీ విరాజ్ ని, విరాజ్ కూతుర్ని ఇంకా ఎంతో మంది పర్వతారోహకులని చంపడానికి వెనుక కారణం ఉందని నేను అనుకోవట్లేదు. ఒకవేళ ఏదైనా కారణం ఉన్నా అది ఇక నాకు అనవసరం. ఇక ఒక్క ప్రాణం పోయినా సహించేది లేదు"

"సరే త్రిలోక్ సర్, ఇప్పుడు ఏం చేద్దాం చెప్పండి?"

"రాధ రెబా హిస్టరీ చెక్ చేయండి. తను నిజంగా ఆ అతి కష్టమైన అనఘ పర్వతం ఎక్కిందా లేదా అనేది ముందు కన్ఫర్మ్ చేసుకోవాలి"

"పేపర్లో కూడా వేశారు కదా రెబానే ఎక్కిందని" అడిగాడు భాటియా.

"సరే నువ్వు ఎంతో కష్టపడి ఒక విజయం సాధిస్తే ఏం చేస్తావ్?" అడిగాడు త్రిలోక్.

"సెలబ్రేట్ చేసుకుంటా?"

"చేసుకుని దానిని వదిలేస్తావా?"

"అలా ఎందుకు వదిలేస్తామ్ సర్, మనం ఎంతో కష్టపడితేగాని ఫలితం రాదు పైగా ది బెస్ట్ ఇవ్వాలి అంటే దాని మీద మనకి ఎంత నిబద్ధత ఉండాలి?" అన్నాడు భాటియా.

"కదా!! మరి ఈ రెబా ఎందుకు పర్వతారోహణ మానేసి అలా సిడ్నీ వెళ్ళి సెటిల్ అయ్యింది"

"పెళ్లి చేసుకున్నాక కష్టం కదా సర్?" అడిగింది అభిజ్ఞ.

"అందుకే అన్నీ కనుక్కోండి, పెళ్ళి ఎప్పుడయ్యింది? ఆమె ఎందుకు వెళ్లింది? అన్నింటికీ మించి తను అంతకు ముందు ఎన్ని పర్వతాలు ఎక్కింది అంటే తను పర్వతారోహణలో ఎక్స్పర్ట్ అవునా? కదా? ఈ ప్రశ్నలు అన్నింటికి నాకు సమాధానం కావాలి" చెప్పాడు త్రిలోక్.

"సరే సర్, కనుక్కుంటాం" అని చెప్పి భాటియా అక్కడ్నుంచి కదిలాడు.

"రెబా గురించి పేపర్ ఆర్టికల్ ని మళ్ళీ చదివినప్పుడు, ఆరోజు తనని ఇంటర్వ్యూ చేసిన జర్నలిస్ట్ పేరు చూశాను ఆవిడ దగ్గర్లోనే ఉన్నారు, మనం రేపు వెళ్ళి ఆవిడని కలుద్దాం అభిజ్ఞ" చెప్పాడు త్రిలోక్.

"..." అభిజ్ఞ తల ఊపి తన గదిలోకి వెళ్లింది.

★★★

నాలుగు రోజులు డేటా సేకరణలోనే గడిచాయి.

"రెబా కంటే ముందు దాదాపు పాతిక మంది ఆ పర్వతం ఎక్కడానికి ప్రయత్నం చేసి ఫెయిల్ అయ్యారు సర్, అందులో చనిపోయిన వారి కంటే భయపడి వెనక్కి వచ్చిన వాళ్ళే ఎక్కువ. సమ్మిట్ ని చేరుకోబోయి ఆక్సిజన్ లెవెల్స్ సరిపోక వెనక్కి వచ్చిన వాళ్ళ జాబితా ఇది. మొత్తం ఐదుగురు అందులో ఒకతను చనిపోయారు మిగిలిన వాళ్ళు బ్రతికే ఉన్నారు. వాళ్ళని కాంటాక్ట్ అయితే మిగిలిన విషయాలు తెలుస్తాయి" అన్నాడు భాటియా.

"గుడ్ ఇన్ఫర్మేషన్ భాటియా, ఒక్కొక్కరికి కాల్ చేసి రెబా క్లైంబింగ్ స్టయిల్ గురించి తెలుసేమో కనుక్కోండి" చెప్పాడు త్రిలోక్.

"దాని గురించి కనుక్కోవడానికే మీరు అడిగిన జర్నలిస్ట్ నెంబర్ కనుక్కుని వచ్చా" అంటూ నెంబర్ ఇచ్చింది అభిజ్ఞ.

త్రిలోక్ ఆ నెంబర్ డైల్ చేశాడు,

"హలో ఎవరు?"

"శిల్ప గారు నేను ఏసిపి త్రిలోక్, ఒక కేస్ గురించి చిన్న ఇన్ఫర్మేషన్ కోసం కాల్ చేశాను"

"ఒక్క నిమిషం అమ్మకి ఫోన్ ఇస్తా"

......

"హలో శిల్పని మాట్లాడుతున్నా చెప్పండి ఏం ఇన్ఫర్మేషన్ కావాలి"

"అనఘ పర్వతం ఎక్కిన మౌంటెనీర్ ని మీరు ఇంటర్వ్యూ చేశారు కదా?"

"తన పేరు....! రెబా, అవును చేశాను, ఇంతకీ తనకి ఏమైంది?"

"తనకి ఏమీ కాలేదు, ఒక చిన్న విషయం గురించి తెలుసుకుందామని?"

"అడగండి?"

"రెబా లాంటి మౌంటెనీర్లని ఎంతమందిని ఇంటర్వ్యూ చేశారు మీరు?"

"చాలా మందినే చేశాను, తక్కువలో తక్కువ 70 మందికి మించి చేసి ఉంటాను, ఎందుకు?"

"ఓహ్ గ్రేట్, అయితే ఒక విషయం చెప్పగలరా? రెబా క్లైంబింగ్ స్టైల్ గురించి గానీ తన ట్రిక్స్ గురించి గానీ మీరు ఏమైనా అడిగారా?"

"అది అందర్నీ అడుగుతాను, తనని కూడా అడిగే ఉంటాను, ఒక్క నిమిషం నా దగ్గర డ్రాఫ్ట్స్ ఉంటాయి చెక్ చేసి చెబుతా" అని ఒక్క నిమిషం పది నిమిషాలు అయ్యాక,

"అడిగాను తను జవాబు కూడా ఇచ్చింది, తనకంటూ ఓ ప్రత్యేకమైన స్టయిల్ లేదట. మామూలుగా ఒక్కరే ఎక్కుతున్నప్పుడు ఎల్పైన్ స్టయిల్ వినియోగిస్తుంటారు కదా అని అడిగితే నాకు దాని గురించి పెద్దగా తెలియదు అని తను చెప్పింది, నిజానికి అది ఒక బేసిక్ స్టయిల్ అది ఒక మౌంటెనీర్ కి తెలియక పోవడం కొంచం కొత్తగానే అనిపించింది నాకు కానీ ఎంత తెలుసు అనే దానికంటే ఎంత సాధించారు అన్నదానికి మనం ఎక్కువ విలువ ఇస్తుంటాం కాబట్టి తను సాధించాక అవన్నీ తనకి తెలియాల్సిన అవసరం లేదు అనిపించింది"

"మరి ఆ విషయం ఎందుకు ఆర్టికల్ లో కవర్ చేయలేదు?"

"చేయలేదా? చేసే ఉంటాను కానీ అంతా ఎక్సైటింగ్గా అనిపించకపోతే ఎడిట్ లో పోతుంది"

"ఓహ్ ఒకే, ఇంతకీ తను అనఘ ఎక్కడానికి ముందు తను ఎన్ని పర్వతాలు ఎక్కిందో మీ డ్రాఫ్ట్ లో ఉందా?"

"ఉంది కానీ అది కూడా ఆర్టికల్ లో మెన్షన్ చేయలేదు"

"ఎందుకని?"

"ఎందుకంటే తను అప్పటికి ఏవో రెండు మూడు చిన్న చిన్న పర్వతాలు మాత్రమే ఎక్కింది. కనీసం అనఘ లాంటి పర్వతాలని ఎక్కేందుకు ప్రయత్నం కూడా చేయలేదట, అవన్నీ మెన్షన్ చేసేంత పెద్ద న్యూస్ కాదు కదండీ అందుకే మెన్షన్ చేయలేదు"

“.... అవునా, సరే ఆండీ థాంక్యూ, ఇంకేమైనా వివరాలు కావాలి అంటే మళ్ళీ కాల్ చేస్తా” అని చెప్పి కాల్ కట్ చేశాడు త్రిలోక్.

★★★

“ఇవన్నీ ఎందుకు సర్ డైరెక్ట్ గా రెబా కి ఫోన్ చేసి మాట్లాడితే సరిపోతుంది” కదా అడిగింది అభిజ్ఞ.

“చేయచ్చు కానీ దానికంటే ముందు నాకున్న మరొక్క సందేహాన్ని క్లియర్ చేసుకోవాలి, అది క్లియర్ అయ్యాక రెబా మీదే అనుమానం ఉంటే కాల్ ఏం కర్మ నేరుగా రెబా ని వెళ్ళి కలుద్దాం” అన్నాడు త్రిలోక్.

“ఏంటా సందేహం”

“వన్య ఇంకా రితిక్ గురించి పూర్తి వివరాలు కావాలి?, వాళ్ళ ఇద్దరికీ ఏమైనా సంబంధం ఉందా లేదా తెలియాలి? ఎందుకంటే వన్య కేస్ ఫైల్ చూసినప్పుడు తను అప్పటికే మూడు సార్లు అనఘ పర్వతం ఎక్కడానికి ప్రయత్నించినట్లు మెన్షన్ చేశారు?, మూడు సార్లు పక్కన రితిక్ ఉన్నాడు. మొదటి సారి గీత, మనీష్, వన్య, వినీల, మధు ఇంకా రితిక్ వెళ్లారు... రెండవ సారి విభు, ధనుష్, వన్య, నీమా ఇంకా రితిక్ వెళ్లారు, మూడవ సారి వన్య, మనోజ్ఞ ఇంకా రితిక్., సో మూడు సార్లు కామన్ గా వన్య ఉంది” చెప్పాడు త్రిలోక్.

“బహుశా వాళ్ళు ఇద్దరే ఏదైనా చేస్తూ ఉంటే? అడిగాడు” భాటియా.

“అంటే ఏంటి?”

“వాళ్ళే మిగిలిన వాళ్ళని చంపుతున్నారేమో అలా చంపబోతుంటే మనోజ్ఞ వాళ్ళని కూడా చంపేసిందేమో” అన్నాడు భాటియా.

“లేదు సర్, వాళ్ళిద్దరూ ఏదైనా చేస్తున్నారనుకోవడానికి రెండవ సారి ఎక్కినవారిలో ఎవరికీ ఏమీ కాలేదు, మొదటి సారి కూడా వాళ్ళు ఏమీ చేయలేదు గీత స్కిడ్ అయ్యింది మనీష్ కాపాడ బోయి చనిపోయాడు” చెప్పింది అభిజ్ఞ.

“ఈ మనీష్ ఎవరు?” అడిగాడు భాటియా

“మధు భర్త”

“అది కాదు అభిజ్ఞ, సీనియర్ మౌంటెనీర్ మనీష్ సిన్హా నా మొదటి సారి చనిపోయింది?”

“అవును” అంది అభిజ్ఞ.

"ఏమైంది భాటియా ఎందుకు అంతలా అడుగుతున్నావ్?" త్రిలోక్ ప్రశ్నించాడు.

"నేను చెప్పాను కదా సర్ సమ్మిట్ చేరుకోబోయి ఆక్సిజన్ సరిపోక ఒకరు వచ్చారు అని అతనే ఈ మనీష్" చెప్పాడు భాటియా.

"సో గీతని కాపాడబోయి మనీష్ చనిపోయాడు" అంతేనా అడిగాడు త్రిలోక్.

"అవును" అంది అభిజ్ఞ.

"మరి మధు ఏమైంది? అసలు మధు పూర్తి పేరు ఏంటి?" అడిగాడు త్రిలోక్.

"పూర్తి పేరు మధురితా మిశ్రా, అంతవరకే తెలుసు తను ఎక్కడుందో ఏమైందో తెలియదు" చెప్పింది అభిజ్ఞ.

"ఇప్పుడు కాల్ చేద్దాం రాధ రెబా గారికి" అన్నాడు త్రిలోక్.

"తన కాంటాక్ట్ డీటైల్స్ ఇంకా రాలేదు సర్" చెప్పాడు భాటియా.,

"మీరిద్దరు వెళ్ళి ఆ పని చూడండి, నేను మధు గురించి కనుక్కుంటా" అని చెప్పి త్రిలోక్ బైక్ కీస్ తీసుకుని బయలుదేరాడు.

★★★

మధురిత గురించి కనుక్కోవడానికి నేరుగా మనీష్ ఇంటికి చేరుకున్నాడు త్రిలోక్. అక్కడ ఉన్న మనీష్ తల్లి తండ్రులని మాట్లాడించాక అర్థమయ్యింది మధురిత అక్కడ లేదని. మధురిత నెంబర్ తీసుకుని ఫోన్ చేశాడు త్రిలోక్.

"హలో...." ఫోన్ లిఫ్ట్ చేసింది మధురిత.

త్రిలోక్ కాసేపు మాట్లాడి కాల్ లొకేషన్ ట్రేస్ చేయించాడు. అది అనఘ ఘాట్ కి దగ్గర్లో ఉన్న హాస్పిటల్, త్రిలోక్ ప్రయాణం మొదలు పెట్టాడు, ఓ రెండు గంటల ప్రయాణం తర్వాత మధు ఫోన్ లొకేషన్ ఛేంజ్ అవుతూ కనిపించింది. అక్కడికి దగ్గర్లో నితిన్ ఉండటంతో నితిన్ కి కాల్ చేసి జరిగింది చెప్పి అక్కడికి వెళ్లమన్నాడు. నితిన్ అక్కడికి చేరుకుని ఆ అమ్మాయి కోసం వెతకడం మొదలు పెట్టాడు. అది అనఘ పర్వతానికి దగ్గరలో ఉన్న హాస్పిటల్, అనఘ పర్వతం ఆవరణలో ఏదైనా ప్రమాదం జరిగితే ముందుగా అడ్మిట్ చేయబడే హాస్పిటల్, క్రితం తను కూడా అక్కడే అడ్మిట్ అయిన విషయం గుర్తు చేసుకుని ప్రతి వార్డ్ లో వెతకడం మొదలు పెట్టాడు నితిన్. అంతా వెతికి చివరికి ఆరోజు అడ్మిట్ అయిన పేషెంట్ లిస్ట్ చెక్ చేస్తే అందులో ఉంది మధు పేరు.. మధు పేరు కనిపించగానే త్రిలోక్ కి కాల్ చేసి ఇన్ఫార్మ్ చేసి

“ఈ పేషెంట్ ఎక్కడ ఉంది?” ఎంక్వయిరీలో అడిగాడు నితిన్.

“తను ఇంతకు ముందే ఇక్కడ్నుంచి వెళ్లారు” చెప్పింది ఎంక్వయిరీ కౌంటర్లో ఉన్నావిడ. అప్పుడే అక్కడికి చేరుకుని లొకేషన్ కన్ఫర్మ్ చేసుకోడానికి మళ్ళీ లొకేషన్ చెక్ చేశాడు త్రిలోక్, లొకేషన్ అక్కడే దగ్గర్లో చూయించింది. వీధి చివర్లో ఉన్న మెడికల్ షాప్ దగ్గర ఒకమ్మాయి చేతికి కట్టు కట్టుకుని కనిపించింది.

ఆ అమ్మాయి వెనకనే నితిన్ నుంచుని కనిపించాడు.

జరుగుతుంది దూరం నుంచి గమనిస్తూ నితిన్ కి కాల్ చేశాడు త్రిలోక్.

ఆ అమ్మాయిని చేరుకుని “మధు” అని పిలిచాడు నితిన్.

“హా అంటూ వెనక్కి తిరిగింది ఆమె?”

నితిన్ ఫోన్ సైలెంట్ లో పెట్టి

“ఎలా ఉన్నారు?” అడిగాడు నితిన్.

“బావున్నాను, ఇంతకీ మీరు ఎవరు?” అడిగింది మధు.

“నేను ఇన్స్పెక్టర్ ని” అని అబద్దం చెప్పి “ఏమైంది చేతికి?” అని అడిగాడు.

“ఏమీ కాలేదు”

“గ్లాస్ వూల్ అంటారా దానిని అదే కదా?” నీటిని మధు కళ్లలోకి చూస్తూ అన్నాడు.

“మధు మొహంలో కంగారు కనిపించింది”

నితిన్ ని నెట్టి పారిపోయే ప్రయత్నం చేసింది. నితిన్ నిలువరించుకుని మధుని చెంప మీద కొట్టాడు.

ఇంతలో వెనుక నుంచి ఎవరో షూట్ చేశారు, బులెట్ జస్ట్ మిస్ అయ్యింది. త్రిలోక్ వెంటనే బులెట్ వచ్చిన వైపు చూస్తే అక్కడ ఒకమ్మాయి కార్ లో నుంచి షూట్ చేస్తూ కనిపించింది.

త్రిలోక్ వెంటనే కార్ టైర్ కి షూట్ చేశాడు.

ఆ కార్ లో ఉన్న అమ్మాయి త్రిలోక్ ని ఏయిమ్ చేసింది.

త్రిలోక్ తప్పించుకుంటూ మధు ఇంకా నితిన్ ఉన్న చోటుకి చేరుకుని మధు తలకి గన్ గురిపెట్టాడు.

కార్ లో ఉన్న అమ్మాయి షూట్ చేయడం ఆపేసింది.

"మర్యాదగా బయటకు రా లేదంటే మధుని చంపేస్తా" అన్నాడు త్రిలోక్.

కార్ లో ఉన్న అమ్మాయి మధు నుదుటన షూట్ చేసి, కార్ లో నుంచి దూకేసింది. ఏం జరిగిందో త్రిలోక్ ఇంకా నితిన్ లకు పూర్తిగా అర్థమయ్యేలోపు ఆ అమ్మాయి పారిపోయింది.

జరిగింది ఇది అని పూర్తిగా అర్థం చేసుకునే సరికి మధు ప్రాణాలతో పాటు మధుని షూట్ చేసిన అమ్మాయిని పట్టుకునే అవకాశం కూడా గాలిలో కలిసిపోయింది. ఇక చేసేదేమీ లేక బాడీ పోస్టుమార్టంకి పంపించి త్రిలోక్ ఇంకా నితిన్ ఇంటికి చేరుకున్నారు. ఎంత ఆలోచించినా ఎలాంటి ఉపయోగం లేకపోయింది..

★మరుసటి రోజు ఉదయం★

"ఇప్పటి వరకూ ఇదంతా మధు చేస్తుంది అనుకుంటే ఇదేం ట్విస్ట్" అన్నాడు నితిన్ ఫోన్ లో ఉన్న తన ప్రేయసి ఫోటో చూస్తూ..

"ఏం జరిగింది సర్" అన్నాడు భాటియా

"మధురితా మిశ్రా చనిపోయింది" చెప్పాడు త్రిలోక్

"ఎలా చనిపోయింది" అడిగాడు భాటియా

"చెప్తా భాటియా ఇంతకీ అభిజ్ఞ ఎక్కడ?"

"నిన్న మీరు పంపించిన కాసేపటికే తనకేదో ముఖ్యమైన పని ఉందని నా దగ్గర నుంచి వెళ్లిపోయింది" చెప్పాడు భాటియా.

"ఎక్కడికి వెళ్ళి ఉంటుంది?" అని అడుగుతూ అభిజ్ఞ నెంబర్ కి డైల్ చేశాడు త్రిలోక్.
ఫోన్ రింగ్ దగ్గర్లోనే వినిపించింది, వాకిట్లో షూ విడిచి

"ఇక్కడే ఉన్నా త్రిలోక్ గారు?" అంటూ ఫోన్ చూయిస్తూ లోపలికి అడుగేసింది అభిజ్ఞ.

"అంతా ఓకేనా" అడిగాడు త్రిలోక్.

ఓకే అన్నట్లు కనులార్పింది అభిజ్ఞ.

"ఆ ట్విస్ట్ రివీల్ చేయండి సర్ మధు ఎలా చనిపోయింది" అడిగాడు భాటియా.

"ఓహ్ మధు చనిపోయిందా?" అంది అభిజ్ఞ.

భాటియాని చూస్తూ ఒక నవ్వు నవ్వాడు త్రిలోక్.

“ఇందులో నవ్వడానికి ఏముంది” అడిగాడు భాటియా.

“ఏంటీ! మధు చనిపోయిందా అనడానికి? ఓహ్ మధు చనిపోయిందా అనడానికి చాలా తేడా ఉంది భాటియా” అన్నాడు త్రిలోక్.

“అంటే ఏంటి సర్” అడిగాడు నితిన్.

“ట్విస్ట్ మధు కాదు, అంతకు మించి ఏదో ఉంది, కాకపోతే అది మనకు తెలియదు కాబట్టి మధుని మరొక అమ్మాయి చంపడమే మనకి ట్విస్ట్, అభిజ్ఞకి మధు చావు ముందే తెలుసు కాబట్టి తనకది మామూలు విషయం” చెప్తూ అభిజ్ఞ వైపు చూశాడు త్రిలోక్.

“అవును నాకు నిన్న ఒక విషయం తెలిసింది, అది తెలిసాక మధు మీద కోపం రాలేదు తను చనిపోతుందని జాలి వేసింది” చెప్పింది అభిజ్ఞ.

“అసలు ఏమిటా విషయం, ఏం తెలిసింది?” అడిగాడు త్రిలోక్.

“నిన్న మీరు మధురితా మిశ్రా గురించి మాట్లాడినప్పుడు నాకు అనుమానం వచ్చింది, ఒకవేళ మధునే ఇదంతా చేస్తుందేమో అనిపించి తన గురించి తెలుసుకోవడం కోసం తను క్రితం ట్రైనింగ్ తీసుకుంటున్న ఇన్స్టిట్యూట్ కి వెళ్ళాను”

“తన గురించి తెలుసుకోవాలంటే ఇంటికి కదా వెళ్ళాలి?” అడిగాడు త్రిలోక్.

“మీరు మధురితా గురించి కనుక్కుంటా అన్నారు కదా సర్, అక్కడికి మీరు వెళ్ళి ఉంటారని నేను ఆగిపోయాను, కానీ ఇంట్లో చెప్పుకోలేని విషయాలు కూడా మనం స్నేహితులకి చెప్పుకుంటామ్ కదా అనిపించింది. ఇంకేమైనా వివరాలు తెలుస్తాయని నేను ఇన్స్టిట్యూట్ కి వెళ్ళాను” జవాబిచ్చింది అభిజ్ఞ.

“గుడ్ మూవ్, ఇంతకీ ఏం తెలిసింది?”

“మధుకి మానసిక స్థితి సరిగ్గా లేదు సర్, తను ఉన్న స్థితిని బట్టి చూస్తే ఈ హత్యలన్నీ చేసే అవకాశం లేదు పైగా తన డాక్టర్ చెబుతున్నదాన్ని బట్టి చూస్తే తనే దేని గురించో ఎక్కువగా భయపడుతుంది అట, సూసైడ్ కూడా చేసుకోబోయిందట”

“మరి ట్రీట్మెంట్ ఏమైనా తీసుకుంటుందా?” అడిగాడు త్రిలోక్.

“హా ట్రీట్మెంట్ వలనే మనకి ఉపయోగపడే విషయాలన్నీ తెలిసాయి”

“ఏం తెలిసాయి, ఈ హత్యలన్ని చేస్తుంది ఎవరో తెలిసిందా?” ఏం జరిగింది ఏంటి అని అడక్కుండా సూటిగా ఒకే ఒక్క ప్రశ్న అడిగాడు త్రిలోక్.

“చేస్తుంది ఎవరో తెలియలేదు కానీ మధు మాత్రం చేయలేదు అని ఒక క్లారిటీ వచ్చింది, పైగా చేస్తున్న వ్యక్తి ఎవరు అనే దానిపై కూడా చిన్న క్లూ ఉంది, మీరు ఆ క్లూ ని ఛేదిస్తే అసలు వ్యక్తులు బయటకి వస్తారు”

“ఏంటా క్లూ”

“ఈ నెంబర్ యూజ్ చేస్తున్న వాళ్ళు ఎవరెవరితో ఏం మాట్లాడుతున్నారో తెలిస్తే మనకి కావాల్సిన ఇన్ఫర్మేషన్ దొరకచ్చు” అంటూ తన ఫోన్ లో ఉన్న నెంబర్ ని త్రిలోక్ కి ఫార్వార్డ్ చేసింది అభిజ్ఞ.

“సరే, వెంటనే కాల్ డేటా తెప్పిస్తా, ఇంతకీ ఈ నెంబర్ ఎవరిది?” కంట్రోల్ రూమ్ కి నెంబర్ ఫార్వార్డ్ చేస్తూ అడిగాడు త్రిలోక్.

“మనీష్ ప్రేయసిది” చెప్పింది అభిజ్ఞ.

“అంటే మధునే కదా?”

“కాదు త్రిలోక్ గారు మధురితా మిశ్రా మనీష్ భార్య మాత్రమే, మనీష్ ని ప్రేమించి పెళ్ళి చేసుకోలేక పోయిన అమ్మాయి మరొకరు ఉన్నారు., ఆవిడే మనీష్ మొదటి ప్రేయసి దీప్నా చౌహాన్”

“ఆవిడ మీద ఎందుకు నీకు సందేహం” అడిగాడు త్రిలోక్.

“మధు స్థితి గురించి తన డాక్టర్ చెప్పాక మనీష్ చనిపోవడం వల్ల ఎవరు ఎక్కువ ఎఫెక్ట్ అయ్యారు? ఎవరు మనీష్ చావుని జీర్ణించుకోలేక పోయారు అనే సందేహాలు కలిగాయి. మనీష్ గురించి తన ప్రాణ స్నేహితులతో మాట్లాడాక ఈ దీప్నా పేరు బయటకి వచ్చింది, ఈ దీప్నా ఆల్రెడీ ఓ సారి డ్రగ్స్ కేస్లో పోలీసు స్టేషన్ కి వెళ్ళి వచ్చిందని తెలిశాక తన మీద అనుమానం ఎక్కువైంది. తను ఓ మెడికో అని అనఘ పర్వతం దగ్గర వైద్య సౌకర్యాలు తనే చూసుకుంటుందని తెలిసాక నా అనుమానం బలపడింది. తనను వెతుక్కుంటూ అక్కడికి వెళితే మీరు పర్వతం ఎక్కడానికి అనుమతి రద్దు చేయించిన రోజు నుంచి తను డ్యూటి కి రాలేదని మరో అనుమానాస్పద విషయం తెలిసింది, అందుకే ఈ దీప్నా మీద సందేహం” అని చెప్పి ముగించింది అభిజ్ఞ.

అభిజ్ఞ చెప్పిన మాటలన్నీ విని తన శైలిలో ఏం జరిగిందో ఊహించడం మొదలు పెట్టాడు త్రిలోక్. ఓ పది నిమిషాలు ఆలోచించాక,

"మధురితా మిశ్రా బాడీ దగ్గర మనకి ఫోన్ దొరికింది కదా?" అని నితిన్ ని అడిగాడు.

"దొరికింది కానీ అందులో ఎలాంటి డేటా లేదు కదా?"

"అప్పటికి ఒకవేళ డిలీట్ చేయబడి ఉండచ్చు, ముందు ఆ ఫోన్ లో డిలీట్ చేయబడిన డేటా రికవర్ చేయమని చెప్పండి, ముఖ్యంగా ఏమైనా ఫోటోస్ లేదా వీడియోస్ ఉంటే వాటిని రికవర్ చేయమని చెప్పండి" అని ఫోన్ భాటియా చేతికి ఇస్తూ చెప్పాడు త్రిలోక్.

"ఇప్పుడు అవన్నీ ఎందుకు సర్" అడిగింది అభిజ్ఞ.

"నువ్వే కదా అభిజ్ఞ చెప్పావు తను సూసైడ్ చేసుకోబోయిందని, సో తను మనీష్ కోసమే చనిపోవాలి అనుకుంటే ఈ పాటికి ఎప్పుడో చనిపోయి ఉంటుంది, నిరాశ నిస్పృహలు ఉన్న మనుషులు దేనికైనా భయపడతారు కానీ చావుకి భయపడరు. నువ్వు చెప్పిన దానిని బట్టి చూస్తే తను చేయకూడనిది ఏదో చేసింది అందుకే భయపడింది. ఒకవేళ తను చేసింది తప్పు అని తెలిసి చనిపోయే ప్రయత్నం చేసుంటే తను మనకి లేదా తన వల్ల నష్టపోయిన వాళ్ళకి ఏదైనా ఇన్ఫర్మేషన్ ఇవ్వాలి అనుకుని ఉండచ్చు" అన్నాడు త్రిలోక్.

"కానీ అందరూ సూసైడ్ చేసుకునే ముందు అలా చేయాలని రూల్ లేదు కదా సర్" అడిగింది అభిజ్ఞ.

"నూటికి 90% శాతం మంది చచ్చే ముందే పశ్చాత్తాప పడతారు" చెప్పాడు త్రిలోక్

"...." అభిజ్ఞ మౌనంగా చూస్తూ నుంచుంది.

త్రిలోక్ ఆ ఫోన్ భాటియాకి ఇచ్చి డేటా రికవర్ చేసి తీసుకురమ్మని చెప్పాడు. ఇంతలో అభిజ్ఞ ఇచ్చిన ఫోన్ నెంబర్ కి సంబంధించిన కాల్ డేటా త్రిలోక్ మెయిల్ కి వచ్చింది. త్రిలోక్ కాల్ డేటా చెక్ చేసి ఫోన్ అభిజ్ఞ చేతికి ఇచ్చాడు. అభిజ్ఞ అందులో ఎక్కువ సార్లు ఫోన్ వెళ్ళిన నెంబర్ గమనిస్తూ

"చివర్లో 00 ఉన్న ఈ నెంబర్ ఎవరిది?" అని అడిగింది.

త్రిలోక్ తన దగ్గర మరో కాగితాన్ని అభిజ్ఞ చేతికిచ్చి "ఇది నిన్న భాటియా సేకరించిన రాధ రెబా నెంబర్" అన్నాడు.

"అంటే ఇదంతా రాధ రెబా నే చేయిస్తుందన్నమాట, ఇప్పుడెలా సర్ తనని పట్టుకోవడం?" అడిగింది అభిజ్ఞ.

"ఎలా ఐనా పట్టుకోవాల్సిందే" చెప్పాడు త్రిలోక్.

"ఇప్పుడు మనం ఏం చేద్దాం" అడిగాడు నితిన్.

"ఈ దీప్నా నెంబర్ ఇంకా ఆ IMEI లో లాస్ట్ ఆక్టివ్ గా ఉన్నా నెంబర్ ఇంకా ఆ రెబా కి ఆఖరి కాల్ వెళ్ళిన నెంబర్ రెండిటినీ ట్రాక్ చేసి లొకేషన్ ట్రేస్ చేయండి, దీప్నా ఆచూకీ తప్పక తెలుస్తుంది" చెప్పాడు త్రిలోక్.

"రెబా ని అరెస్టు చెయ్యాలి అంటే అరెస్టు వారెంట్ కావాలి సర్, దానికి చాలా ప్రాసెస్ ఉంది చాలా టైమ్ పడుతుంది" చెప్పాడు భాటియా

"అరెస్టు వారెంట్లు అవన్నీ ఎందుకు భాటియా మనం తలచుకుంటే రెండు రోజుల్లో రెబా ని ఇండియాకి రప్పించవచ్చు"

"ఎలా సర్"

"రెబా తల్లిదండ్రులు ఇండియాలోనే ఉన్నారు కదా?"

"ఉన్నారు సర్" చెప్పాడు భాటియా

సాయంత్రం 5 గంటలు

"మీరేనా రాధ రెబా తండ్రి?" అడిగాడు త్రిలోక్.

"అవును నేనే చెప్పండి ఏం కావాలి" తన భాషలో బదులిచ్చాడు రెబా తండ్రి.

"మీ అమ్మాయి స్నేహితురాలు దీప్నా చనిపోయింది తన గుర్తుగా కొన్ని వస్తువులు మీ అమ్మాయికి పంపించాలి మీరు పంపిస్తారా లేదా మా వైపు నుంచి పంపించమంటారా?"

"అవునా, అవి ఇచ్చేసి వెళ్ళండి నేను పంపుతా"

"ఎందుకైనా మంచిది ఒకసారి రెబా గారికి కాల్ చేయండి? చెప్పేసి వెళ్తామ్" అన్నాడు త్రిలోక్.
రెబా తండ్రి ముందు సంకోచించినా తర్వాత వచ్చింది పోలీసులు కావడంతో మారు మాట్లాడలేక ఒప్పేసుకుని స్కైప్ లో కాల్ చేశాడు, రెబా లిఫ్ట్ చేసి "హాయ్ నాన్నా..." అంటూ పలకరించింది.

ఇంతలో త్రిలోక్ ట్యాబ్ తీసుకుని,

"హాయ్ రెబా గారు ఎలా ఉన్నారు?" అని అడిగాడు.

"ఎవరు మీరు?" అడిగింది రెబా,

"నేను ఎవరైతే ఏమి లెండి మీ స్నేహితురాలు ఒకావిడ పోతూ పోతూ తన వస్తువులు కొన్ని మీకు ఇమ్మంది, అవి ఇచ్చి వెళ్దామని మీ ఇంటికి వచ్చాను"

"నా స్నేహితురాలా? ఎవరి గురించి మీరు మాట్లాడుతుంది?"

"దీప్నా చౌహాన్" చెప్పాడు త్రిలోక్.

"ఆ పేరుతో నాకు తెలిసిన వాళ్ళు ఎవరూ లేరు, బహుశా మీరు రాంగ్ అడ్రెస్ కి వచ్చారు అనుకుంటా" చెప్పింది రెబా.

"అవునా అయ్యుండచ్చు ఒక డ్రగ్స్ కేసులో తను మొన్నా మధ్య అరెస్టు అయినప్పుడు మీ పేరు ఇంకా మీ భర్త విష్ణు పేరు చెప్పింది, ఇప్పుడు విష్ణు గారు అక్కడే సాఫ్ట్వేర్ లో పని చేస్తున్నారు కదా?"

"లేదు అలాంటిదేమీ జరగలేదు అంతా అబద్దం"

"లేదు రెబా, ఎఫ్ఐఆర్ రెడీ అయ్యింది ఆల్రెడీ ఒక కాపీ సిడ్నీ కూడా పంపించి ఉంటారు, తర్వాత ఇంకో విషయం కొద్దిరోజుల్లో మీ పాస్పోర్ట్ బ్లాక్ చేయబడుతుంది. అసలే రేసిజం ఉన్న దేశం అరెస్టు చేసి అక్కడే ఉంచేస్తే కష్టం అనుకుంటా" అన్నాడు త్రిలోక్.

"అసలు ఏం మాట్లాడుతున్నారు సర్, మీకు ఏం కావాలి" అడిగింది రెబా.

"నాకేమీ వద్దు రెబా మీతో కొంచం పర్సనల్ గా మాట్లాడాలి, ఇంకో 30 నిమిషాల్లో మళ్ళీ మీకు కాల్ చేస్తా ఈలోపు మీరు ఏ పిచ్చి వేషాలు వేయకుండా ఉంటే మంచిది" అని చెప్పి కాల్ కట్ చేశాడు త్రిలోక్.

★★30 నిమిషాలు గడిచాక దగ్గర్లోని పోలీసు స్టేషన్లో★★

"హలో రెబా…" కాల్ చేశాడు త్రిలోక్.

"పోలీసులు అయ్యుండి అబద్దం చెబుతారా దీప్నా బ్రతికే ఉంది" చెప్పింది రెబా.

"అవునా ఇందాక తెలియదు అన్నట్లు గుర్తు" అన్నాడు త్రిలోక్.

"లేదు తను నా స్నేహితురాలు కాదు తెలుసు అంతే"

"మర్యాదగా చెప్తున్నా ఇంకో 30 నిమిషాల్లో దీప్నా ఎక్కడుందో మాకు తెలియాలి, మా కాల్ కట్ చేసి తప్పించుకు తిరుగుదాం అనుకుంటే మాత్రం దేశం కాని దేశంలో కుక్క చావు చస్తావు"

"ఎందుకు సర్ నన్ను బెదిరిస్తున్నారు, నేను ఏం తప్పు చేశాను"

"నువ్వు ఏమీ చేయలేదు, అవును ఒక విషయం మీ అమ్మ అక్కౌంట్ నుంచి ఎందుకు దీప్నాకి డబ్బు ట్రాన్సఫర్ చేశావు" నిలదీశాడు త్రిలోక్.

"అదీ అదీ... తను అవసరం అంటే"

"అదే రోజున నీ అక్కౌంట్ లో డబ్బు ఉన్నాయిగా, మీ ఆయన అక్కౌంట్ నుంచి మీ అమ్మగారి అక్కౌంట్కి అక్కడ నుంచి దీప్నాకి డబ్బు ఎందుకు ట్రాన్సఫర్ చేశావు"

"అదీ...."

"ఇక నీ ఆట ముగిసింది రెబా, జైల్లో పడేసి నీతో నిజాలు ఎలా చెప్పించాలో నాకు తెలుసు, సిద్ధంగా ఉండు అక్కడకొచ్చి కలుస్తా" అని చెప్పి కాల్ కట్ చేయబోయాడు త్రిలోక్.

"సర్ సర్ సర్...." రెబా ఏదో చెప్పబోతున్నట్లు పిలిచింది

"మీకు ఎంత డబ్బు కావాలంటే అంత ఇస్తాను సర్ నన్ను వదిలేయండి, నాకు ఆ దీప్నాకి ఎలాంటి సంబంధం లేదు, డిఎస్పి గారు మాకు బాగా తెలిసినాయనే కావాలంటే ఆయనతో మాట్లాడిస్తా" బ్రతిమాలింది రెబా...

త్రిలోక్ కాసేపు మౌనంగా చూసి "సరే ఒక అవకాశం ఇస్తా తోక జాడించకుండా నిజం చెప్తే వదిలేస్తా, లేదా ముందు నీ తల్లిని తర్వాత నీ భర్తని తర్వాత నిన్ను ఆధారాలతో సహా ఉరికంబం ఎక్కిస్తా" అని బదులిచ్చాడు.

"సరే సర్, సరే" అంది రెబా

"రితిక్ ని ఎందుకు చంపావ్" అడిగాడు త్రిలోక్.

"నేను చంపలేదు"

"మరి ఎవరు చంపారు"

"నాకు తెలియదు సర్"

"భాటియా ఈవిడ ఇలా దారికి వచ్చేలా లేదు తన భర్త పని చేస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీ డీటైల్స్ నాకు పది నిమిషాల్లో కావాలి" చెప్పి కాల్ కట్ చేశాడు త్రిలోక్.

"యెస్ సర్" అంటూ భాటియా డేటా తీసుకురావడానికి కదిలాడు.

గంటా 25 నిమిషాలు గడిచాక, ఆఫీసు కాంటాక్ట్కి ఫోన్ చేసి రెబా డ్రగ్స్ కేసులో ప్రధాన ముద్దాయిగా ఎఫ్ఐఆర్ ఫైల్ అయ్యిందని రెబా భర్తకి చెప్పించాడు త్రిలోక్.

త్రిలోక్ అలా చేసిన 10 నిమిషాల్లో రెబా ఫోన్ చేసింది.

"హలో రెబా"

"సర్ నా ఫ్యామిలి జోలికి రావద్దు"

"తప్పట్లేదు, ఇంతకీ రితిక్ ని ఎందుకు చంపావు"

"నేను చంపలేదు"

"మరి ఎవరు చంపారు"

"తెలియదు సర్"

"నిజంగా తెలియదా"

"నిజంగా తెలియదు సర్" చెప్పింది రెబా.

"మధు సూసైడ్ చేసుకోబోయింది తెలుసా?"

"తెలియదు"

"అవునా, పోనీ ఇది తెలుసా తను చనిపోతూ ఎందుకు చనిపోతొంది అనే విషయాన్ని తన ఫోనులో రికార్డు చేసింది" అడిగాడు త్రిలోక్.

"ఏంటీ?" అంది రెబా

"కంగారుపడకు రికార్డ్ చేసిన ఫైల్ ని తనే డిలీట్ చేసింది"

హమ్మయ్య అన్నట్లుగా ఊపిరి పీల్చుకుంది రెబా.

"ఊపిరి ఆగే విషయం చెప్పనా ఆ ఫైల్ రికవర్ చేశాం" అని త్రిలోక్ చెప్పగానే రెబా మొహంలో రక్తపు జాడ లేకుండా పోయింది.

త్రిలోక్ ఆ వీడియో ఓపెన్ చేసి ప్లే చేయమని ఫోన్ అభిజ్ఞ చేతికి ఇచ్చాడు.

అభిజ్ఞ వీడియో ప్లే చేసింది.

"నేను ఒక పెద్ద తప్పు చేశాను నా భర్త చనిపోయాడన్న ఆవేదనలో నాకు తమ్ముడు లాంటి రితిక్ ని చంపేశాను, నేను నిజానికి అతనిని నిలదీయాలి అనుకున్నాను, తన భార్య వలనే నా మనీష్ నాకు కాకుండా పోయాడని... కానీ నా చుట్టుపక్కల వాళ్ళ మాటలు నన్ను ఆక్షణం మూర్ఖంగా ప్రవర్తించేలా చేశాయి. అందుకే రితిక్ ని అక్కడ నుంచి తోసేశాను. అది నేను కావాలని చేయలేదు. నేను చేసింది తప్పే అందుకే ఒప్పుకుంటున్నా ఇక నన్ను ఎవరూ బెదిరించకూడదని సూసైడ్ చేసుకుంటున్నా. నేను రితిక్ ని చంపడానికి నా మూర్ఖపు పగ తీర్చుకోవడానికి నాకు సాయం చేసిన రెబా ఇప్పుడు నన్ను బెదిరిస్తుంది. నిజానికి ఆ అనఘ పర్వతం నేను ముందు ఎక్కాను, నా సాయంతోనే ఆ రెబా ఎక్కింది కానీ ఆ విషయం బయటకి చెబితే నేను రితిక్ ని చంపిన విషయం అందరికీ చెబుతా అని బెదిరించింది. ఎన్నో రోజులుగా బెదిరిస్తుంది. ఇవన్నీ ఇన్ని రోజులు దాచుకుని బ్రతుకుతున్నా కానీ ఇప్పటికీ ఆ పర్వతం దగ్గర ఎవరో ఒకరు చనిపోతూనే ఉన్నారు, వాళ్ళ చావులకి నాకు ఎలాంటి సంబంధం లేదు కానీ వాళ్ళ చావుని తలచుకున్నప్పుడల్లా నాకు రితిక్ గుర్తొస్తున్నాడు అతన్ని నేను కావాలని చంపలేదు......." అలా మధు రికార్డు చేసి డిలీట్ చేసిన వీడియొ ప్లే అయ్యింది.

"ఇప్పుడు చెప్పు రెబా? ఎందుకు తనని భయపెట్టావు"

"నేను తనని భయపెట్టలేదు"

"మర్యాదగా చెప్పు లేదంటే నీ కుటుంబం మొత్తం....." చెప్పి అపాడు త్రిలోక్.

"మీకు ఏం కావాలి?"

"నిజం కావాలి, ఎవరు ఎందుకు చనిపోయారో తెలియాలి" అడిగాడు త్రిలోక్

*"సర్, దీప్నా లొకేషన్ ఎయిర్పోర్టు దగ్గర్లో ట్రేస్ అయ్యింది" చెప్పాడు భాటియా.*

రెబా కాల్ కట్ చేసింది. త్రిలోక్ తనకి తెలిసిన పై అధికారులతో మాట్లాడాడు, భాటియా దీప్నా గురించి చెప్పిన వెంటనే అభిజ్ఞ అక్కడనుంచి వెళ్లిపోయింది.

రెబా నెంబర్ కి మళ్ళీ మళ్ళీ ఫోన్ చేశాడు త్రిలోక్. కానీ ఆ నెంబర్ నుంచి ఎటువంటి స్పందన లేదు.

ఇండియాలో రాత్రి 10 దాటుతుండగా రెబా నెంబర్ నుంచి ఫోన్ వచ్చింది.

★★★

"నేను చేసింది ఒప్పుకుంటాను, నా కుటుంబాన్ని ఏం చెయ్యద్దు" అని బ్రతిమాలుకుంది రెబా.

"ముందు బయలుదేరి ఇండియాకిరా తర్వాత ఏడుద్దువు" అని చెప్పి కాల్ కట్ చేశాడు త్రిలోక్.

"అసలు ఏం జరుగుతుంది సర్, ఏంటి ఇదంతా ఆ రెబా ఎందుకు ఏడుస్తుంది" అడిగాడు భాటియా,

"పదా దీప్నా దగ్గరకి వెళ్దాం" తీసుకెళ్ళాడు త్రిలోక్.

"తిరిగి తిరిగి ఒక పాత స్కూల్ దగ్గరకి తీసుకెళ్ళాడు త్రిలోక్"

లోపలికి వెళ్ళగానే "సర్ అంటూ అయిదుగురు కానిస్టేబుళ్ళు సెల్యూట్ చేశారు"

"రెబా వాళ్ళ అమ్మ ఎక్కడుంది" అడిగాడు త్రిలోక్.

"మూడవ రూమ్ సర్" చెప్పాడు కానిస్టేబుల్.

రెండవ రూమ్ దాటుతుండగా గోడ మీద రక్తం కనిపించింది.

"జాగ్రత్త అభిజ్ఞ దీప్నా చావకూడదు" అన్నాడు త్రిలోక్.

"సరే సర్" అన్న అభిజ్ఞ మాటలకి కొనసాగింపుగా అమ్మా అంటూ దీప్నా చౌహాన్ నోటి వెంట ఆర్త నాదం వచ్చింది.

"మూడవ గదిలోకి ఎంటర్ అయ్యాడు త్రిలోక్"

రెబా తల్లి చెంప ఎర్రగా కందిపోయి ఉంది "వేళ్ళ ముద్రలు పడ్డాయి కదా దినేష్ కొంచం చూసుకుని కొట్టద్దు" అడిగాడు త్రిలోక్.

"అది మీరు లోపల ఐదవ రౌండ్ వేస్తున్నావిడకి చెప్పాలి, పాపం ఈవిడకి ఒక దెబ్బకే స్పృహ తప్పింది"

"అది భాటియా పరిస్థితి" చెప్పాడు త్రిలోక్.

"మరి రెబా సంగతేంటి"

"రెబా వస్తుంది, రాకపోతే మామూలుగా ఉండదు కదా! రెండు రోజుల్లో వస్తుంది"

"ఈ దీప్నా ని స్టేషన్లో అప్పజెప్పాలి కదా సర్, చెప్పాలి పాపం అభిజ్ఞ కోపం చల్లారితే తీసుకెళ్లి అప్పజెబుదాం" అని త్రిలోక్ చెబుతుండగా అభిజ్ఞ బయటికొచ్చింది.

"ఏంటా రక్తం తుడుచుకో" అని కర్చీఫ్ ఇచ్చాడు త్రిలోక్.

"థాంక్యూ సర్...."

"స్టేట్మెంట్ తీసుకోవచ్చా మాట్లాడే పరిస్థితిలో ఉందా"

"లేదు త్రిలోక్ గారు, స్పృహలో లేదు ఓ రెండు పళ్ళు కూడా ఊడాయి... అందుకే రెండవ రౌండ్ అయిపోయిన వెంటనే దినేష్ గారు స్టేట్మెంట్ తీసుకున్నారు.

"గుడ్ వెరీ గుడ్... ఏది స్టేట్మెంట్ ఎక్కడ?"

"వీడియో షూట్ చేశా సర్" అని దినేష్ ఫోన్ తెచ్చి ఇచ్చాడు.

"ఈరోజు మొత్తం వీడియోలతోనే సరిపోయింది సరే కానివ్వండి ఏం చేద్దాం" అంటూ వీడియో ప్లే చేశాడు త్రిలోక్.

"నేను కావాలని ఎవరిని చంపలేదు, కేవలం రితిక్ తో పాటు వెళ్ళిన వన్య ఇంకా మనోజ్ఞకి మాత్రమే మత్తుమందు ఇచ్చాను, ఆ విషయం తెలుసుకున్న రెబా ఇకపై ఆ పర్వతం ఎవరు ఎక్కాలనుకున్నా వాళ్ళకి హార్ట్ ఎటాక్ వచ్చేలా చేయడమూ, ఆక్సిజన్ తగ్గించడం లాంటివి చేయమని చెప్పింది. తను చెప్పినట్లు చేయకపోతే నన్ను పోలీసులకి పట్టిస్తా అని బెదిరించింది. నేను కేవలం మనీష్ మీద ఉన్న ప్రేమతో రితిక్ ని, తనతో వెళ్ళిన వాళ్ళని చంపాను. కానీ రెబా నన్ను బెదిరించి ఎంతో మందిని చంపించింది, దాని కోసం నాకు డబ్బు కూడా ఇచ్చింది ...." అని దీప్నా చెప్పి ముగిస్తుండగా లోపల నుంచి మళ్ళీ దీప్నా అరుపులు వినిపించాయి..

త్రిలోక్ అభిజ్ఞని చూసి "నువ్వు ఇక్కడే ఉన్నావుగా అక్కడ ఎవరు?"

"నితిన్ సర్"

"ఏం చేద్దాం అనుకుంటున్నాడు" అడిగాడు త్రిలోక్.

"చేయి గాని కాలు గాని తీసేస్తాడట"

"పాపం... సర్లే, ఎడమ చేయి తీస్తే బెటర్ అనుకుంటా తను లెఫ్టీ కదా" అన్నాడు త్రిలోక్.

"మీరేంటి సర్ ఇలా?" అన్నాడు భాటియా.

"మరి ఏం చేయమంటారు సర్, రాధ రెబా అనే ఒక బుద్ధి లేని ఆడది తను మాత్రమే పర్వతం ఎక్కాలనే కోరికతో ఎక్కాలనుకున్న వాళ్ళందర్నీ చంపించింది, క్లూ కూడా దొరక్కుండా చంపడానికి ఈ దీప్నా సాయం చేసింది. తనంతట తానే మనీష్ ఒక ప్రాణం కాపాడటానికి ప్రయత్నించి చనిపోతే మధు ఏమో నేరుగా పర్వతం ఎక్కి చంపాలని, ఈ దీప్నా ఏమో మత్తు మందు ఇచ్చి చంపాలని. కనీసం ఇద్దరిలో ఎవరు చంపారో కూడా ఇద్దరికీ తెలియదు కానీ ఎవరికి వారే వాళ్ళే చంపాము అనుకుంటున్నారు. దీనిని తెలుసుకున్న రెబా ఇద్దరినీ వాడుకుంది. మనీష్ ట్రిక్స్ అన్నీ మధుకి తెలుసు అని తెలుసుకుని మధు సాయం తీసుకుని పర్వతం ఎక్కింది. కానీ ఎంట్రీ బుక్ లో మధు పేరు మాయం చేయించి మధుని భయపెట్టి తానొక్కటే అనఘ ఎక్కినట్లు సృష్టించి పేరు ప్రఖ్యాతలు కొట్టేసింది. అదే టైమ్ లో దీప్నా గురించి తెలుసుకుని ఎప్పటికీ ఎవరూ చివరి వరకూ ఎక్కకుండా అందర్నీ ఏదో విధంగా చంపించింది, ఎంతమంది అమాయకులు బలి అయ్యారూ మీకు కూడా తెలుసు కదా భాటియా. మీరు చెప్పండి వీళ్ళని వదిలేయమంటారా?" అడిగాడు త్రిలోక్.

భాటియా కాసేపు మౌనంగా నుంచుని "మీరు చేస్తుందే కరెక్ట్ సర్, ఇన్ని రోజులు మీకు సాయం చేసినందుకు గర్వంగా ఉంది" అని చెప్పి సెల్యూట్ చేసి వెళ్లిపోయాడు.

★మూడు రోజులు గడిచాక★

రెబా కుటుంబం తిండి తిప్పలు లేకుండా పడి ఉంది. దీప్నా తిండితో పాటు టన్నులకొద్దీ తన్నులు తింటూ నరకం చూస్తుంది. సమయం తెల్లవారుజామున 5 గంటలు దాటుతుండగా రెబా అక్కడికి చేరుకుంది. త్రిలోక్ ఎదుట నిలబడి,

"ప్లీజ్ సర్ మా అమ్మ వాళ్ళని ఏమీ చేయకండి?" బ్రతిమాలుకుంది రెబా.

"సరే వదిలేస్తా తప్పు ఒప్పుకో" అన్నాడు త్రిలోక్.

"సరే సర్ అంది రెబా తల దించుకుని"

అభిజ్ఞ వైపు చూసి రెబాని తీసుకెళ్ళి దీప్నా ఉన్న రూమ్లో ఉంచు, ఉదయాన్నే సరెండర్ చేసి వెళ్లిపోదాం అన్నాడు త్రిలోక్.

"సరే..." అంది అభిజ్ఞ.

"కోపం ఉంటే రెండు దెబ్బలు కొట్టు రెబాకి తగిన శిక్ష తప్పక పడుతుంది" అన్నాడు త్రిలోక్.

"అసలు కొట్టను, మనోజ్ఞని చంపింది ఇద్దరిలో ఎవరో తెలియదు కదా! ఎందుకు కొట్టడం" అంది అభిజ్ఞ.

"గుడ్ మూవ్" అన్నాడు త్రిలోక్.

అభిజ్ఞ వెనక్కి తిరిగి కొంచం వెటకారంగా నవ్వింది.

త్రిలోక్ కి మొదటి సారి ఎదుటి మనిషి మొహంలోని హావభావాలు అర్థం కాలేదు.

త్రిలోక్ చెప్పినట్లుగానే రెబాని తీసుకెళ్లి దీప్నా ఉన్న రూంలో వదిలి పెట్టి, ఒక వాటర్ బాటిల్ చేతికిచ్చింది. దీప్నాకి కూడా నీళ్ళు తాగించి బయటకి వచ్చింది అభిజ్ఞ. పది నిమిషాలు గడిచాక రెబా నీళ్ళు తాగింది.... ఇరవై నిమిషాలు గడిచాక త్రిలోక్ ఎదురుగా కూర్చుని,

"ఇద్దరినీ ఇక్కడే అప్పజెప్పేసి వెళ్లిపోదాం సర్" అంది అభిజ్ఞ.

"ఇంత మంచి దానివి ఎప్పుడయ్యావ్" అన్నాడు త్రిలోక్ ఒక నవ్వు నవ్వి

30 నిమిషాలు గడిచాక లోపల నుంచి రెబా ఇంకా దీప్నా అరుస్తున్న చప్పుళ్ళు వినిపించాయి.

"ఏం చేశావ్ వాళ్ళని"

"ఇద్దరికీ కలిపి ఒక్క బాటిల్ లోనే నీళ్ళు ఇచ్చా అందుకే కొట్టుకుంటున్నట్లున్నారు"

"వాళ్ళేమైనా చిన్నపిల్లలా" అన్నాడు త్రిలోక్.

"ఏమో సర్" అని చెప్పి నవ్వింది అభిజ్ఞ.

త్రిలోక్ ఏం జరిగిందో చూడటానికి గదిలోకి వెళ్ళాడు, రెబా కుడి చేతి ఎముక బయటకి కనిపిస్తుంది... దీప్నా మెడ బాగం నుంచి ఎముక ఇంకా రక్తం బయటకి కనిపిస్తున్నాయి... ఇద్దరూ ఒకరినొకరు కొట్టుకుంటున్నారు... మీకేమైనా పిచ్చి పట్టిందా అన్నాడు త్రిలోక్. అంతే ఇద్దరూ త్రిలోక్ వైపు కోపంగా దూకారు... త్రిలోక్ తలుపు వేసి బయటకి వచ్చి కానిస్టేబుల్స్ అని అరిచాడు... అభిజ్ఞ బయట నవ్వుతూ కూర్చుని ఉంది.

"ఏం చేశావ్" అన్నాడు త్రిలోక్

అభిజ్ఞ నవ్వు ఆగలేదు...

ఐదు నిమిషాలు ఆగకుండా నవ్వింది... ఇంతలో రెబా ఆఖరి అరుపు వినిపించింది... అభిజ్ఞ నవ్వు ఆగింది....

"ఏం చేస్తున్నావ్ అభిజ్ఞ" అడిగాడు త్రిలోక్.

“వాళ్ళకి ఎంత చెప్పినా వినకుండా కొకైన్ ఇంకా ఎం.ఎం.పి.ఎ డ్రగ్స్ ఎక్కువ డోస్ వాటర్ లో కలుపుకుని తాగేశారు సర్.. మామూలుగా ఆ డ్రగ్స్ తక్కువ తీసుకుంటేనే పక్కన వాడు మాట్లాడినా కూడా సౌండ్ భరించలేక కొడతామ్, అలాంటిది వాళ్ళు ఎక్కువ తీసుకున్నారు అందుకే ఊపిరి చప్పుడు కూడా భరించలేక ఒకరినొకరు చంపుకున్నారు... పాపం ఎవరి పేగులు ఎవరి నోటికి చిక్కాయో ఏమో” అంది అభిజ్ఞ.

“తనని ఏమీ చేయద్దు అని చెప్పా కదా అభిజ్ఞ”

“నేను ఏమీ చేయలేదు సర్, ఒకవేళ నేను ఏమైనా తప్పు చేశాను అనిపిస్తే నన్ను అరెస్టు చేయండి సర్, లేదు అంటే నేను చెప్పిన మేటర్ సరిపోతుంది ఎఫ్.ఐ.ఆర్ లోకి” అంది అభిజ్ఞ.

నిఖిల ఫోటో చూసుకుని నితిన్ ఓ చిన్న నవ్వు నవ్వాడు... మనోజ్ఞని తలచుకుంటుండగా అభిజ్ఞ కళ్ళ ముందు ఓ చిన్న మెరుపు మెరిసింది... ఓ పెద్ద వాన కురిసింది.... రక్తపు మరకలన్నీ భూమికి అంటుకున్నాయి.

✻ శుభం ✻